# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

*Eighty-third day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 4th March 1968.

The House met at Half-past Eight of the Clock

[ Mr. Speaker in the Chair ]

## ORAL ANSWERS TO QUESTIONS.

### FORMATION OF NEW DISTRICTS

1556—

*3712 Q.—Sarvasri S. Vemayya (Sarvepalli) and P. Sambasiva Raju (Gajapathinagaram) :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) the stage at which the matter pertaining to the formation of new districts in the State stands now;

(b) whether the Government has recently reconstituted the taluks in Srikakulam and Vizag districts ; and

(c) if so, the reasons therefor ?

The Minister for Revenue and Civil Supplies (Sri V.B.Raju):—

(a) The matter has been deferred for better times.

(b) The Government have recently decided to constitute a new taluk for Gajapatinagaram in Visakhapatnam District.

(c) The above decision was made from the point of view of administrative efficiency.

శ్రీ ఎస్. వేమయ్య :—చాలా కాలంనుంచి 'ఏ' భాగానికి refer చేసినట్లు చెబుతున్నారు. చాలా సంవత్సరాలుగా ప్రభుత్వ ఆలోచనలో ఉంది. తప్పకుండా forum చేస్తాం అంటున్నారు. గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాల లోని ఒంగోలు, మార్కాపురం, పొదిలి, దర్శి మొదలైన తాలూకాలను కలిపి ఒక జిల్లా చేసే విషయం ఆలోచిస్తున్నాం అని చెబుతున్నారు. Refer చేయడ మంటే అర్థం ఏమిటి?

## PAY SCALES OF DRAWING INSTRUCTORS

1516—

*2636 Q:—S. Vemayya :—Will the Hon. Janasambandha Shramika Mantri be pleased to state :

(a) whether it is fact that the pay scale of Drawing Instructors who are diploma holders working in Industrial Training Institutes is fixed at Rs. 125 ;

(b) whether it is also a fact that the pay scale of Trade Instructors who are certificate holders, working in the said Industrial Training Institutes is fixed at Rs. 140 ; and

(c) the reasons for the disparity in fixing the pay scales of the above personnel ?

Sri Konda Laxman Bapuji :—(a) It is a fact that the pay of the Drawing Instructors in Industrial Training Institutes is being allowed in the pay scale of Rs. 125-220 (D. A. merged).

(b) It is also a fact that the pay of the Trade Instructors (Jr.) is being allowed in the pay scale of Rs. 140-250 (D. A. merged).

(c) The disparity in the pay scales of the Drawing Instructors and Trade Instructors (Jr.) is due to the revision effected in May, '61 in respect of the Trade Instructors only, at the instance of the Government of India. The scale of pay of the Drawing Instructors was not considered for revision by Government of India in May 61, along with the Trade Instructors.

శ్రీ ఎస్. వేమయ్య :— అధ్యక్షా, ఒకటే qualification కలిగి, nature of work ఒకటే వున్నప్పటికి posts different గా వున్నందువలన pay scales ఇట్లా మార్పు చేయడము జరిగినదా ఇండియా గవర్నమెంటువారు revision ని accept చేయడము అని అన్నారని చెబుతున్నారు. ఏ కారణాలవలన accept చేయడము అని జరిగింది ?

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ:—ఆ కారణాలు నా దగ్గర complete గా లేవు. కాని ఇది వారితో take-up చేయడం జరిగింది. ఇలా తేడాగా వుండడం న్యాయము కాదని మేముకూడ అనుకొంటున్నాము. ఇండియా గవర్నమెంటు ఒప్పుకోవాలి. దానికి మేముకూడ ప్రయత్నము చేస్తున్నాము.

## UNIT FOR PRESSING RICE-HUSK INTO BRICK-SLAYERS

1517—

*3695 Q :— Sri S. Vemayya :— Will the hon. Minister for Industries be pleased to state :

(a) whether there are proposals with the Government to start a unit for pressing rice-husk into brick-slayers for the purpose of Fuel at Repalli, Guntur District during the current year or in the next year ;

శ్రీ వి. బి. రాజు :—నిజమే, మూడు జిల్లాలను re-organise చేసి ఒక జిల్లా ఎక్కువ చేయాలనే ప్రపోజల్ ఉన్నది. ఇది కేబినెట్ ముందుకు కూడా వచ్చింది. క్రొత్త జిల్లా నిర్మాణం చేయడమంటే 15 లక్షలు, 20 లక్షలు సంవత్సరానికి ఖర్చు ఎక్కువ అవుతుంది. ఇప్పటి ఆర్థిక పరిస్థితులలో అది వీలులేదు. ప్రయారటీ ఇవ్వలేకపోతున్నాము.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు ( నర్సీపట్టణం ) :—తాలూకాలుగా విభజిస్తే ఖర్చుకాదా, అడ్మినిస్ట్రేషన్ కొరకు జిల్లాలను కూడా ఎందుకు విభజించకూడదు ?

శ్రీ వి. బి. రాజు :—తాలూకాల విషయంలో కొద్దిగా ఖర్చు అవుతుంది. పెద్దది అయితేకాదు.

శ్రీ డి. వెంకయ్య (మధిర) :—Defer చేసాము అంటున్నారు. కర్నూలు జిల్లాలో కొంత ప్రదేశం నెల్లూరు, గుంటూరు జిల్లాలో కలిపి వేరే జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చిందా? వచ్చే జనరల్ ఎలక్షన్ల లోపల క్రొత్త జిల్లా formation అవుతుందా?

శ్రీ వి. బి. రాజు :—ప్రపోజల్ వచ్చింది కాని నిర్ణయం కాలేదు, ధనాభావంవల్ల నిర్ణయం తీసుకోలేక పోయారు. వచ్చేజనరల్ ఎలక్షన్లు లోపుగా అని ఒక తేదీ ఏమీ పెట్టలేము. డబ్బు మీద ఆధారపడి ఉంటుంది.

శ్రీ జి. బి. అప్పారావు (జామి) :—పరిపాలనా సౌలభ్యం కొరకు విశాఖపట్నంజిల్లాలోని శృంగవరపుకోట, చోడవరం తాలూకాలను మూడు తాలూకాలు చేసే ఉద్దేశం ఉన్నదా?

శ్రీ వి. బి. రాజు :—గజపతినగరం తప్ప మరేమీ ప్రపోజలేలేదు.

శ్రీ ఆర్. మహానంద (దర్శి) :—జిల్లా హెడ్ క్వార్టర్సు తా లూ కా కు 100,150 మైళ్ళ దూరం ఉంటే న్యాయం జరుగదు, పరిపాలనా సౌలభ్యం ఉండదు అని ప్రభుత్వం గమనించిందా?

శ్రీ వి. బి. రాజు :—ఇవి అన్నీ గమనించి ప్రభుత్వం ముందుకు రిపోర్టు వచ్చింది. అన్ని ప్రపోజల్సు they are kept in abeyance because of lack of finances.

Sri D. Venkatesham (Kuppam):–Is there any proposal with the Government to constitute Kuppam taluk in Chittoor district; if so, when would it be constituted?

Sri V. B. Raju :—The hon. Member has brought this to the notice of the Government and it is under consideration. After examination, it will be looked into.

శ్రీ జి. శివయ్య (పుత్తూరు) :-డబ్బు ఉన్నప్పుడు ఫైనాన్సు దృష్టిలో పెట్టుకొని చేస్తాం అన్నారు. డబ్బు ఉన్నప్పుడైనా మద్రాసు, ఆంధ్ర బోర్డర్లుexchange అయినప్పుడు క్రొత్త ఏరియా కొంత సత్యవీడు నుంచి చిత్తూరుకు వచ్చింది.

తాలూకా పెద్దదిగా అయింది. Reorganize చేసేటపుడు reconstitute చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఈ విషయం దృష్టిలో పెట్టుకునే చేయబడుతుంది. గౌరవసభ్యులు details ప్రభుత్వానికి అందజేస్తే బాగుంటుంది.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :—జిల్లాలను ఎక్కువ చేస్తే ఎక్కువ మంది మంత్రులను ఏర్పరచవచ్చును కదా; మంత్రుల సంఖ్య పెంచడానికి జిల్లాలను ఎందుకు ఎక్కువ చేయకూడదు?

Sri V. B. Raju :—I have not been able to follow the question. It is beyond my capacity.

Mr· Speaker :—If he has not followed the question, does he want the hon. Member to repeat it?

Sri V. B. Raju :—I am not requesting him, Sir.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య శెట్టి (సింగనామల) :—రాష్ట్రంలో క్రొత్త జిల్లాలు ఎన్ని చేయాలని ఉన్నది ? ఎప్పుడు చేయగలుగుతారు ?

శ్రీ వి. బి. రాజు :—నాలుగైదు సంవత్సరాల క్రితం వచ్చిన ప్రపోజల్ ఏమిటంటే—గుంటూరు, నెల్లూరు, కర్నూలు మూడు జిల్లాలను సవరించి ఒక క్రొత్త జిల్లా చేయాలని, ఈమధ్య పరిశీలించ లేదు, క్రొత్త ప్రపోజల్ ఏమీ రాలేదు.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :—ఒంగోలు జిల్లా చేయాలని అనేక సార్లు మన రాష్ట్ర ప్రభుత్వాల ముందుకు రిప్రజెంటేషన్లు వచ్చాయి అని మంత్రిగారికి తెలుసు. శాసన సభలో చాలా సార్లు చర్చకు వచ్చింది. ఒంగోలు వెనుకబడిన ప్రాంతం. చుట్టు ప్రక్క తాలూకాలుకూడా ఎన్నో విధాల వెనుకబడిన తాలూకాలు. ఒంగోలు హెడ్‌క్వార్టర్సుగా జిల్లా చేయడానికి ప్రపోజల్ ఉన్నదా ?

శ్రీ వి. బి. రాజు :—అదే విషయం చెప్పబడింది. There are 9 talukas in Guntur district and 13 in each of the Nellore and Kurnool districts. It is suggested that Ongole and part of Palnad and Vinukonda talukas in Guntur district, Darsi, Kandukuru, Kanigiri and Podili talukas in Nellore district and Giddalur and Markapur talukas in Kurnool district may be taken out to form a new district, the headquarters of which may be decided later taking the administrative convenience into account. అది ఒక సూచనగా రిపోర్టులో వచ్చింది. ఏ నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :—తాలూకాల విభజనతోబాటు రెవెన్యూ ఫిర్కాలు విభజన చేసిన సందర్భాలున్నాయా ?

శ్రీ వి. బి. రాజు :—నేను ఇప్పుడే మనవిచేసాను సమగ్రంగా ఆంధ్ర తెలంగాణాలకు సంబంధించి రెవెన్యూబోర్డు నుంచి రిపోర్టులు వచ్చాయి, డబ్బు లేదనే ఉద్దేశంతో ఆపివేసారు. పునః పరిశీలన వచ్చినపుడు ఇవి అన్నీ చూస్తాం.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :— ప్రభుత్వానికి డబ్బులేదని సెలవిస్తున్నారు. డబ్బులేకపోయినా, ప్రతి జిల్లాకు ఇద్దరు కలెక్టర్లు, ఇద్దరు పోలీసు సూపరింటెండెంట్లు—ఉన్నతోద్యోగులందరు ఇద్దరిద్దరు చొప్పున ఉన్నారు. దానికి ఎట్లా డబ్బు వచ్చింది? చిన్నవిగా చేసినపుడు వారినే అక్కడ వేయవచ్చునుకదా. మరల పునర్విచారణ చేయించి పెద్ద జిల్లాలను చిన్న జిల్లాలు చేయకూడదా ?

శ్రీ వి. బి. రాజు :—ఇద్దరు కలెక్టర్లు ఉండడానికి వేరే జిల్లా స్థాపించడానికి తేడా ఉన్నది. క్రొత్త జిల్లా అంటే లక్షలతో కూడిన పని. జిల్లాను విభజించి అదే కలెక్టరును సూపరింటెండెంటును పెడితే ఉపయోగంలేని పని.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్) :— తెలంగాణా నుంచి ప్రపోజల్సు వచ్చాయి అన్నారు. జిల్లాలను తగ్గించాలని ఏమైనా ఉన్నవా ?

శ్రీ వి. బి. రాజు :—తెలంగాణా విషయంలో కూడా చాలా details ఉన్నాయి. చెప్పాలంటే ఎక్కువ సమయం తీసుకుంటుంది.

ఒక గౌరవ సభ్యుడు :—తెలంగాణా విషయం ఏమి చేయాలి అనుకుంటున్నారు.

శ్రీ వి. బి. రాజు :—నిర్ణయం ఏమీ తీసుకోలేదు. హైదరాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సవరించాలని ఇట్లా చాలా ప్రపోజల్సు ఉన్నాయి.

శ్రీ ఎన్. రాములు (టెక్కలి) :—శ్రీకాకుళం జిల్లాలో పలాసా సబ్ తాలూకాను తాలూకాగా మార్చే యోచన ఉన్నదా ?

శ్రీ వి. బి. రాజు :—ఇప్పుడు లేదు.

శ్రీ టి. సి. రాజన్ (పలమనేరు) :—చిత్తూరు జిల్లాలో మదనపల్లి తాలూకాలోని కొన్ని గ్రామాలు పుంగనూరు enclaves గా ఉన్నాయి, వాటిని పుంగనూరు తాలూకాలో కలపాలని రివెన్యూ మంత్రిగారికి మెమొరాండం ఇచ్చారు, ఆ విషయం ఆలోచిస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఇప్పుడు ఏ ఆలోచన లేదు.

శ్రీ సి. జంగారెడ్డి (పర్కాల్) :— రివెన్యూ బోర్డువారి రిపోర్టులో తెలంగాణాలో ఎక్కువ జిల్లాలు చేయాలన్నారా, తగ్గించాలని అన్నారా ?

శ్రీ వి. బి. రాజు :—నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు ఎక్కువ చేయడం లేదు; తాలూకాలు మార్చడం ఈ—రకంగా ఉంది.

శ్రీ కె. బుచ్చిరామయ్య (కొవ్వూరు) :—కొవ్వూరు తాలూకాలో పోలవరానికి చెందిన లక్కవరం ఫిర్కా ఉంది. దీనిని మార్చి, పోలవరం ఫిర్కాను కొవ్వూరుకు మార్చే విషయం చూస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ప్రతి తాలూకాకు details ఇవ్వడం సాధ్యం అవుతుందా ?

మిస్టర్ స్పీకర్ :—Question hour అనేది one hour ఆ గంటలో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబితే సరిపోతుంది.

శ్రీ వి. బి. రాజు :— ఇవేవీ పరిశీలనలో లేవు.

శ్రీ జి. బి. అప్పారావు :— ఎంత కాలంగాను పరిశీలనలో ఉన్న విజయ నగరం జిల్లా గతిఏమైనది ?

శ్రీ వి. బి. రాజు :— పరిశీలనలో లేదు.

ఒక గౌరవ సభ్యుడు :— గజపతి నగరం తాలూకా మారుస్తాము అంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉంచుతారా ; విశాఖపట్నం జిల్లాలో ఉంచుతారా?

శ్రీ వి. బి. రాజు :— విశాఖపట్నం జిల్లాలోనే ఉంటుంది. రివెన్యూ బోర్డు నుంచి ప్రపోజల్ అడిగాము. రాకముందే ఆలోచించబడింది. గజపతి నగరం హెడ్ క్వార్టర్సుగా విజయనగరం, సాలూరు, బొబ్బిలి, చీపురుపల్లి తాలూకాల నుంచి కొన్ని గ్రామాలు కలిపి తాలూకా చేయాలనే ప్రపోజల్ ఉన్నది. రివెన్యూబోర్డునుంచి ఫైనల్‌గా ప్రపోజల్ ఇంకా రాలేదు.

శ్రీ జి. బి. అప్పారావు :— ఏ ఏ ఫిర్కాలు తీస్తున్నారని అడిగారు.

శ్రీ వి. బి. రాజు :— ఫైనల్‌గా ప్రపోజల్ రివెన్యూబోర్డు నుంచి రావాలని మనవిచేశాను.

శ్రీ కె రాజమల్లు (చిన్నూరు) :— తెలంగాణాకు సంబంధించి ఏవో రిపోర్టులు వచ్చాయని అన్నారు. వాటిని finalize చేయకముందే కాపీలు సభ్యులకు అందచేస్తే suggestions ఇవ్వడానికి వీలుంటుంది. అందుచేత కాపీలు సభ్యులకు అందచేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—అది administration కు సంబంధించిన రిపోర్టు. ఇక్కడ ఇవ్వడం అనేది లేదు ప్రభుత్వం పరిశీలించిన తరువాత అవసరమయితే ఏ విధంగా పబ్లిక్ ఒపీనియన్ తీసుకోవాలో అప్పుడు నిర్ణయం తీసుకుంటారు.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :—కర్నూలు జిల్లాలోనుండి ప్రత్తికొండ, ఆలూరు, ఆదోని తాలూకాలను, అనంతపురం జిల్లాలోనుండి గుత్తి, ఉరవకొండ, రాయదుర్గ్, కల్యాణదుర్గ్ తాలూకాలను తీసుకుని గుంతకల్లు జిల్లా చేయాలనే ప్రపోజల్ చాలా కాలంగా ఉంది. అది ఏమైనది ?

శ్రీ వి. బి. రాజు :—నా వద్ద information లేదు.

ఒక గౌరవ సభ్యుడు :—ఇప్పుడు కాకపోయినా దరిమిలా అయినా మాడుగుల సబ్ తాలూకాను తాలూకాగా చేయడానికి ఆలోచిస్తారా ? అది చాలా వెనుకబడిన ప్రాంతం.

శ్రీ వి. బి. రాజు :—ప్రభుత్వం వద్ద డబ్బు ఉన్నప్పుడు ఆలోచించేటప్పుడు ఇదికూడా పరిశీలిస్తాము.

శ్రీ పి. గున్నయ్య :—గజపతినగరం తాలూకాకు సాలూరు, బొబ్బిలి, చీపురుపల్లి తాలూకాలనుంచి 100 గ్రామాలుతీసి విశాఖపట్నం జిల్లాలో కలుపుతున్నారు. మాది చాలా వెనుకబడిన జిల్లా. విశాఖపట్నం జిల్లాకు 100 గ్రామాలు కలుపుతున్నారు కాబట్టి జిల్లా కలెక్టరు ద్వారా కాంపెన్సేషన్ ఏమైనా ఇప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఎవరో తీసుకుపోవడం లేదు. ఒక జిల్లా నుంచి మరొక జిల్లాకు పోతాయి. Physical గా ఏమీ మార్పు లేదు. ఎవరి హక్కులు పోవు.

ఒక గౌరవ సభ్యుడు :—వేపంజేరి నియోజకవర్గానికి పుత్తూరునుంచి పాలసముద్రం, శ్రీరంగరాజాపురం తెచ్చి కలిపారు. ప్రజలు పోవాలంటే కష్టంగా ఉంది. చిత్తూరు తాలూకాకు చేరుస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఈ సంవత్సరం administrative changes ఏమీ ఉండవు.

## LAND NEAR HUSSAIN SAGAR

1557—

*1522 Q.—Sri K. Rajamallu :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

whether a site of 7,000 sq. yards near the surplussing course of Hussain Sagar tank bund abutting the Public Park adjacent to Police Station house was certified by the Collector, Hyderabad in 1966 to be private land for construction of a luxurious hotel without even proper location of the site and verification of the record of rights and encumbrances position?

Sri V. B. Raju : — The Collector of Hyderabad certified the site in question as a private land only after verification of the revenue records. It is not correet to say that the land was certified by the Collector as private land for construction of a luxurious hotel as the Collector is not competent to give permission for construction of any building.

శ్రీ కె. రాజమల్లు : Luxurious hotel కట్టుకోడానికి దరఖాస్తు పెట్టుకున్న applicant ఎవరు ?

శ్రీ వి. బి. రాజు :—మిస్టర్ జవహర్ షా.

శ్రీ వి.సి. కేశవరావు :—Twin Cities కు హుసేన్‌సాగర్ beautiful spot దానిచుట్టూ ప్రభుత్వం encroachments తొలగించి beauty spot గా డెవలప్ చేయడానికి ప్రపోజల్సు గవర్నమెంటు వద్ద ఉన్నాయా ?

శ్రీ వి. బి. రాజు :—దానికి సంబంధించినంత వరకు పట్టా భూమిగా పరిగణించబడింది. ఆ రకంగా కలెక్టరు చెప్పారు. అక్కడ నీరు ఎక్కువ వచ్చి

నపుడు చెరువుకు తట్టుకుంటుంది కనుక అక్కడ ఇల్లు కట్టడం మంచిదికాదని చెప్పారు. జాయింటు కలెక్టరు, మునిసిపల్ కార్పొరేషన్‌వారు పరిశీలించి ఈ స్థలం విషయంలో ఇల్లు కట్టడానికి వీలులేదని తెలియచేశారు. పర్మిషన్ ఇవ్వ వద్దని మునిసిపాలిటీకి ఆదేశము ఇచ్చారు.

श्री बदरी विशाल पित्ती :—क्या यह सही है कि जो जेरे आब जमीन होती है वह नदी नाले पहाड और तालाब के पास की जमीन सरकार की होती है । दूसरा प्रश्न यह है कि कोअी रवेन्द्र रेड्डी जो शायद चेन्ना रेड्डी साहब के बेटे है उनके पास मे भी दरख्वास्त आअी है ।

श्री वी. बी. राजू :—नदी नालों या नहरों की जमीन पहले जमाने में पट्टों पर दी गई थी । इस तरह उन को हुकूक पैदा होगये हैं....

श्री बदरी विशाल पित्ती :—वह सरकार की होती है क्या ?

శ్రీ వి. బి. రాజు :—నదులలోను నదాలలోను కాలువలలోను ఉండే భూమి సర్కారు భూమి అవుతుంది. అటువంటి భూమి కొంత మంది పేర కబ్జాలో ఎట్లా అయినది అని మొదటి ప్రశ్న. అది ఈ వేళ విషయం కాదు. తరతరాలుగా వస్తున్నది. రెండవది—ఎవరో రవీంద్రరెడ్డిగారు దరఖాస్తు పెట్టుకున్నారు అని, మొదటి దానికి సమాధానం ఏమిటంటే కొన్ని చోట్ల reserved క్రింద పట్టాలు ఇవ్వబడ్డాయి. వారికి కొన్ని హక్కులు ఏర్పడి వ్యవసాయం చేస్తున్నారు. హైదరాబాదులో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. దానిపై complaints రావడం వల్ల వారికి ఏర్పడిన హక్కులు విషయమై కలెక్టరు, మునిసిపల్ కార్పొరేషన్ పరిశీలన చేసారు. హక్కులను తీసివేయాలంటే compensation ఇవ్వవలసి ఉంటుందా అనేది ఆలోచిస్తున్నారు. దోమలు తగ్గడానికి ఎక్కడనో కట్టలు తెగగొడితే హైకోర్టుకు writ కు పోయారు.

శ్రీ సి. వి. కె. రావు :—ఎవరు—దోమలా ?

శ్రీ వి. బి. రాజు :—పట్టాదారులు—దోమలు హైకోర్టుకు పోతాయా ?

మిస్టర్ స్పీకర్ :—దోమలు కూడా ఆశ్రయం లేకుండా చేసినందుకు హైకోర్టుకు పోయాయేమో.

శ్రీ వి. బి. రాజు :—రెండవ ప్రశ్న ప్రత్యేకంగా అడిగితే తప్ప నావద్ద information లేదు.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా, ఇక్కడ వారు జనరల్‌గా చెప్పారు అనుకోండి. కాని యిక్కడ స్పెసిఫిక్కుగా ఒక కేసు ఉంది. ఈ ప్రశ్న వచ్చినప్పుడు వారు దర్యాప్తు చేసి ఉండాలి. యాక్టువల్‌గా పట్టా యెప్పుడు పుట్టింది. కమ్యూనల్ లాండుగా ఉన్నప్పుడు గవర్నమెంటు లాండుగా పరిగణించబడినప్పుడు యే సర్కంస్టెన్సెసులో పట్టాయివ్వబడినది? ఎప్పటినుంచి ఆధీనంలో ఉన్నాయని రికార్డ్సు తెలియచేస్తున్నాయి ?

శ్రీ వి. బి. రాజు :—ప్రభుత్వం వద్ద డబ్బు ఉన్నప్పుడు ఆలోచించేటప్పుడు ఇదికూడా పరిశీలిస్తాము.

శ్రీ పి. గున్నయ్య :—గజపతినగరం తాలూకాకు సాలూరు, బొబ్బిలి, చీపురుపల్లి తాలూకాలనుంచి 100 గ్రామాలుతీసి విశాఖపట్నం జిల్లాలో కలుపుతున్నారు. మాది చాలా వెనుకబడిన జిల్లా. విశాఖపట్నం జిల్లాకు 100 గ్రామాలు కలుపుతున్నారు కాబట్టి జిల్లా కలెక్టరు ద్వారా కాంపెన్సేషన్ ఏమైనా ఇప్పించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఎవరో తీసుకుపోవడం లేదు. ఒక జిల్లా నుంచి మరొక జిల్లాకు పోతాయి. Physical గా ఏమీ మార్పు లేదు. ఎవరి హక్కులు పోవు.

ఒక గౌరవ సభ్యుడు :—వేపంజేరి నియోజకవర్గానికి పుత్తూరునుంచి పాలసముద్రం, శ్రీరంగరాజాపురం తెచ్చి కలిపారు. ప్రజలు పోవాలంటే కష్టంగా ఉంది. చిత్తూరు తాలూకాకు చేరుస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఈ సంవత్సరం administrative changes ఏమీ ఉండవు.

LAND NEAR HUSSAIN SAGAR

1557—

*1522 Q.—Sri K. Rajamallu :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

whether a site of 7,000 sq. yards near the surplussing course of Hussain Sagar tank bund abutting the Public Park adjacent to Police Station house was certified by the Collector, Hyderabad in 1966 to be private land for construction of a luxurious hotel without even proper location of th · site and verification of the record of rights and encumbrances position?

Sri V. B. Raju : – The Collector of Hyderabad certified the site in question as a private land only after verification of the revenue records. It is not correet to say that the land was certified by the Collector as private land for construction of a luxurious hotel as the Collector is not competent to give permission for construction of any building.

శ్రీ కె. రాజమల్లు : Luxurious hotel కట్టుకోడానికి దరఖాస్తు పెట్టుకున్న applicant ఎవరు ?

శ్రీ వి. బి. రాజు :—మిస్టర్ జవహర్ షా.

శ్రీ వి.సి. కేశవరావు :—Twin Cities కు హుసేన్‌సాగర్ beautiful spot దానిచుట్టూ ప్రభుత్వం encroachments తొలగించి beauty spot గా డెవలప్ చేయడానికి ప్రపోజల్సు గవర్నమెంటు వద్ద ఉన్నాయా ?

శ్రీ వి. బి. రాజు :—దానికి సంబంధించినంత వరకు పట్టా భూమిగా పరిగణించబడింది. ఆ రకంగా కలెక్టరు చెప్పారు. అక్కడ నీరు ఎక్కువ వచ్చి

నపుడు చెరువుకు తట్టుకుంటుంది కనుక అక్కడ ఇల్లు కట్టడం మంచిదికాదని చెప్పారు. జాయింటు కలెక్టరు, మునిసిపల్ కార్పొరేషన్ వారు పరిశీలించి ఈ స్థలం విషయంలో ఇల్లు కట్టడానికి వీలులేదని తెలియచేశారు పర్మిషన్ ఇవ్వ వద్దని మునిసిపాలిటీకి ఆదేశము ఇచ్చారు.

श्री बदरी विशाल पित्ती :–क्या यह सही है कि जो जेरे आब जमीन होती है वह नदी नाले पहाड और तालाब के पास की जमीन सरकार की होती है । दूसरा प्रश्न यह है कि कोअी रवेन्द्र रेड्डी जो शायद चेन्ना रेड्डी साहब के बेटे है उनके पास से भी दरखास्त आअी है ।

श्री वी. बी. राजू :–नदी नालों या नहरों की जमीन पहले जमाने में पट्टों पर दी गई थी । इस तरह उन को हुकूक पैदा होगये हैं....

श्री बदरी विशाल पित्ती :–वह सरकार की होती है क्या ?

శ్రీ వి. బి. రాజు :—నదులలోను నదాలలోను కాలువలలోను ఉండే భూమి సర్కారు భూమి అవుతుంది. అటువంటి భూమి కొంత మంది పేర కబ్జాలో ఎట్లా అయినది అని మొదటి ప్రశ్న. అది ఈ వేళ విషయం కాదు. తరతరాలుగా వస్తున్నది. రెండవది—ఎవరో రవీంద్రరెడ్డిగారు దరఖాస్తు పెట్టుకున్నారు అని, మొదటి దానికి సమాధానం ఏమిటంటే కొన్ని చోట్ల reserved క్రింద పట్టాలు ఇవ్వబడ్డాయి. వారికి కొన్ని హక్కులు ఏర్పడి వ్యవసాయం చేస్తున్నారు. హైదరాబాదులో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. దానిపై complaints రావడం వల్ల వారికి ఏర్పడిన హక్కులు విషయమై కలెక్టరు, మునిసిపల్ కార్పొరేషన్ పరిశీలన చేసారు. హక్కులను తీసివేయాలంటే compensation ఇవ్వవలసి ఉంటుందా అనేది ఆలోచిస్తున్నారు. దోమలు తగ్గడానికి ఎక్కడనో కట్టలు తెగగొడితే హైకోర్టుకు writ కు పోయారు.

శ్రీ సి. వి. కె. రావు :—ఎవరు–దోమలా ?

శ్రీ వి. బి. రాజు :—పట్టాదారులు—దోమలు హైకోర్టుకు పోతాయా ?

మిస్టర్ స్పీకర్ :—దోమలు కూడా ఆశ్రయం లేకుండా చేసినందుకు హైకోర్టుకు పోయాయేమో.

శ్రీ వి. బి. రాజు :—రెండవ ప్రశ్న ప్రత్యేకంగా అడిగితే తప్ప నావద్ద information లేదు.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా, ఇక్కడ వారు జనరల్ గా చెప్పారు అనుకోండి. కాని యిక్కడ స్పెసిఫిక్కుగా ఒక కేసు ఉంది. ఈ ప్రశ్న వచ్చినప్పుడు వారు దర్యాప్తు చేసి ఉండాలి. యాక్టువల్ గా పట్టా యెప్పుడు పుట్టింది. కమ్యూనలు లాండుగా ఉన్నప్పుడు గవర్నమెంటు లాండుగా పరిగణించబడినప్పుడు యే సర్కంస్టెన్సెసులో పట్టాయివ్వబడినది ? ఎప్పటినుంచి ఆధీనంలో ఉన్నాయని రికార్డ్సు తెలియచేస్తున్నాయి ?

శ్రీ వి. బి. రాజు :—అధ్యక్షా, మొట్టమొదట యీ భూమి యినాం భూమి. The land in question was originally inam land called Maqta Isaitulla Shahi. అది సర్వే నంబరు 9/15. ఇది సర్వే చేసిన తరువాత రికార్డులో ఉన్న భూమి కంటె యెక్కువ భూమి దీనిలో ఉంది. ఉన్నప్పుడు లాలో యేమి ఉందంటే యినాందారు కోరినప్పుడు ఫుల్ అసెస్మెంటు అతని పేర పట్టా చేయవచ్చునని ఉంది. ఆ రకంగా వెనుక అయిపోయింది. అది అయిపోయిన తరువాత యిప్పుడు ఒకరు ఆ భూమిని కొని లక్జరీ హోటలు పెడతామని కలెక్టరుకు 1966 లో దరఖాస్తు పెట్టారు.

श्री बदरी विशाल पित्ती :—एक ही दरखास्त है क्या ।

श्री वी. बी. राजू :—मेरी फाइल में एक ही दरखास्त का ज़िकर है ।

దరఖాస్తు పెట్టినప్పుడు కొనదలచుకున్నవారు భూమి స్వరూపం యేమిటి అని తెలుసుకొనడానికి ప్రయత్నం జరుగుతుంది. ఇది పట్టాభూమి అని యింతవరకు సర్వేచేసి యిచ్చారు. వేసిన ప్రశ్న పట్టాభూమిలో పంటలకు పర్మిషను యిచ్చారా అని అడిగారు. ఇది కలెక్టరు చేసిన పని. రికార్డు ప్రకారం ఇదంతా సర్వే నంబరు పట్టాభూమి అని చెప్పాడు. కలెక్టరు మునిసిపలు కమిషనరుతో ఇనస్పెక్టు చేసి మునిసిపాలిటీకి చెప్పాడు. పట్టాభూమి అయినప్పటికి హోటలు పెట్టడం మంచిదికాదు వరద వచ్చినప్పుడు మునుగుతుంది. స్లూయిస్‌కు దగ్గరగా ఉందని మునిసిపాలిటీకి తెలియచేయడం అయినది.

శ్రీ పి. నరసింగరావు :—మంత్రిగారు చెప్పినదానినిబట్టి యిది షికం క్రిందకు వస్తుంది, దీనిని ఎందుకు జారీచేయకూడదు.

శ్రీ వి. బి. రాజు :—ఇవన్నీ ఒకటి కాదు. వేరుగా ఉంది. మొత్తం 120 ఎకరాలు భూమి ఉంటే ఒక నంబరు యినాం భూమి. తరువాత సర్వే చేస్తే 68 ఎకరాలు యెక్కువ ఉంది. ఇది సర్వే నంబరు 9/15. ఉన్న రైట్సును తీసిపారేసి అక్వాయిరు చేయాలంటే ప్రొసీజరు ఫాలో కావాలి. లేకపోతే కోర్టుకు పోతారు. కాంపెన్సేషను యిచ్చి తీసుకోండి అంటారు.

Sri G. Sivaiah :– In between Hussainsagar and the Hyderabad Station there is some land and there is also vacant land between the Secretariat and the Road that leads to some houses behind the Police Station on this side of the river and also open space opposite to the Police Station at the Tank Bund. These are all lands which are more valuable. Does this land belong to Government or to private parties? Is there any dispute between the private parties and the Government: if so, at what stage it is?

Sri V. B. Raju :—I request a specific question on the specific subject. There may be legal complications. I am not able to answer it off hand.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :—ఇనాం పట్టా యెప్పుడు యిచ్చారు? గవర్నమెంటు యినాములను రద్దుచేశారు కదా· యీ భూమికి యినాం పట్టాయే సంవత్సరంలో యిచ్చారు ?

శ్రీ వి. బి. రాజు :—ఇనాం పట్టా యెప్పుడు యిచ్చారంటే, according to the original section of the inam, it was restricted to 60 bigahs.... ఆ తేదిలేదు.

శ్రీ ఎ. మాధవరావు :—ఏ సంవత్సరంలో యిచ్చారో అది యేమయినా తెప్పించుతారా ?

శ్రీ వి. బి. రాజు :—కనుక్కుంటాను.

శ్రీ కె. రాజమల్లు :—అధ్యక్షా, ఇదివరకు ఎప్పుడైనా యిదే భూమి గవర్నమెంటు భూమి పట్టాలాండు కావని క్రిందినుంచి రివిన్యూ అధికారులు వ్రాయడం జరిగిందా ? జరిగిన దానివల్ల కలెక్టరు స్వయముగా ప్రయివేటు లాండు అని సర్టిఫికేటు యివ్వడం జరిగిందా ? గతంలో గవర్నమెంటు లాండు అని నిర్ణయం చేయడం జరిగిందా ?

శ్రీ వి. బి. రాజు :—అట్లా నిర్ణయం జరిగినట్లు ఫైలులో లేదు. గౌరవ సభ్యులకు యిందులో పొరపాటు జరిగిందేమోనని నా అనుమానం. సర్వే నంబరు 9/15 ఉంది. సర్వేనంబరు 9/15 పాయికా అని ఉంది. ఆర్. డి. ఓ. రిపోర్టులో చూశాను. 9/15 పాయికా భూమి అన్నట్లుగా ఉంది. 9/15 పట్టా భూమి అన్నట్లుగానే ఉంది.

శ్రీ కె రాజమల్లు :—ఆ భూమి విస్తీర్ణం యెంత ? How much is the area of the land?

శ్రీ వి. బి. రాజు :—7,000 చదరపు గజాలని ప్రశ్నలోనే ఉంది కదా.

Sri K. Rajamallu :—That is my information. What is your information?

శ్రీ వి. బి. రాజు :—సర్వే నంబరు 9/15 ఆ యిన్ఫర్మేషను లేదు.

శ్రీ పి. గున్నయ్య :—హుసేన్‌సాగర్ మన రాజధానికి ఒక సముద్రం లాంటిది. అధ్యక్షా, యిలాంటి మహాసముద్రాన్ని ఆంధ్రప్రదేశ్ 1956 లో వచ్చేసరికి చూసుకుంటే కనీసం యీ సాగర్‌లో 200 ఎకరాలయినా పెద్ద జమిందారులైతేనేం, బీదవారయితేనేం ఆక్రమించుకుని ఇళ్ళుకట్టుకుని భూములు చేసుకుంటున్నారు. రాష్ట్రానికి సముద్రం ఉంది గాని మన రాజధానికి సముద్రం లేదు కాబట్టి హుసేన్‌సాగర్ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతయినా కృషి చేసి మునిసిపాలిటీ ద్వారా గాని ప్రభుత్వం ద్వారాగాని నీరు బాగు చేయడానికి స్థలం యెవరూ ఆక్రమించకుండా చేయడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ వి. బి. రాజు:—హుసేన్ సాగర్ డెవలప్‌మంట్ కోసము కార్పొరేషను ప్రయత్నం చేస్తున్నది. టాంకుబండు రోడ్డు వైడెను చేస్తున్నది. రింగు

(b) if answer to clause (a) is in affirmative, the estimated cost of this Industrial Unit ; and

(c) the time by which it will be commissioned ?

Sri B.V. Gurumurthy :— (a) No Sir, there is no proposal to start such a unit by Government ; But the parties have applied to the National Small Scale Industries Corporation for machinery. The applications have been processed and recommended. As soon as the machinery is received they will be starting the industry.

(b) and (c) is naturally 'No, Sir'.

శ్రీ యస్. వేమయ్య :—అధ్యక్షా, గవర్నమెంటు గగ్గర proposal లేదు అంటున్నారు. ప్రభుత్వముకూడ ఒక unit పెట్టేదానికి ప్రయత్నము చేయ కూడదా ? ఎవరినుంచి అప్లికేషన్సు వచ్చినవి ఎంత మెషినరీ కావాలి ? దాని worth ఏమి ? ఎంతకాలములో production లోకి తీసుకునిరావడానికి వీలు అవుతుంది ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—మొదటి పేరు డి. వి. సుబ్బారావు, రేపల్లె వారు rise-husk, work layer తో చేయాలని అనుకొన్నారు. కార్పొరేషన్ వారు దానిని సిఫార్సు చేశారు. దాని worth 44012 రూపాయలు. ఇది పశ్చిమ జర్మనీనుంచి రావాలి. 20 % వారు కడితే మెషీనరీ వస్తుంది, Work start చేయడానికి వీలువుంటుంది. Lakhsmeswara fuel brickets manufacturers తెనాలి అనేవారు కూడ apply చేశారు. వారి అప్లికేషన్నికూడ ఒప్పుకొన్నారు. Earnest money deposit రు 8,781.40 పైసలు వారు pay చేశారు. 20 % pay చేశారు మెషనరీ రాగానే వారు కూడ start చేయడానికి వీలుంటుంది అదే విధంగా Venkateswara fuel Industry Guntur కూడ మెషనరీకి apply చేశారు. దాని విలువ 76 వేలు వారు 20 % కట్టలేదు బహుశా ఇప్పుడు కట్టి వుండవచ్చు అది process అయివుండవచ్చు.

INDUSTRIAL ESTATE, SURYAPET

1518—

*1936 Q:— Sarvasri B.N. Reddy (Kollapur), Uppala Malsoor (Suryapet), N. Raghava Reddy and B. Niranjana Rao (Malleswaram) :— Will the hon. Minister for Industries be pleased to state :

(a) whether it is a fact that Industrial Estate at Suryapet is not functioning though it has been constructed long ago ; and

(b) if so, why and when it will start functioning ?

Sri B.V. Gurumurthy :— (a) The construction of the Industrial Estate, Suryapet was completed in January 1967 and the possession was taken from the Civil Engineering Circle on 10-1-1967. Out of 12 factory buildings five have been alloted to private Industrialists and one unit has been occupied so far.

(b) It cannot be stated when exactly all the units will be occupied.

రోడ్డు యేర్పాటు చేయాలని చూస్తున్నది. రాజమల్లుగారు వేసిన ప్రశ్నగురించి కొంత ఫోర్గట్టా చమవుతాను.

As per sethwar the area of Survey No. 9/15 has been shown as 73 acres 27 guntas.

వెనుక యిప్పుడు ఏదో 7 వేలు అని ఒకసారి అడిగారు. It must have been part of Survey No. 9/15.

శ్రీమతి కె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి):— సాగర్‌కు అనుకొని ఉన్న భూమి గవర్నమెంటు భూమి అంటారా లేక ప్రయివేటు భూమి అంటారా? ప్రభుత్వ భూమి అయితే యేమి చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం?

శ్రీ వి. బి. రాజు:— ఈ ప్రశ్నకు సంబంధం లేదు. ప్రత్యేకమైన ప్రశ్న వేయాలి.

శ్రీమతి కె. ఈశ్వరీబాయి : — ఇది హుసేన్ సాగరుకు అనుకొని ఉన్న భూమిగురించి ప్రశ్న వేస్తున్నాను. అందుచేత సెపరేటు ప్రశ్న వేయవలసిన అవసరంలేదు.

శ్రీ వి. బి. రాజు:— అధ్యక్షా, ప్రశ్న సర్వే నంబరు 9/15 వరకు మాత్రమే సంబంధించి ఉన్నది. వేరే సర్వే నంబర్లకు సంబంధించిన ప్రశ్న వేస్తే చెప్పడం సాధ్యం గాదు. కాబట్టి ప్రత్యేక ప్రశ్న వేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య :— అధ్యక్షా, హుసేన్ సాగర్ ప్రక్కన యెంత భూమి ఉంది? బీద ప్రజలకు యిళ్ళు కట్టుకొనడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. బి. రాజు :— ఎంత భూమి ఉన్నది అనే దానిగురించి ప్రత్యేక ప్రశ్న కావాలి. ఇళ్ళు కట్టుకొనడానికి పర్మిషను యివ్వడం అనేది జరగదని నా భావన.

శ్రీ కె. రాజమల్లు : — అధ్యక్షా ఇప్పటికైన హుస్సేన్‌సాగర్ చుట్టూ ఏదైతే land వున్నదో దానిని private వారు ఆక్రమించుకోకుండా వుండడానికి సర్వే చేయించి tourist attraction గా వుండడానికి, tourist hotels కట్టడానికి ఆ land ని allot చేస్తారా?

శ్రీ వి. బి. రాజు:— ఇప్పుడు పట్టణమంతా సర్వే అవుతోంది. అది కూడ సర్వే అవుతుంది. ఈ సూచనలన్నీ ప్రభుత్వము దృష్టిలో వుంచుకొంటుంది.

## LAND FOR AIR FORCE ACADEMY

1558 --

*3616 Q.—Sri S. Vemayya :—Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state ;

(a) whether it is a fact that the Government have kept an extent of 5,000 acres of land at the disposal of the Government of India, for the purpose of location of Air Force Academy Project which costs Rs. 14 crores; and

(b) if answer to Cl. (a) is in affirmative, the time by which the project is likely to be commissioned to impart training to the Pilots, Navigators and Soldiers ?

Sri V. B. Raju :— (a) Yes, Sir.

(b) This Information is not available with the Government a the Defence Department are concerned with the project.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా, మొదటి భాగానికి అవునని. రెండవ భాగానికి లేదని అంటున్నారు. Information ని తెప్పించుకొని అందించ వచ్చును కదా. ఎందుకు తెప్పించుకోడానికి ప్రయత్నము చేయలేదు ?

శ్రీ వి. బి. రాజు :—కలెక్టరును ఎంత progress అయినదో వెళ్ళి ప్రత్యేకముగా పరిశీలించి con'ract చేసి information సేకరించాలని చెప్పాము. కలెక్టరు దగ్గరనుంచి information రాలేదు. ఇది Defence Department కి సంబంధించినది కనుక మన గవర్నమెంటు వద్ద information వెంటనే available గా లేక పోయింది.

## MISSING OF REVENUE RECORDS IN HYDERABAD WEST TALUK

1559—

* 1520 Q.— Sri K. Rajamallu :— Will the hon. Minister for Revenue and Civil Supplies be pleased to state :

(a) whether it is a fact that most of the basic revenue and land records of the the villages in Hyderabad West Taluk are missing in the offices;

(b) whether it is also a fact that the very costly Government land in the twin cities is being claimed by private persons to be theirs and Government is not in a position to defend its interests; and

(c) whether any probe has been made into it and the responsibility for their loss fixed up and action taken against the persons at fault ?

Sri V. B. Raju :— (a) Yes, Sir.

(b) Yes, Sir, in some cases.

(c) No regular enquiry into the loss of records could be made as most of the missing records have been traced to the period before abolition of Jagirs and Sarfe Khas. The loss cannot be traced to a particular period of a particular officer. The loss has been spread over a very long time.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా revenue records అన్నీ మామూలుగా lock and key లో వుంటాయి కదా. ఏ కారణాల వల్ల ఏ period లో పోయినవి? verification చేసే ఆఫీసరు లేక పోవడము వల్ల ఈ పరిస్థితి ఏర్పడినదా?

శ్రీ వి. బి. రాజు :—దానికి పెద్ద చరిత్రవున్నది. ఇది అంతా జాగీర్సు, సర్ఫెకాస్. They have been integrated ఈ integration అయినప్పుడు ఈ జాగీరు దారులుగాని, సర్ఫెకాస్ అథారిటీస్ గాని అన్ని రికార్డులు hand over చేయలేదు. The administration actually took a very quick change. ఈ తాలూకాలు ఇప్పుడు delimit చేయబడినవి. Hyderabad Urban Taluk ఏర్పడినది. This question refers to Hyderabad West Taluk. 8 గ్రామాలు మునిసిపాలిటీ లిమిట్స్‌లో వున్నవి. సర్వే సరిగా లేదు. ఆ పోయిన రికార్డులు

అనేక రకాల రికార్డులు. ఒకచోట maps లేవు. ఇంకొకచోట వసూలు బాకీ పట్టలేదు. ఇంకొకచోట సేత్వారీ లేదు. ఇవి ఎంతో కాలము క్రిందట జరిగిన విషయాలు.

శ్రీ ఎ. మాధవరావు :—Records ప్రభుత్వము దగ్గర వుండిపోయినవా? లేక వారు ఇవ్వకుండానే పోయినవా? ప్రభుత్వము దగ్గర వుంటే lock and key లో వుంటాయి కదా. ఎట్లాపోతాయి?

శ్రీ వి. బి. రాజు :—Handing over లో ఈ కాగితాలు లేవు అనేది information.

శ్రీ పి. నరసింగరావు :—అధ్యక్షా, జాగీరు అబాలిషన్ జరిగినప్పుడు records ఇవ్వలేదని అన్నారు. Compensation ఏ basis పైన fix చేశారు? Compensation, records, survey numbers, area వీటిని బట్టి commute చేయాలి కదా !

Sri V. B. Raju: —There are 58 revenue villages within the municipal limits of Hyderabad and Secundrabad. Out of these 9 villages are Diwani, 33 Sarf-e-khas and 12 villages of ex-Jagir area. ప్రభుత్వము దగ్గర వున్న information ప్రకారము హైదరాబాదు వెస్టు తాలూకాలో 113 గ్రామాలుంటే 2 గ్రామాలలో ఖాసరాపహానీ లేదు. 35 గ్రామాలలో సేత్వారీ లేదు. 45 గ్రామాలలో వసూలు బాకీ పట్టే లేదు. 58 గ్రామాలలో maps లేవు. ఈ రకముగా వివిధమైన records తహశీలుదారు లెవెల్ లో గాని, గ్రామ లెవెల్ లో గాని లేవు. బహుశా compensation వీటి మీద ఆధారపడి వుండక పోవచ్చు. ఏదైనా the Government actually tried to link and pick up the records and tried to do something.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, records పోయి చాల రోజులయినది అంటున్నారు. వాటిని మనుష్యులు దొంగిలించారా ? లేక చెదపట్టినవా ?

శ్రీ వి. బి. రాజు:—చెద పట్టినట్లుగా information లేదు.

శ్రీ ఎస్. వేమయ్య:—అధ్యక్షా, records పోవడము అంటే గవర్న మెంటుకు నష్టము. ప్రజలకు నష్టము బాకీపడినప్పుడు ఎంత శిస్తు వసూలు చేసుకోవాలి అనేది ఎట్లా తెలుస్తుంది? తెలంగాణా ఏరియాలో records పోవడము అనేది general గా వినిపిస్తున్నది. ఏ సంవత్సరములో పోయినవి? దర్యాప్తు చేయించారా? ఎంతవరకు progess అయినది?

శ్రీ వి. బి రాజు:—ఇది 1960 వరకు పరిశీలింపబడినది. జాగీర్లు సర్ఫ్ కాస్ వివిధ గ్రామాలు రావడములో సరియైన records లేవు. సర్వే లేదు. సెటిల్ మెంటు సరిగాలేదు. అందుచేత 1960 నుంచి city కి తాలూకాకు అన్నింటికి కూడ సర్వే సెటిల్ మెంటు చేయిస్తూ, records అన్నీ collect చేయబడుతున్నవి. కొద్ది విషయాలలో కొన్ని disputes వున్నవి. అవి సివిల్ కోర్టులలో వున్నవి. ఇవన్నీ regularise చేయబడుతున్నవి.

## AUDIT IN VIZAG K. G. HOSPITAL

1560--

1716 Q.— Sarvasri Vobbilisetty Rama Rao (Vizianagaram) anld A. Madhava Rao :— Will the hon. Minister for Health and Medicat be pleased to state :

(a) whether it is a fact that the departmental audit was no conducted for the last several years in K. G. Hospital, Vizag; and

(b) if so, since how many years and the reasons therefor ?

The Minister for Revenue and Civil Supplies deputised the Minister for Health and Medical and answered the questions.1

(Sri V. B. Raju) :— (a) Yes, Sir.

(b) Since 11 years. For want of sufficient staff in the Medica Directorate.

శ్రీ ఎ. మాధవరావు:—అధ్యక్షా, ఇంత పెద్ద ఆసుపత్రిలో 11 సంవత్సరాల నుంచి audit జరగలేదు అంటే Audit Department లేకనా, auditors ని employ చేయాలనే దృష్టి ప్రభుత్వానికి లేకనా auditors ని వారు appoint చేస్తే remuneration ఇవ్వలేని పరిస్థితి వున్నందువల్లనా?

శ్రీ వి. బి రాజు:—రెండు రకాల ఆడిట్. 1. Departmental audit, Internal audit రెండవది Accountant General office యొక్క audit test audit వుంటుంది. ఈ test audit ప్రతి సంవత్సరము అవుతుంది. Sufficient staff లేకపోవడము వల్ల, Sufficient funds లేకపోవడమువల్ల internal audit చేయడము జరుగలేదు.

శ్రీ ఎ. మాధవరావు:—అధ్యక్షా, 11 సంవత్సరాల నుంచి చేయవలసిన audit చేసి లాభ నష్టాలు తేల్చారా?

శ్రీ వి. బి. రాజు:—లాభనష్టాలు తేల్చడము కాదు ఇంకా audit చేయలేదు. Directorate additional staff కొరకు అడిగితే ఇవ్వడానికి డబ్బుకొరత ఏర్పడినది.

శ్రీ కె. గోవిందరరావు (అనకాపల్లి) :— అధ్యక్షా, 11 సంవత్సరాలు అయిపోయిన తరువాత ఆ records అన్ని సరిగా ఉన్నవో లేదో అనుమానముగానే వుంటుంది కదా. ఇప్పటికైనా ఆలస్యము చేయకవున్న accounts ని audit చేయడానికి అవకాశము కల్పిస్తారా?

శ్రీ వి. బి. రాజు:— Internal audit చేయకపోవడంవల్ల అంతా గడబిడగా ఉందని కాదు test audit A. G. Office ద్వారా జరుగుతూవుంటుంది. వారు లోపాలను చూపిస్తే దానిననుసరించి ఎంక్వయిరీ జరుగుతూవుంటుంది. Explanations తీసుకోబడుతున్నవి.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, Internal audit చేయడానికి staff లేదు కాబట్టి 11 సంవత్సరాలనుంచి audit కాలేదని చెబుతున్నారు. Staff కొరకు అడిగి ఎంతకాలము అయినది. ఎంత కాలమునుంచి ప్రభుత్వమూలో చిస్తున్నది? ఎప్పుడు నియమిస్తారు ?

శ్రీ వి. బి. రాజు:— Directorate మొట్టమొదట నుంచి staff అడుగుతున్నారు. దానిని ప్రభుత్వము ఇవ్వలేకపోయినది. 11 సంవత్సరాల నుంచి internal audit పూర్తికాలేదు. ప్రభుత్వము దగ్గిర proposals అట్లాగే వున్నవి. A. G. Office నుంచి test audit జరుగుతున్నది.

శ్రీ వి. సి. కేశవరావు :—A. G. Office వారు test audit చేస్తారు అంటున్నారు. Test audit 3 నెలలకు మాత్రమే చేస్తారు. అసలు పూర్తిగా Audit A. G. Officer వారిద్వారానే చేయిస్తే తప్పుఏమి?

శ్రీ వి. బి. రాజు:—తప్పేమీలేదు. ఎక్కువ staff కావలసి వస్తుంది. వారు చేయకపోవచ్చు. మనము internal audit చేసుకోవలసివస్తుంది.

శ్రీ ఓబిలిసెట్టి రామారావు:—అధ్యక్షా, 11 సంవత్సరములనుంచి audit చేయకుండాఉన్నవి ఒక్క విశాఖ పట్టణము జనరల్ హాస్పిటల్ కాలేక ఇంకా ఏమైన వున్నవా?

శ్రీ వి. బి. రాజు:—ఆ information లేదు.

శ్రీ ఎన్. రాములు:—అధ్యక్షా, అసలు హాస్పిటల్ accounts internal audit చేసేపద్ధతి ఎక్కడైన వున్నదా?

శ్రీ వి. బి. రాజు:—ప్రతి institution లోనూ internal audit అయితీరాలి. ప్రత్యేకముగా staff లేకపోవడమువల్ల ఈ institution లో internal audit కాలేదని Directorate చెప్పినది.

## PRIVATE PRACTICE BY DISTRICT MEDICAL OFFICERS

1561--

* 3057 Q.— Sri S. Vemayya :— Will the hon. Minister for Health add Medical be pleased to state :

(a) whether there are proposals with the Government now to ban private practice by District Medical and Health Officers in the State ;

(b) whether there are also proposals with the Government now, to sanction non-practising allowance to them :

(c) whether the Officers of Public Health Department now working as District Medical and Health Officers are eligible to the non-practising allowances referred to above ; and

(d) if answer to clause (c) is in the negative, the reasons therefor ?

Sri V. B. Raju ;— (a) The District Medical and Health Officers are prohibited from private practice.

(b) & (c) Officers of the former Medical Department posted as District Medical and Health Officers would get Rs. 100 p m. as non-practicing allowance in addition to Rs. 100 p. m. as Special Pay. Officers of the former Health Department posted as District Medical and Health Officers would get non-practising allowance of Rs. 100 p.m. only.

(d) Does not arise.

శ్రీ ఎస్. వేమయ్య :—డిస్పారిటి కన్పిస్తోంది. హెల్త్ వారు, మెడికల్ వారు ఒకే కేడరు, ఒకే పోస్ట్ హోల్డ్ చేసినప్పటికీ ఈ difference విషయం న్యాయమా ?

శ్రీ వి. బి. రాజు :—Difference తగ్గించాలనే ఇది చేయబడింది. Medical department నుండి District Medical and Health Officer గా నియామకం అయినవారి scale of pay Rs. 600 to 1000. వారు ఫార్మర్ సివిల్ సర్జన్స్. Public Health department వారి scale of pay Rs. 700 to 1100. To make up that Rs. 100 in the scale of pay, Medical men are being given now Rs. 200 whereas the Public Health men are given Rs. 100. It is only to remove the disparity.

శ్రీ ఎ. మాధవరావు :—Public health వారికి జీతాలు ఎక్కువన్నారు. జీతాలు ఎక్కువయినప్పుడు D.M O. కేడర్‌లో వచ్చినప్పుడు వారికి ఇవ్వకుండా మిగిలిన వారికి ఇచ్చారు. ఆ డిస్పారిటీకి సంబంధించిన information మీ వద్ద వున్నదా ?

శ్రీ బి. వి. రాజు :—700 to 1100 ఇచ్చిన వారు those officers are class one officers who were drawing Rs. 700 to 1100 and who were posted as District Medical and Public Health Officers. If the contention of the hon. Member is that junior officers are posted as D. M. Os., that information is not here.

ఒక గౌరవ సభ్యుడు :—గవర్నమెంటు హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసు రద్దుచేసే తలంపు ప్రభుత్వానికి వున్నదా.

శ్రీ వి. బి. రాజు :—ఈ ప్రశ్నకు సంబంధించినంత వరకు District Medical and Health Officers in the District are prohibited. Probably some other categories might be permitted to practise.

శ్రీ ఎస్. వేమయ్య :—ప్రైవేటు ప్రాక్టీసు చేయకూడదనే కారణంవల్ల వారికి అలవెన్స్ ఇస్తున్నామని చెప్పారు. వారు ప్రైవేటు ప్రాక్టీసు చేస్తున్నారో లేదో కనుక్కోటానికి మిషనరి వున్నదా ?

శ్రీ వి. బి. రాజు :—చేయకూడదు అనేలా వున్నది, ఎవరైనా కంప్లయింట్ చేస్తేనో లేకపోతే సువో మోటో మీద ఎవరిమీదనైనా గవర్నమెంటుకు అనుమానం వస్తేనో విచారించబడేది తప్ప ప్రత్యేక మిషనరి వుండదు. ఇదంతా డైరెక్టరేట్ చూసుంది.

శ్రీ జి. సి. వెంకన్న :—ప్రైవేటు ప్రాక్టీసు అంటే మెడికల్ ఎడ్వైజ్ ఇవ్వటమా లేక పూర్తిగా డిస్పెన్సరి పెట్టి ఫంక్షన్ చేయటమా ?

Sri V. B. Raju :—Consultation practice and dispensing practice also. Bu I am not sure, Sir.

శ్రీ వి. సి. కేశవరావు :—D.M.O. కు ప్రైవేటు ప్రాక్టీసు allow చేయటంలేదు. అలాగే Heads of the different hospitals in the districts వారినికూడా allow చేయకుండా వుంటే ప్రజలకు మందులు సక్రమంగా అందుతాయి కనుక ఇది ఆలోచిస్తారా ?

Sri V. B. Raju :—It is under examination. Government of India ఒక scheme తయారు చేసింది. Private practice చేసేవారిని prohibit చేయాలంటే they have to be compensated.

శ్రీ టి. పాపారావు (నగరికటకం) :—ప్రైవేటు ప్రాక్టీసువల్ల హాస్పిటల్స్ సప్లయి అయిన మందులు ఇండ్లకు వెడుతున్న సంగతి ప్రభుత్వానికి తెలుసా ?

శ్రీ వి. బి. రాజు :— నాకు తెలియదు.

శ్రీ జి. సి. వెంకన్న : —Private practice అంటే Medical advice కని dispensary run చేయకూడదు. అలా run చేసేవారిపై action తీసికోటానికి ఎవరూ లేరు. కనుక అలా dispensaries నడపకూడదని strict గా instructions ఇచ్చి surprise visits చేయించి check చేయిస్తువుంటారా?

శ్రీ వి. బి. రాజు :—అటువంటి instances వుంటే గౌరవ సభ్యులు ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి.

శ్రీ పి. గున్నయ్య :—శాసనసభ్యులకు హాస్పిటల్స్‌కు వెడితే మందులు లేవని చిట్లు మాత్రం వ్రాసి ఇస్తున్నారు. మేము మందులు తీసుకొంటున్నాము. డబ్బు అడిగితే A.G. డబ్బు లేదంటున్నారు. కనుక మేము కొనుక్కొన్న మందులకు డబ్బు ఇప్పించే ఏర్పాట్లు చేస్తారా ?

శ్రీ వి. బి. రాజు :—ఈ ప్రశ్నకు గౌరవ సభ్యుల సప్లిమెంటరికి ఎక్కడ సంబంధం వుంది ? ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ ప్రగడ కోటయ్య :—హాస్పిటల్స్‌లో సర్జన్స్‌ను ప్రైవేటు ప్రాక్టీసుకు అనుమతించినా కనీసం సూపరెంటెండెంట్స్ ప్రైవేటు ప్రాక్టీసు చేయకుండా నిషేధిస్తే మందులు సద్వినియోగం అవుతాయి కనుక వీరినైనా నిషేధిస్తారా ?

Sri V. B. Raju : This will be separately examined.

శ్రీమతి కె. ఈశ్వరీ బాయి :—D. M. Officers కు నాన్ ప్రాక్టీస్ ఎలవెన్స్ 100 రూపాయలంటే ఏమి చాలుతుందో ప్రభుత్వం ఆలోచించాలి Other states లో ఎలా వుందో ఆవిధంగానైనా చేయాలి. మందులు అమ్ముకొంటుంటే పట్టుకోవాలి. 100 ఇస్తే doctors కు Value వున్నదో లేదో గ్రహించారా ?

శ్రీ వి. బి. రాజు:—100రూపాయలు కాదు. 200 రూపాయలు ఫార్మల్ మెడికల్ డిపార్టుమెంటులో, 100 రూపాయలు ఫార్మల్ హెల్త్ పీపుల్‌కు— 600—200— 800, 700 100—800 అవుతుంది. 800 రూపాయలంటే భారత దేశంలో poor man salary కాదు.

శ్రీ అహమ్మద్ హుసేన్ (సీతారాంబాగ్) :— Lady member గారి అమ్మాయి doctor చదువు pass అయ్యారు. అందుకని అడుగుతున్నారను కొంటున్నాను.

W. H. O. FELLOWSHIPS

1562—

* 2013 Q.—Sri K. Butchaiah (Chilkaluripeta):— Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) the number of applications received and the number of candidates recommended to the Central Government for the W.H.O. Fellowship project No. India' 222-Drug Laboratory techniques and Biological studentships and how many are selected ;

(b) whether any body is deputed from our State for this fellowship ; and

(c) if so, the reasons therefor ?

Sri V. B. Raju ;— (a) One application was received for the fellowship.

(b) None has been deputed from our State.

(c) The only application received was received late; hence it was not possible to depute any.

శ్రీ జి. బుచ్చిఅప్పారావు:—Depute చేయకపోవడానికి కారణంఏమిటి? సకాలంలో వచ్చింది కాని సెక్రెటేరియట్‌లో delay అయినట్లు వింటున్నాము. అదివాస్తవమా?

శ్రీ వి.బి. రాజు:—Government of India వారు వ్రాసిన ఉత్తరం 16-1-67 న వచ్చింది. 5-2-67 లోపల proposals పంపించమన్నారు. దానిమీద గవర్నమెంటు కొన్ని కొర్రీలు వేసింది. దీనికి సమాధానం వచ్చేటప్పటికి రెండు నెలలు పట్టింది. తరువాత proposals పంపినా ఉపయోగం లేదని ప్రభుత్వం ఊరుకొన్నది.

శ్రీ జి. వెంకటరెడ్డి(పరమూర్):— Biological students క్రింద లేక పోతే Laboratories Techniques క్రింద ఈ World Head Organization ఉన్నదనుకోండి దీంట్లో ఎన్ని scholarships ఉన్నాయి, ఇది Central Government వ్యవహారము కాదా అండి ఇది. మరి మన State కు ఎంత quota లేక పోతే మొత్తం ఏదైన proportionate గా divide చేస్తున్నారా? What is the basis to select these felloships regarding W.H.O.

Sri V.B. Raju:—I want a separate question, Sir. This is only about a particular question.

### KAKALUR SUB-JAIL

1563—

* 2575 Q.— Sarvasri K.Ramanadham, (Mudinepalli), B. Niranjana Rao and K. Venkateswara Rao ;— Will the hon. Minister for Prisons be pleased to state :—

(a whether there is any proposal to improve the Sub-Jail at Kaikalur which is the biggest Sub-Jail in Krishna District;

(b) whether there is any proposal with the Government to provide, W.C. facilities on modern lines ; and

(c) if so, when?

The Minister for Prisons (Sri Md. Ibrahim Ali) :— (a) Yes Sir, certain works for improvement of the sub-jail have been taken up by the Superintendent of the Jail.

(b) No, Sir;

(c) Does not arise

శ్రీ బి. నిరంజనరావు:— మనము Socialist pattern of society లో ఉన్నాము. దానికి అనుగుణ్యంగా, ఈ sub-jail ను model sub-jail గా మార్చే దానికి ప్రయత్నం ఏదైనా ఉన్నదా?

Sri Md. Ibrahim Ali:—We are trying to improve the sub-jail

### SURYAPET HARIJAN HOSTEL

1564—

* 3140 Q.- Sri Uppala Malsoor (Suryapet) :- Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether the Harijan hostel at Suryapet town is functioning in a Government Building or is still in a rented building ;

(b) if so, the rent per annum being paid to those buildings ;

(c) whether there is any proposal with the Government to construct a building for the Harijan Hostel at Suryapet ;

(d) if so, when will it be taken up ; and

(e) if not, the reasons therefor?

The Minister for Social Welfare (Sri A. Ramaswamy) :-

(a) There are two Harijan Boys Hostels (A and B) and one Scheduled Caste Girls Hostel at Suryapet and they are located in rented buildings ;

(b) Rent of Rs. 1,500 per annum in respect of each Boys Hostel and Rs. 720 per annum for Girls Hostel is being paid.

(c) No, Sir;

(d) Does not arise.

(e) The amount required to construct buildings for these Hostels cannot be provided due to difficult ways and means position of the State.

MOLASSES

1565—

*3621 Q.—Sri S. Vemayya :— Will the hon. Minister for Excise and Prohibition be pleased to state:

(a) the quantity of molasses required for the State now; and

(b) the action that is being parsued by the Government to pro cure adequate molasses now?

The Minister for Excise and Prohibition (Sri V. Satyanarayana Rao) :—(a)Our requirements for 1967-68 are 1,92,000 tonnes of Molasses (The estimated production in all the Sugar Factories in the State for the year is only 82,000 tonnes. The deficit is 1,10,000 tons this year).

(b) The Molasses Controller has addressed the Development Officer, Ministry of Petroleum and Chemicals, Government of India for allotment of the surplus stocks, if any, from the neighbouring States.

శ్రీ కె. గోవిందరావు:—ఇప్పుడు మనకు అవసరమైనటువంటి required molasses quantity మనకు production కావడం లేదంటున్నారు. మరి ఇప్పుడు permits ఇవ్వి మళ్ళి మామూలుగా ఇవ్వడం foreign exchange అదీ జరుగుతూ ఉన్నదాఅండి ఈసంవత్సరంకూడా ?

శ్రీ వి. సత్యనారాయణరావు:—అదిలేదండి. అసలే లేకపోతే, ఇంక export ఎక్కడ ఉన్నదండి ?

శ్రీ టి. జి. ఎల్. తిమ్మయ్య (ఆదోని):— ఈ molasses requirements అనేది ఏపద్ధతిమీద determine చేశారు ? Distilleries కు మాత్రమే లేకపోతే cattle feeding farms కు కూడా determine చేశారా ? వారికి ఎంత allotment ఇస్తున్నారు ? వీరికి ఎంత allotment ఇస్తున్నారు ?

శ్రీ బి. నిరంజనరావు :—అధ్యక్షా, Industrail estates అక్కడక్కడ కట్టారు. అసలు ఎన్ని estates కట్టడము జరిగింది. ఆ estates లో ఎన్ని units పనిచేస్తున్నవి ఒక స్టేటుమెంటు సప్లై చేస్తారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—ఇదివరకు సప్లై చేశాను ఇప్పుడు వారు కోరితే ఇవ్వడానికి సిద్ధముగా వున్నాను.

శ్రీ బి నిరంజనరావు :—Unit particulars లేవు.

శ్రీ బి. వి. గురుమూర్తి :—దీనికి ఒక్కదానికి అంటే particulars ఇస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, Industrial Estate కి కేటాయించిన raw material ని తెచ్చుకొని దానిని అమ్ముకొంటున్నారు. అనేది ప్రభుత్వదృష్టికి వచ్చినదా ? ఇప్పుడైన విచారించి ఆ పద్ధతిని అరికడతారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—Director of Industries తరఫు నుంచి inspectorate వుంది. వారు చూస్తారు. Central Government అధికారులు చూస్తారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అములాపురం) :—అధ్యక్షా, Industrial Estate లో units పెట్టుకోనే వారికి కావలసిన raw material రావు, అద్దెలు ఇచ్చుకుంటూ చాలనష్టానికి incur అవవలసి వుంటున్నది. వారికి 2, 3 నెలలకు సరిపోయే కోటా వస్తుంది. రాఘవరెడ్డిగారు చెప్పినట్లు వారికి వచ్చే కోటా 2 నెలలకు మాత్రమే సరిపోతుంది కాబట్టి black market చేయడానికి అవకాశము వుంది. ఆ units యిచ్చిన వారికి అయినా sufficient quotas ఇచ్చేదానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—వచ్చిన raw material ని black market చేస్తున్నారని ఒకరు అంటున్నారు. అది సరిపోవడము లేదు. ఏన్నో రేట్లు కావాలని ఇంకొకరు అంటున్నారు కొంత contradiction దీనిలో వుందనుకోండి. ఎందుకు increased quotas రాకూడదు అనేమాట అన్నారు. Liberalised import schem క్రింద మొదటికంటె 8 రెట్లు, 12 రేట్లు ఇవ్వడానికి స్కీము వుంది. దాని ప్రకారము మొదటికంటె ఎక్కువ వస్తున్నవి. Priority, non-priority అనే రెండు లిస్టులు వున్నవి. Certain pattern evolve చేశారు. Liburalised scheme క్రింద మొదటికంటె ఎక్కువ స్థాయిలో raw material యివ్వబడుతున్నది.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, ఈ కోటాలు ఎంతవరకు సద్వినియోగమవుతున్నదీ, లేనిదీ supervisory check up వున్నదా ? లేకపోతే సూపర్ విజన్ పటిష్టము చేయడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ బి. వి. గురుమూర్తి :—Industries Department Inspectorate వున్నది. వారు చూస్తారు. Joint Controller of Imports and Exports వారు

శ్రీ వి. సత్యనారాయణరావు:—Requirments అంటె cattle feeding farms తో సహా నండి. అయితే దేనికెంత allot చేస్తున్నారో నాదగ్గర information లేదండి.

శ్రీ టి. జి. యల్. తిమ్మయ్య:—అధ్యక్షా, Cattle feeding అనేది చాలా ముఖ్యమైనదండి. ఇండియాలో పాలు చాలా కొరతలని, పాలు చాలా అవసరముగనుక ఈ cattle feeding farms కు ఏ proportion లో అయినా allot చేశారేమో చెప్పగలరా ?

శ్రీ వి. సత్యనారాయణరావు:—ఇందాక ప్రశ్నకు నాదగ్గర information ఉన్నదండి, క్షమించాలి. ఈ molasses requirments for Government livestock, poultries and other industries, we have got 12 lakhs tons. ఈ cattle feeding కోసం 12 lakhs tons allot చేసి వున్నదండి. That is the position.

శ్రీ వి. సి. కేశవరావు:—ఈ molasses industries కొరకు అని private persons కు చాలామందికి permits ఇచ్చారు. కాని ఇవి industries కు పోకుండా ఈ molasses అంతాకూడా illict distillation కోసం పోతున్నదండి, అది ప్రభుత్వానికి తెలుసునా, తెలిస్తే దానిని అరికట్టడానికి ఏమి ప్రయత్నము చేస్తుంది ?

శ్రీ వి. సత్యనారాయణరావు:—మేము 1966-67 సంవత్సరములో private గా ఎవరికీ ఇవ్వలేదు అసలు.

శ్రీ కె. ప్రభాకరరావు:—ఈ రైతులకు ఇచ్చినటువంటి molasses cattle feeding కు ఇచ్చినటువంటి molasses అంతాకూడా సారాబట్టీలకు పోతుంది అనేటటువంటిది చాలాచోట్ల వినవస్తున్నది. అది ప్రభుత్వదృష్టికి వచ్చిందా, వచ్చినట్లయితే, దానిని check చేయడానికి ప్రయత్నంచేస్తారా ?

శ్రీ వి. సత్యనారాయణరావు:—అసలు మేము ఈసంవత్సరం, 1966-67 లో ఎవరికీ ఇవ్వలేదండి.

శ్రీ కె. గోవిందరావు:—సరే, cattle feeding పేరట ఏమీ ఇవ్వలేదు అన్నారు. కనీసం power alcohol factory కి అవసరమైనటువంటి minmum quantity కూడా ఇవ్వడం లేదు. దానివలన production తగ్గిపోతుందని మొన్న debate లో వచ్చిందికదా, మరి కనీసం దానికి అవసరమైనటువంటి quantity ఎందుకు కేటాయించ లేదు.

శ్రీ వి. సత్యనారాయణరావు:—ఇంతకుముందు చెప్పినానండి, మనకు కావలసిన requirments 1,92,000 tons. Actual గా మనకు production అయ్యేది 80,000 tons మాత్రమే దీనినిబట్టి ఉన్నదానితో సర్దుబాటు చేస్తున్నాము. Actual గా వాళ్ళకు కావలిసినంత ఇవ్వలేకపోతున్నాము.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు (నూజివీడు):-- ఈ molasses permits కనీసం విశాఖపట్నంజిల్లాలో గత 30 సంవత్సరాలలో ఎవరెవరికి ఇచ్చారో చెప్పగలరా ?

శ్రీ వి. సత్యనారాయణ రావు :— దేనికోసమండి ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు :—అక్కడ ఎంతవరకు దీనిలో విలువ ఉన్నదో తెలుసుకొందాము.

శ్రీ వి. సత్యనారాయణ రావు :—1966–67 సంవత్సరంలో cattle feeding కు ఏమీ ఇవ్వలేదండి.

శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు) :— ఇప్పుడు ఈ molasses వ్యవసాయానికి చాలా ఉపయోగకరమని చెప్పుతున్నాము. దీనికి ఎక్కడ permits ఇవ్వడంలేదు. దీన్ని గురించి వ్యవసాయానికి అవసరమైతే, అది ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుందా ప్రభుత్వం.

శ్రీ వి. సత్యనారాయణరావు:—అసలు molasses లేదండి. ఈ molasses ఎప్పుడుకూడా Sugar factories ఆడిన దానిని బట్టి దాంట్లో వస్తుందండి. ఈ సంవత్సరంకూడా ఎక్కువ ప్రయత్నం చేస్తున్నామండి బహుశా, వచ్చేటట్లు కన్పడడంలేదు. అంతేకాకుండా కండసారి molasses కు కూడా జాగ్రత్తగా గవర్నమెంటు control తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము, Government of India తో సంబంధాలు పెట్టుకొని మాట్లాడుతున్నామండి. ఇంకా తేల లేదండి.

ఒక గౌరవ సభ్యుడు :—మరి factories లో పనిచేసే distilleries కు ఏ రేటున supply చేస్తున్నారు? బయట cattle purposes కోసం permits ఇచ్చేటప్పుడు, ఏ రేటున supply చేస్తున్నారు? రెండవది, కండసారి factories లో తయారు అయ్యేటటువంటి molasses కు కూడా control ఉన్నదా.

ఏజెన్సీ ప్రాంతం నుండి ఇళ్ల కొరకు, వ్యవసాయ పనిముట్లకొరకు వెదురు తెచ్చుకోవడం జరుగుతూవుంటుంది ఆ చుట్టుపట్లవారు. ఇప్పుడు పేపర్ మిల్లుకే అదంతా తరలించవలయునని, దానిని ఏర్పాటు చేయవలయునని అక్కడ నుండి వారు వెదురు తెచ్చుకోవడానికి అభ్యంతరం పెట్టారు. ఈ అభ్యంతరాన్ని తీసివేసి, వారికి ఇళ్ళకు, వ్యవసాయపనిముట్లకు కావలసిన వెదురును తెచ్చుకొనడానికి అనుమతించవలసినదిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఏజెన్సీ నుంచి గడ్డి తెచ్చుకోడానికి, పశువులను మేపుకోడానికి అభ్యంతరం లేదన్నారు. కాని, వెదరు, కొయ్య కూడ తెచ్చుకొని వ్యవసాయానికి ఉపయోగించుకోడానికి అభ్యంతరాలు లేకుండా చేయవలసిందని తెలియపరుస్తున్నాను. మా జిల్లాలో నీటివనర్లు చాల వెనుకబడి వున్నాయి. అవన్నీ చేకూరుస్తే ఆహార సమస్య మా జిల్లాకు తీరడమే కాక, ఇతర జిల్లాలకు కూడ కొంతవరకు సహాయపడడానికి వీలుంటుంది. మా జిల్లాలో యీ సంవత్సరం చోడవరం తాలూకాలో పూర్తిగాను, అనకాపల్లి తాలూకాలో కొన్ని గ్రామాలలోను, నరిసిపట్టణం తాలూకాలోనుకూడ పంటలు పోయాయి. నీటివనర్లు చేకూరిస్తే పంటలు అధికంగా పండించడానికి అవకాశం వుంటుందని మనవిచేస్తూ, ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. పాపిరెడ్డి (అల్లూర్) :— అధ్యక్షా. రాజుగారు యిచ్చిన నోట్‌లో పండించేవారి సందు, తినేవారి సందు దాదాపు రెండు డజన్ల ఆర్డర్లు వున్నాయి. ఈ రెండు డజన్ల ఆర్డరులవల్ల బాగుపడేది ఎవరంటే—చక్‌పోస్టులవారు అని మాత్రం చెప్పాలి. ఈ రాష్ట్రం ఆఖరులో సూళ్లూరుపేటలో చక్‌పోస్టు ఒకటి వుంది. అక్కడ ఒక కథ చెబుతూ వుంటారు. అక్కడ చెంగాలమ్మ అని ఒక దేవత వుంది. ఆమె ఎవరికో ప్రత్యక్షమై ఏమి కావాలని అడిగితే—నీకు ముఖ్యమంత్రి పని కావాలా, చక్‌పోస్ట్ ప్యూను పని కావాలా అంటే అతను చక్‌పోస్టు ప్యూను పని కావాలని కోరుకున్నాడట. ఆ ఆర్డరులలో రైతులను యిబ్బంది పరచేది ఒకటి—ప్రతి పదిహేను రోజులకు ఎంత స్టాకు వుందో ఇన్‌ఫర్‌మేషను రైతు పంపించాలని వుంది. అది పంపించినందువల్ల ఏమీ లేదు కాని, పంపించకపోతే మట్టుకు లేనిపోని యాక్షను—యిబ్బంది పెట్టడం జరుగుతోంది. మోనాపలీ ప్రొక్యూర్‌మెంటు వుంది. ఒక ఫిర్కాకు ఒక ప్రొక్యూర్‌మెంటు ఏజెంటును పెట్టారు. వెనుకబడ్డ ప్రాంతాలలో—రైస్ లేని ప్రాంతాలలో ఒక ఫిర్కాకు ఒక ఏజెంటు సరిపోవచ్చును గాని డెల్టా ప్రాంతాలలో ఒకే ఒక ఏజెంటును పెట్టడంవల్ల మోనాపలీ చేసినట్లవుతోంది. క్రిందటి సంవత్సరం మా ఫిర్కాకు ఒకేఒక ఏజెంటును వేశారు. ఆయనతీసుకుంటే తీసుకున్నాడు, లేకపోతే లేదు. ఆయన రకరకాల డిమాండ్సు పెడుతూ వుంటారు. ఆయన రైతుల దగ్గర 2 లక్షలు బాకీపడి చివరకు ఎండ్రినును తీసుకుని చచ్చిపోయాడు. రైతుకు రిలీఫ్ లేదు. అందువల్ల యీ మోనాపలీ ప్రొక్యూర్‌మెంటు తీసేసి డెల్టా ఏరియాలలో ఫిర్కాకు ఇద్దరు, ముగ్గురు ఏజెంట్లు పెట్టిసే బాగుంటుందని సూచిస్తున్నాను. మన ఎడల సెంటరు యాటిట్యూడ్ చాల ఘోరంగా వున్నది. మనం దాదాపు రెండులక్షల టన్నులు సెంటరుకు యిచ్చామని రాజుగారిచ్చిన నోటులో వుంది.

శ్రీ వి. బి. రాజు :—క్రిందటి సంవత్సరంకూడ 3.83 లక్షల టన్నులు యిచ్చాము.

శ్రీ బి. పాపిరెడ్డి :—అంటే సెంట్రలు గవర్నమెంటు అమెరికాకు యిచ్చే ధర—మనం వారికి ఆడా చేస్తున్నామన్నమాట. సెంట్రలు గవర్నమెంటు మాత్రం మనం అడిగే చక్కరలో పాతిక వంతో, పరకో యిస్తున్నారు. రాజు గారి హాయాములో సంక్రాంతికి చక్కరలేదు, రేపు ఉగాదికి ఉప్పుకూడ లేకుండా చేస్తారేమోనని భయం వుంది.

శ్రీ వి.బి. రాజు :—రేపు హోలి.

శ్రీ బి. పాపిరెడ్డి :—దానికికూడ లేదు. సెంట్రలు గవర్నమెంటుతో ఎట్లా డీల్ చేయాలనేదానిపై యీశ్వరిబాయి గారు ఒక సలహా యిచ్చారు. నా సూచనకూడ ఏమంటే—బొంబేలో శివసేన మాదిరిగా మన హైదరాబాదులో ఈశ్వరిసేన ఒకటి ప్రారంభిస్తే బాగుంటుందేమోనని. మన రాజుగారు ఢిల్లీ పోతున్నారు, వస్తున్నారు, ఢిల్లీలో వారు బియ్యం ఎన్ని పంపినారు అని అడగడం, రాజుగారు వారిని చక్కెర అడిగితే లేదనడం—యీ రెండూ జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారుకూడ సేల్సుటాక్సు విషయంలో ఫినాన్సు కమిషనుకూడ మనకు న్యాయం సమకూర్చలేదని చెప్పారు. వీటన్నింటివల్ల—ఇక్కడకూడ నాన్‌కాంగ్రెసు గవర్నమెంటు వస్తే బాగుంటుందేమోననిపిస్తోంది. మదరాసులో కామరాజునాడారుగారు మదరాసుకోసం నేను కాంగ్రెసు గవర్నమెంటుతో అయినా ఫైట్ చేస్తాను అన్నారు. సినియరు కాంగ్రెసు మాన్ అయివుండికూడ వారు యీవిధంగా చెప్పడం జరిగింది. అందువల్ల, మన ప్రభుత్వంకూడ అటువంటి యాటిట్యూడ్ తీసుకుంటే బాగుంటుందేమోననిపిస్తోంది. సిబ్బంది ఖర్చుక్రింద పెట్టింది 88 లక్షల రూపాయలు. దానికి జమపరిచింది—అక్కడక్కడ స్మగిల్డ్ గూడ్స్ పట్టుకున్నారట—ఒక లక్ష రూపా రూపాయల విలువగలవి. ఇది తప్పుడులెక్క అని నా ఉద్దేశం. ఇందులో కొన్ని గుర్రాలుకూడ 22 గుర్రాలు మన స్టేటుకు వచ్చాయన్నారు. స్మగుల్ చేసేవారు చేతకానితనంగా గుర్రాలమీద చేయరు. గాడిదల మీద చేస్తారు. ప్రభుత్వంవారు గాడిదలను పట్టుకొని గుర్రాలని వ్రాశారేమో క్లారిఫై చేస్తే బాగుంటుంది. ప్రైస్ ఫిక్సేషను విషయం వుంది. నెల్లూరు మొలగొలకులు 6 నెలల పంట. దానికి కూడ ప్రభుత్వం కోర్సు వెరైటీ క్రింద 45 రు. లు ఫిక్సు చేశారు. మదరాసులో బస్తా 200 రు.లు కూడ అమ్ముతోంది. మదరాసు అన్ని విధాలా సెంట్రలు గవర్నమెంటు నుంచి తెచ్చుకుంటోంది మనంకూడ మాక్జిమం ప్రైస్ రాబట్టుకోడానికి ఎందుకు ప్రయత్నం చేయకూడదు? హై యీల్డింగు వెరైటీలని తేబెట్టు హాంబగ్ ఒకటి తెచ్చారు. అవి హై కాదు. యీల్డు కూడ అనుకున్నంతగా లేదు. యీల్డు యిచ్చిన తరువాత కూడ, మిల్లుకు వేస్తే పిండి అవుతోంది. హ్యూమన్ కన్‌జంప్షనుకు తగినది కాదు. అది ఎందుకు తెస్తున్నారో. యు. పి. లో రాకెట్ అని వింటున్నాము. ఏకరేజి జాస్తి తీసుకొని సబ్సిడీకోసం చేస్తున్నట్లు వుంది. ఐ. ఆర్. ఎెచ్.,

నేటివ్ వీటిలోకూడ ప్రభుత్వం చెప్పినంత యీల్డు రావడంలేదు. పైగా అవి హ్యూమన్ కన్‌జంప్షనుకుకూడ ఉపయోగపడవు. కష్టము కొలది ప్రైస్ ఫిక్సు చేసే ఏర్పాటు చేసే బాగుంటుంది. సివిలు సప్లయిస్ డిపార్టుమెంటు ఇది సిటీ సప్లయి డిపార్టుమెంటు అనిపిస్తోంది. రాజుగారు హైదరాబాదులో సక్రమంగా చేస్తే రాష్ట్రమంతా బాగున్నట్లే అనుకుంటున్నారేమో ఇక్కడకూడ అంతగా దొరకడం లేదు. నేను పది రోజులనుంచి యిక్కడ వున్నాను. ఇంట్లో ప్రతి దినము ఏదో ఒకదాని గురించి కంప్లయింటు చేస్తూనే వుంటున్నారు. చక్కెర, కిరోసినాయిలు సరిగా దొరకడం లేదు. కామధేనువుగా సూపర్ బజారును చూపించారు. ఇది డ్యూపర్ బజారులా కనుపిస్తోంది. ప్రైస్ ఎగ్జిబిషను అన్నారు. వస్తువుల ధరలు అక్కడ వుంటాయి. ప్రైస్ బాగానే వుందను కుంటే అందులో వస్తువు వుండదు: అది వేరేవిధంగా పోయి వుంటుంది. సూపర్ బజారులో అవసరమైన వనువులు మాత్రం దొరకడం లేదు. దొరికినా పెద్ద పెద్ద క్యూలు. వేసిన ప్రైసుకు దొరకపోవడం. బయట దొరుకు తుందనుకోండి. సివిలు సప్లయిస్ డిపార్టుమెంటు వ్యవహారం చూస్తే రాజుగారికి సైన్యం లేనిలోటు తీర్చేటట్లుగా వుంది. సివిల్ సప్లయిస్ డిపార్టు మెంటు ప్లస్ ఫుడ్ కార్పొరేషను ఆఫ్ ఇండియా కూడ వారికి వున్నాయి. వారంతా జీపులు వేసుకొని అడ్డాలు తిరగడం తప్ప ప్రత్యేకించి సాధించింది ఏమీ కనబడదు. రైతులు ప్రొక్యూర్ మెంటు యివ్వడానికి సిద్ధంగానే వున్నారు. వారుకూడ బాధ్యతగల వ్యక్తులే. దేశ క్షేమం దృష్ట్యా అన్నివిధాల సహకరించడానికి సిద్ధంగానే వున్నారు. ప్రతి నిత్యము యీ జీపులు తెచ్చి పల్లెటూళ్ళలో దుమ్ము రేగగొట్టడం జరుగుతోంది. ప్రొక్యూర్ మెంటు వారి టార్గెట్స్‌కు మించి వస్తున్నది. తీరా ఇస్తామన్న రైతాంగానికి సక్రమంగా డబ్బు ఇవ్వడం లేదు. ఫుడ్ కార్పొరేషన్ వారిని అడిగితే స్టేటుబాంకు నుంచి రాలేదు అంటారు. సివిల్ సప్లయిస్ డిపార్టు మెంటు నోటీసులు ఇవ్వడం, attachments చేయడం తప్ప ఇంకేమీ లేదు. ఇంకా రాజకీయంగా ఇబ్బందులు కూడా పెడుతున్నారు. అధికారంలో ఉన్న వారికి గిట్టకపోతే ముందు వాడి కొంపను raid చేయడం, జబర్దస్తీ చేయడం జరుగుతోంది. ఇటువంటివాటిని అరికట్టాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి:—అధ్యక్షా, వి. బి. రాజుగారు ప్రవేశ పెట్టిన డిమాండును కాంగ్రెసు సభ్యుడుగా బలపరుస్తున్నాను, ఇందులో కొన్నిలోపాలు అక్కడక్కడ లేకపోలేదు, మన రాష్ట్రంలో పండిన పంటను రివ్యూ చేస్తూ పంటలు బాగాపండాయని మూడు జిల్లాలకు సంబంధించి మెట్టప్రాంతాలలో పండలేదని చెప్పారు, ఆ మూడు జిల్లాలలో మా జిల్లా నల్గొండ చేర్చలేదు, మా మీద కోపం ఏమో తెలియదు, నల్గొండ జిల్లాలో మూడు మెట్ట తాలూకా లలో పండలేదన్నది జగమెరిగిన సత్యం, అక్కడ చెరువులు నాలుగైదుసార్లు ఎండిపోవడం జరిగింది. దాదాపు సగం పంట తగ్గిపోయింది, అది విచారకరమైన విషయం. అక్కడ famine conditions విపరీతంగా ఉన్నాయి, ప్రజలు పని లేని పరిస్థితులలో ఉన్నారు, అక్కడ పనిదొరకక హైదరాబాదుకు రిక్షాలు

త్రొక్కడానికి చాలామంది వస్తున్నారు. నల్గొండ జిల్లాకు హైదరాబాదు దగ్గరగా ఉన్నదన్న విషయం తమకు తెలుసును, బర్కత్‌పుర, హిమాయత్‌నగర్ ప్రాంతాలలో లంబాడీవారు రిక్షాలు త్రొక్కడానికి వచ్చి ఇల్లు, తిండిలేక రాత్రి రోడ్లపై నివాసం చేస్తున్న విషయం వారికి తెలుసు అనుకుంటాను, ధరలు పెరిగాయి అంటున్నారు. ఆహార ధాన్యాల ధరలు 50 % పెరిగితే ఎరువులు, వ్యవసాయ పనిముట్లు ధరలు 100 % నుంచి 150 % పెరిగాయి. వాటి దృష్ట్యా ఆహార పదార్థాల ధరలు fix up చేస్తే బాగుంటుంది, హైదరాబాదులోని fixed salaries వారిని దృష్టిలో పెట్టుకుని prices fix up చేస్తున్నారు తప్ప వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్న నూటికి 80 మందిని దృష్టిలో పెట్టుకుని fix up చేయడం లేదు, ఆ సంగతి వారుగుర్తిస్తే చాలా సంతోషిస్తాము, కంట్రోలు విషయంతో రాజుగారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు, దానిని welcome చేస్తున్నాము, ఆంధ్రదేశంలో విశాఖపట్నంలో కాని హైదరాబాదులో కాని ఎక్కడా కంట్రోలు అవసరంలేదు, దానివల్ల బ్లాక్ మార్కెట్ పెరిగింది, పల్లెటూళ్లలో మూడు వేల fair price shops పనిచేస్తున్నాయి అన్నారు, పేరుకు మాత్రమే, ఒక్కటికూడా నిజంగా పనిచేయడం లేదు. వరిధాన్యం కొంచెంగా ఉన్నది. ఒక నెల తరువాత ఒక ధాన్యం గింజ కూడా నల్గొండ జిల్లాలో దొరకవు, కొద్ది బెల్టులలో తప్ప మిగతా చోట్ల కనపడవు, Fair price shops ద్వారా అమెరికా పంపిన గోధుమలు, మైలో ఇప్పించాలి. ప్రజలు 120 పైసలు చొప్పున అమెరికన్ గోధుమలు కొనుక్కొంటున్నారు, సేకరణ విధానం కూడా లోపభూయిష్టంగా ఉంది. అయిదు ఎకరాలు లోపల భూమి ఉన్న వారి నుంచి వసూలు చేయము అని ఆపైన మూడు క్వింటాల్సు అనిచెప్పారు, పది ఎకరాలు కంటె ఎక్కువ వ్యవసాయం చేసే రైతు తక్కువ పండిస్తాడు, 5-10 ఎకరాల మధ్య బాగా పండుతుంది, నల్గొండ జిల్లాలో చవిటి భూములలో వరి ధాన్యం పండిస్తున్నారు, నా నియోజక వర్గంలో ఊట wells ఉన్నాయి, అక్కడ ఎకరానికి మూడు నుంచి అయిదు క్వింటాల్సు పండిస్తున్నారు, పది ఎకరాలు కంటె ఎక్కువ ఉంటేమూడు క్వింటాల్సు ఇవ్వాలంటే ఎట్లా ? చవిటి భూముల వారిని దృష్టిలో పెట్టుకోవాలి. చక్కెర విషయంలో కొంత కంట్రోలు. కొంత డి కంట్రోలు ఏమిటో అర్థం కావడంలేదు. కేంద్ర ప్రభుత్వం తప్పుచేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా చేస్తున్నారో అర్థంకాదు, పూర్తిగా డీ కంట్రోలు అయినా ఉండాలి; కంట్రోలు అయినా ఉండాలి, కంట్రోలు లేకుండా sugar రు. 5 లు అమ్ముతోంది. ఈ విధానం ఏమిటో అర్థం కావడం లేదు. మైలోను వెంటనే సప్లై చేయవలసిన అవసరం ఉంది. నల్గొండ జిల్లాలో జొన్న, సజ్జ కూడా లేకుండా పోయాయి. కిరసనాయిలు బ్లాక్ మార్కెట్‌లో దొరుకుతుంది, వెంటనే వీటన్నింటికి సర్దుబాటు చేస్తే బాగుంటుందని భావిస్తున్నాను. Fixation of prices గురించి ఇది వరకు చెప్పాను. Urban population ను మాత్రమే దృష్టిలో పెట్టుకుని దీనిని చేయడానికి వీలులేదు. Rural population దృష్టిలో పెట్టుకోవాలి, ధరలు నిలకడగా ఉండడంలేదు. ప్రభుత్వ fixation చేసిన prices కు ఎవరూ కొనడంలేదు. ఫుడ్ కార్పొరేషన్ వారు కొనేశక్తి. స్థోమతులేకుండా ఉన్నది, కొనడానికి

ఫుడ్ కార్పొరేషన్ కాని షావుకారు కాని ముందుకు రావడం లేదు. తక్కువ ధరలకు కొన్ని చోట్ల కొంటున్నారు, Maize విషయం మంత్రిగారితో పర్సనల్‌గా మాట్లాడితే రు. 55 లు minimum fix చేసామని ఫుడ్ కార్పొరేషన్ ఎంతకైనా కొనవచ్చునని అన్నారు. అదిచాలా అన్యాయం, All India prices రు. 95 లు ఉన్నది, కలకత్తాలో రు. 99 లు ఉన్నది, ఒక్క ప్రక్క ఆహార ధాన్యాలు విపరీతంగా పండించాలని చెబుతున్నారు, ఎరువులు విపరీతంగా వాడి కష్టపడి పండించిన Maize కు రు. 50 లు fix up చేయడం అన్యాయం. కనీసం రు. 90 లు అయినా ఉండవలసిన అవసరం ఉంది, దానిని తీవ్రంగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను, ఫుడ్ కార్పొరేషన్ ఒక white elephant మాదిరి తయారైనది, రైతుల నుంచి రు. 60 కు కొని అదే రైతులకు రు. 95 లు చొప్పున fair price shops ద్వారా సప్లై చేస్తున్నారు, గోడౌన్సుకు కమీషన్‌కు రు. 50 లు కార్పొరేషన్ తీసుకోవడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి, రు. 30, 40 లు profit చాలా అన్యాయం, మరొకటి-వి. బి. రాజుగారు ప్లానింగ్‌లో అనుభవం ఉన్నవారు. పంచాయితీరాజ్‌ను వారు శ్రమపడి తయారుచేసారు, ఈ రోజున పంచాయతీ రాజ్ సక్రమంగా నడవడంలేదు, ఈ రెవెన్యూ పోర్టుఫోలియోను మరెవ్వరికైనా వదలిపెట్టి పంచాయతీ రాజ్‌ను తీసకుని దానినైనా save చేస్తే బాగుంటుంది, ఈ విషయం ముఖ్య మంత్రి గారు ఆలోచిస్తారని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా. దీనిని సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు అనే దానికంటె సివిల్ డిస్టర్బెన్స్ డిపార్టుమెంటు అని పేరు పెట్టడం కొంత బాగుంటుందనిపిస్తుంది. కారణం యేమిటంటే యిప్పుడు కొంత చర్యలు తీసుకోబడినప్పటికి హోర్డింగు గాని బ్లాకు మార్కెటింగుగాని ప్రాఫిటింగుగాని యివన్నీ కూడా రాంపెంటుగానే ఉంటున్నాయి. ఎసెన్షియలు కమోడిటీస్ కనీసం వాటిని సరఫరా చేయడంలో ప్రభుత్వం చాలా విఫలం అవుతోందని చెప్పాలి. తీసుకోబడిన చర్యలు స్వల్పంగా కనబడుతున్నాయి. ప్రొక్యూరుమెంటులో గాని డిస్ట్రిబ్యూషనులో గాని కనీసం రేషన్డ్ యేరియాస్‌లోనైనా సరిగా సరఫరా అవుతోందా? వేరయిటి యెట్లా ఉంది? దాని యొక్క క్వాలిటీ గాని క్వాంటిటీగాని ధరలు గాని యెట్లా ఉన్నాయి? అధ్యక్షా, వ్యవసాయ రాష్ట్రం అని మనం అందరికి సప్లయి చేస్తున్నామని కబురు చెప్పుకుంటూ ఉంటే కనీసం మన రాష్ట్రంలో ఉండే పండించే జనాభా అనేటటువంటి పునాది వర్గాలు వ్యవసాయ కార్మికులకు యీ రోజున వారికి తిండి క్రమమైన ధరకు దొరుకుతోందా? వ్యవసాయ కార్మికులకు గాని యితర కార్మికులకు గాని అక్కడక్కడ చేతి వృత్తులవారికి గాని చిన్న ఉద్యోగస్థులకు గాని కొని తినే ప్రజానీకం యీ రోజు చాలా కష్టాలు అనుభవిస్తున్నారు అనే దానికి యెలాంటి సందేహం లేదు. దీనికి ప్రధాన కారణం గవర్నమెంటు యొక్క మాల్ ఎడ్మినిస్ట్రేషన్, యినెఫిషియన్సీ సరియైన సూపరు విజను లేకుండా పోవడం, యివన్నీ కారణాలని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మన వ్యవసాయ కార్మికుల విషయంలో తీసుకున్నప్పుడు కాని తినే వారి విషయం తీసుకున్నప్పుడు

మన రాష్ట్రంలో రూ. 1-75 పైసలకు అమ్మబడుతూ వుంటే ప్రక్కన వున్న రాష్ట్రాలు యిక్కడ నుంచి తెచ్చుకున్న రాష్ట్రాలు మదరాసుగాని మైసూరు గాని 75 పైసలకు ఒక కిలో సంపాదించగలుగుతూ వుంటే యెంత అన్యాయం, అక్రమం యిక్కడ వున్న పేదలను వ్యవసాయ కార్మికులకు, యితర కార్మికులకు జరుగుతోందో వేరుగా చెప్పవలసిన అవసరం లేదు. యివన్నీకూడా మన రాష్ట్రంలో సరిదిద్దుకొనవలసిన అవసరం వుంది. కనీస అవసర వస్తువులను అందుబాటులో వుండే ధరలకు అందజేయడానికి విఫలమవుతోందనడానికి నిదర్శనంగా కనిపిస్తుంది. ఉదాహరణలు చెప్పవచ్చు. మంత్రిగారు యిచ్చిన దానిలో తీసుకుంటే. దీనిలో కొన్ని దరలు పెరుగుతున్నాయని ఒప్పుకున్నారు ఏ విధముగా పెరుగుతున్నాయో యే విధముగా ధరలు పడిపోతున్నాయో తెలియచేశారు. సామాన్యమైన అత్యవసర జీవితానికి కావలసిన వస్తువుల ధరలు తరగడం లేదు. తీసుకున్న చర్యలు చాలడం లేదు. సూపరు బజారు వల్ల తగ్గుతుందనుకున్నారు గాని ఉపయోగం చాలడం లేదు. కొంతమందికి లాభం కలుగుతుందని తెలుస్తుంది. సూపరు బజారులోని వస్తువులకు మరుదినం కొంతమంది కొనేసి అక్కడ లేకుండా చేసి బయటకు వచ్చి త్వర త్వరగా కొని పెట్టడం స్పష్టంగా చెబుతున్నారు. సూపరు బజారులోని ఒక రకంగా ప్రభుత్వ దృష్టికి కనపడకుండా జరుగుతున్నది బ్లాకు మార్కెట్టు అనండి మరొకటి అనండి. అక్కడనే ధరలు పెరగడం కనిపిస్తున్నది. సూపరు బజారు ఒక చోట పెట్టినందు వల్ల రాష్ట్రం అంతటా ధరలు అనువులో ఉండవు. రెండవది యిచ్చే వస్తువుల విషయంలో కిరసనాయిలు, ఫెర్టిలైజరు, తినేటటువంటి రైసులో కల్తీలు ఉంటున్నాయి. గవర్నమెంటు ఒక ప్రక్కన ఫారిను మేటరు ఉండవచ్చునని ఒప్పుకున్నప్పుడు కల్తీ చేసినవాడిని పట్టుకోనడానికి ఆస్కారం యెక్కడ ఉంది ? ఇంతకుముందు రైసులో రాళ్లు ఉన్నాయనే చెబితే 2% ఫారిను మేటరు ఉండవచ్చునని అప్పటి మంత్రిగారు అన్నారు. యాక్సిడెంటుగా మట్టిపెళ్లలు ఉంటే సరేగాని అంతకుముందు రాళ్ళు పిండిచేసి కలుపుతున్నారు. అని చెబితే పాలిషు రావడానికి కలుపుతున్నారని లోగడ మంత్రిగారు చెప్పడం జరిగింది. ఇవన్నీ అరికట్టకపోతే తప్పుడు దారికి వస్తుంది. జీవితాలమీద చెలగాటం అవుతుందని మనవిచేస్తున్నాను. సామాన్యంగా యిప్పుడు మిత్రులు చెప్పారు. కన్స్యూమర్సుకు గాని ప్రోడ్యూసర్సుకుగాని యెవరికిని లాభం దొరకడం లేదు. ధరలు కావాలని అడిగేవారు లేకుండా పోలేదు. కన్స్యూమరుకు సబ్సిడీ యిచ్చి రక్షణకల్పించాలి, ఆదుకోవాలి. దానికి ప్రయత్నం చేయడంలేదు. అది చేయాలి. మిడిల్మానుకు వచ్చే ప్రాఫిటు మిడిల్మాను తీసుకోవడం అరికట్టాలని మనవిచేస్తున్నాను. కిరసనాయిలు ఉంది. చాలావరకు మేన్ మేడ్ విషయాలు వస్తాయి. మనుష్యులు సృష్టించే స్కేర్సిటీ వస్తుంది. దానిని చెక్ అప్ చేయాలి, ఉన్నట్టుండి లేకుండా చేసారు. కిరసనాయిలు, ఫెర్టిలైజర్సు, బేబీ పుడ్సు సరియైన పద్ధతిలో జరుగక కొంతమంది లాభాలకు ఉపయోగించేటట్లుగా జరుగుతోంది. సామాన్య చిన్నవ్యాపారస్తులు నష్టపడుతున్నారు. పెద్ద వ్యాపారస్తులకు లాభం వస్తున్నదనిపిస్తున్నది. సరియైన డిస్ట్రిబ్యూషను

జరగాలి. సరియైన డిస్ట్రిబ్యూషను జరిగి సరియైన ధరలకు అందించాలి ఎక్కడెక్కడ రేషను షాపు ఉన్నాయో అంకెలు యిచ్చారు. పునశ్చరణ అనవసరం. ఎన్ని షాపులు వున్నాయో చెప్పినంతమాత్రాన సరిపోదు. ధాన్యం యిస్తున్నారా? సరియైన సరుకు యిస్తున్నారా? ఎక్కడెక్కడ కార్మికులు ఉన్నారో అక్కడ సప్లయి చేయవలసిన అగత్యం వుంది. రెస్పాన్సిబిలిటీ తీసుకోకపోతే అవసరం వున్నచోట పెట్టకుండా ఎక్కడో పెట్టినందువల్ల ఉపయోగం లేదు. డీలర్సు వున్నారు. అక్కడ లైసెన్సు వున్నవారికి యివ్వడంలేదు. లైసెన్సు లేనివారికి యిస్తున్నారు. ఉదాహరణకు చక్కెర ఫుడ్ గ్రెయిను లైసెన్సు వున్నవారికి డిస్ట్రిబ్యూషను చేయించవచ్చు. కాని లైసెన్సు లేనివారికి యిష్టం వచ్చినట్లు యిస్తున్నారు. 5 వేలు జనాభా వున్నచోట తక్కువ యిస్తున్నారు. వేయి జనాభా వున్నచోట యెక్కువ యిస్తున్నారు. లెక్కలు రిపీటు చేయడం అనవసరం డిస్ట్రిబ్యూషను చేయడములో 10 వేల జనాభా వున్నచోట ఒక బస్తా యిచ్చి వేయి జనాభా ఉన్నచోట 4 బస్తాలు యిస్తున్నారు. డిస్పారిటీ, ఆ రేషియో ఉండడానికి అస్కారాలున్నాయి. అది లేకుండా చేయాలని నేను తెలియచేస్తున్నాను. డీలర్సుకు దగ్గరలో ఉన్నచోట స్టాకు తీసుకోమనకుండా 20 మైళ్ళదూరంనుండి స్టాకు తీసుకోవాలంటున్నారు. అలా కాకుండా దగ్గర ఉన్న చోటనుంచి అందించాలి. ఇచ్చే వస్తువులు సరిగా లేవని యిదివరకు చెప్పాము. దానిలో కొంత యింప్రూవుమెంటు జరిగింది. ఇంకా జరగాలి. బియ్యం సరిగా లేవని చెప్పడం జరిగింది. దానిలో కొంత చర్య తీసుకున్నారు. ఇంకా చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. స్టాక్సు పెట్టడంలో దగ్గరలో స్టాక్సు పెడతామని అన్నారు. అది యింకా యింప్లిమెంటు జరగడం లేదు. అది జరగాలి. ఉన్నటువంటి స్టాక్సు బియ్యంగా కాకుండా విడిగా స్టాకు చేయగలిగితే బాగుంటుంది.

శ్రీ వి. బి. రాజు:—బియ్యంగా కాకపోతే గోడౌనులో స్పేసు యెక్కువ పడుతుంది. మిల్సుకూడా నడుస్తున్నాయి. అదికూడా గమనించాలి.

శ్రీ ఎస్. క్షేమయ్య:—వారికి డిఫికల్టీస్ ఉన్నాయని రియలైజుచేస్తున్నాను మిల్లుల విషయంలోను, హల్లర్సు విషయంలోను షెల్లర్సు విషయంలోనూ ప్రభుత్వ విధానం డిటెయిల్సులోనికి వెళ్లను గాని వేస్టుకు దారి తీసేటట్లుగా ఉన్నదని చెప్పక తప్పదు. చిన్న మార్పులు చేస్తున్నామంటున్నారు. లిబరలుగా యిస్తున్నామంటున్నారు. కోఆపరేటివు సెక్టారు అంటున్నారు. పెద్ద పెద్ద మిల్లులు పెడుతున్నారు. అవి సరిగా పని చేస్తున్నాయా ? కోఆపరేటివు సెక్టారుకు సివిలు సప్లయిసుకు ఒకదానికి ఒకదానికి సరియైన కోఆర్డినేషను కనిపించలేదు. సరఫరా చేసేదానిలో సరియైనవిధానం ఉండాలి. మిల్లులో గోడౌన్సు ఫెసిలిటీసు ఉన్నాయి. ఇవన్నీ ఉపయోగించుకోవచ్చు. లైసెన్సుదారులున్నారు. మనము ఉపయోగించుకొన్నట్లయితే godowns సమస్య సమస్య కానేకాదు. దానిని పరిశీలించాలని కోరుతున్నాను. Mills విషయము తీసుకొంటే హల్లర్సు, షెల్లర్సు

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

Answer to Part (b) of L. A. Q. No. 1492-B (Starred) *1520

*Statement Showing Persons Retrenched in Provincial Establishment as on 1-11-1967 in Nagarjunasagar Dam Unit.*

| Serial Number | Name of the Office | Superintending Engineer | Executive Engineers | Assistant Engineers | Labour Officer | Junior Engineers/Supervisors | Superintendents | Research Assistants | Divisional Accountants | Divisional Head Clerks | Vigilance Inspector | Upper Division Clerks | Computor | Physist | Chemist | Assistant Computor | Lower Division Clerks. | Tracers | Stenographer Grade II | Steno-Typists | Typists | Blue Print Operators | Attendars | Peons | Kamatis | Drivers | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 |
| | N. S. Dam | 1 | 7 | 51 | 1 | 159 | 1 | 1 | 5 | 5 | 1 | 28 | 1 | 1 | 1 | 5 | 22 | 3 | 1 | 1 | 7 | 1 | 1 | 92 | 8 | 1 | Column No. 26 and 27 Health Unit |

N. B:— (1) Persons holding posts under Cols 3,4,5 and 7 are surrendered to Chief Engineer (General) who is incharae of P. W. D. establishments for their absorption.

(2) Col. No. (6) Post reducedand the Officer has been surrendered to his Parent Department.

(3) Col. No- (10) Posts reduced and the persons have been surrendered to their Parent Department.

(4) Col. No. (12) Post reduced and the Officer has been surrendered to his Parent Depaitnent.

(5) Col. No. (13) In the case of Upper Division Clerks, reversions have been affected.

విషయములో waste అవుతోంది. అవన్నీ షెల్లర్సుగా convert చేయాలి. Mills మీద levy కి సంబంధించి హైకోర్టులో చాల రిట్స్ పడినట్లు తెలుస్తున్నది. షెల్లర్సు వున్నవారు స్వంతానికి తప్ప వ్యాపారము చేయరు. 60, 70 మంది గ్రామగ్రామాలనుంచి ఇక్కడకువచ్చారు. భోజనముకొరకు ఎవరైనా 1, 2 మూటలు తెచ్చి ఆడి ఇవ్వాలంటే యిస్తాము మమ్ములను levy తీసుకుని వచ్చి ఇవ్వాలంటున్నారు'' అని వారు అంటున్నారు. దీనిలో ఏమైన అర్థము వున్నదా అని అడుగుతున్నారు, వ్యాపారము చేస్తున్నవారి దగ్గరనుంచి వసూలు చేయాలి. కాని భోజనముకొరకు milling చేసేవారి దగ్గరనుంచి వసూలు చేయడము సబబు కాదని మనవిచేస్తున్నాను. Rice లో super fine, fine, coarse అని తేడాలు పెట్టడము మంచిదికాదు.

శ్రీ వి. బి. రాజు :--అది తప్పు. Super fine అంటే మనకు బసుమతి రైస్ మెదక్ జిల్లానుంచి వస్తుంది. అప్పటికి గిట్టుబాటుకాదు. ఇతకన్న ఎక్కువ ధర వుంది. ఎక్కువ quantity కూడ లేదు.

శ్రీ ఎస్. వేమయ్య :— ఏమైనప్పటికి total గా అంగీకరించలేను. Super fine క్వింటాలు రు. 70 లు అయితే fine రు. 50 లు. ఎంత తేడా కన్పిస్తున్నదో చూడండి. నెల్లూరు మొలకలున్నవి. వాటి విలువ అందరికి తెలుసు అది super fine లో రాదు. Fine లో వస్తుంది. ఇది రైతులను discourage చేసే విధానముగా కన్పిస్తున్నది. Sugar విషయము తీసుకొంటే 60 % control, 40 % decontrol. ఇది ఎవరిని ఉద్ధరించడానికి చేశారు? ఇది సరియైన పద్ధతి కాదు. కంట్రోల్సు పెట్టాలి. రేషనింగ్ను సరిగా అమలు జరపాలి. ఎత్తివేయకుండా ఖచ్చితముగా అమలు జరపాలని మనవిచేస్తున్నాను. రవాణా విషయములో గుజ్జాలు అని వ్రాశారు. గాడిదలుపైన బాగా తోలుతూ వుంటారు. రైళ్లలో, మోటార్సులో, లారీలలో పోతున్నవి. బోట్సులో వెడుతున్నవి దానిని ఎవరైన గమనించారా? బకింగ్హామ్ కెనాలులో మద్రాసు పోతున్నవి. దానిని పరిశీలన చేస్తున్నారా? దానిమీద ఏమిచర్య తీసుకొంటున్నార. దీనిని అరికట్టడానికి సరియైన supervision జరగడములేదు. ఇవన్నీ సులభముగా సరిదిద్దడానికి వీలైనవి వెంటనే సరిదిద్దకపోతే పోనుపోను ప్రభుత్వ విధానాలవల్ల ఇబ్బంది వస్తుంది. అందువల్ల మన పాలసీని దిద్దుకొంటే సరియైన దారికి పరిపాలన వస్తుందని మనవిచేస్తున్నాను.

श्री बदरी विशाल पित्ती :-(महाराज गंज) अध्यक्ष महोदय। मंत्री महोदय ने जो नोट दिया है उस को उन्हों ने इस तरह शुरू किया है।

దేశములోని కోట్లాది ప్రజలకు ఆహారము సమకూర్చుట మనకు ఎదురవుతున్న సమస్యలలో అత్యంత ప్రధానమైనది.

इस के संबन्ध में मैं एक ही बात कहना चाहता हूं। यह जबानी जमा खर्च है। हम २० बरस से देख रहे हैं सरकार कहती कुछ है और वास्तविकता कुछ और होती है।

आयात के संबन्ध में मंत्री महोदय ने कहा कि १९५६ और १९६६ के बीच ४४७.३४ लाख टन अन्न का आयात किया गया। मेरी राय तो यह है कि यह आयात बिलकुल खत्म कर देना चाहिये। तब ही हम खुद कुछ पैदा करने के काबिल हो सकेंगे। यह बहुत ही विचित्र बात है कि भारत के पहले प्रधान मंत्री ने कहा कि गमलों में और छतों पर अनाज पैदा करो। दूसरे प्रधान मंत्री ने कहा कि सोमवार को मत खाओ और तीसरे प्रधान मंत्री कहते हैं कि चूहे खाओं। उन्होंने हाल ही में अैसा बयान दिया है अगर आपको दिलचस्पी है तो मैं बतला दूंगा। अधिक अन्न उगाने के बारे में प्रचार किया जाता है। रेलवे प्लेटफार्म पर और शहरों में ग्रो मोर फुड के बोर्ड अंग्रेजी में लगाये जाते हैं। अैसा मालूम होता है कि शहरों में काम करने वाले बाबू लोग या अैसे ही आदमी प्लेट फार्मों पर अनाज पैदा करते है। आयात के संबन्ध में मैं यह भी कहूंगा कि आयात के दाम बहुत अधिक दिये जारहे हैं। अधिक अन्न पैदा करने के संबन्ध में अफसोस की बात तो यह है कि हमारे पास जमीन है आदमी हैं लेकिन सरकार के पास कोओी दिशा नहीं है सरकार का दिमाग कुन्द हो गया है। और काम करने की काबिलियत नहीं रही है। उद्देश्यपूर्ण योजना के जरये यह खत्म हो सकता है। इस संबन्ध में मै यह सुझाव देना चाहता हूं कि जब तक अन्न सेना बनाकर काम न किया जाये अच्छा नतीजा नहीं निकलेगा और मुझे विश्वास भी है कि सरकार अैसा करेगी नहीं......

श्री वी. बी. राजू :—क्या शिव सेना के जैसा.....

श्री बदरी विशाल पित्ती :—नहीं यह अन्न सेना की बात कर रहा हूं। शिव सेना शायद आप बनायें। मैं अन्न सेना कह रहा हूं.....

श्री वी. बी. राजू :—अन्न सेना क्या अन्नादोराय सेना है......

श्री बदरी विशाल पित्ती :—नहीं साहब। यह अन्न सेना अनाज के लिए है। राजू साहब तो हिन्दी समझते हैं ४६ से हैदराबाद में है। दूसरी चीज यह कि अन्न नीति का एक ध्येय यह होना चाहिये कि सब को पर्याप्त अन्न मिले जो अन्न है वह लालची मुनाफाखोर और नासमझ लोग हड़प न करलें। लेकिन नौकर शाही मुनाफाखोरी और भ्रष्टाचार का त्रिकोण है। इस के साथ ही अन्न नीति का आभाव भी मिलजाता है न कोओी उद्देश्य है न योजना है और न इच्छा शक्ति है। दाम बढाने के लिये मंत्री महोदय ने ८ नुस्खे बतलाये हैं। एक यह कि अनाज लाने लेजाने पर कंट्रोल दूसरे यह कि सूचि डालना जो अंग्रेजी में होती है और सरकार यह समझती है कि अंतर्राष्ट्रीय भाषा है। हर एक आदमी अंग्रेजी समझलेगा तीसरे यह कि डीलरों के लाइसंस के बारे में संगठित वित्रण ज्यादा माल हो तो उसकी घोषणा स्पेशल इनटेलिजेन्स यूनिट इस ने क्या किया यह मंत्री महोदय के नोट में है क्योंकि जितनी चोरी इस में होती है उस के मुकाबले में कोओी काम नहीं हुआ। बफर स्टाक सूपर बाजार। यह ८ नुस्खे सरकार अमल में ला रही है। इस का नतीजा यह निकला कि ६५ के मुकाबले में ६६ में दामों में मंत्री महोदय ही के अनुसार २१.२ की वृद्धि हुअी और ६७ में ६६ के मुकाबले

में १०.४ की वृद्धि हुआी । दाम बान्धने का इरादा है या नहीं मालूम नही लेकिन इस के लिये ठोस और पक्का कदम उठाने की जरूरत है । मै समझता हूं कारखाने में जो वस्तुअें पैदा होती हैं उनके दाम बाजार में लागत से डेढ गुना से अधिक न होने चाहिये । उसी तरह खेत की पैदावार के दामों में एक फसल और दूसरी फसल में १६ फीसद से अधिक अंतर नहीं होना चाहिये । किसान को जो दाम मिलते हैं वह दाम भी बान्धने चाहियें । उदाहरण के लिये मिर्च और फल्ली के दाम कम हुए और मिर्च के दाम ४०० से १६० पर आगए । फुड कारपोरेशन की वजह से भी दाम बढ रहे हैं । राशनिंग के संबन्ध में जैसे कि एस. वेंमैया साहब ने भी कहा बारीक चावल के दाम कई प्रकार के हैं । लेकिन क्वालिटी में कोअी अंतर नही है । एक और बात यह कि १० कुंटल बारीक चावल के लिये १०३६ रुपये का ड्राफ्ट भरना पडता है इस पर बैंक कमीशन कारटेज हम्माली यह सब मिलाकर १०५२.४५ पैसे होजाते हैं । और इसको १०५०.०० में बेचना पडता है इस तरह २.४५ का दूकानदार को नुकसान होता है । फिर शारटेज की भी गुंजाइश नहीं । सनअत नगर में जो प्लेट फार्म कांटा है उस पर २१ बार आफीसर की मौजूदगी में वजन करवाया गया लेकिन वजन कम आया । अगर मंत्री महोदय चाहें तो मेरे साथ चलकर या खुद जाकर देखें कि इस में कितनी शरारत होती है । यह कहा जाता है कि चने की दाल रवा मैदा दूकानदारों को दिया जा रहा है । यह गरीबों की दूकानों पर तो नजर नहीं आता शायद सोमाजी गुडे में हो । दूकानों पर शकर नहीं मिलती । बार बार परमिट केनसल किये जाते हैं । होल सेल शूगर मरचेन्ट्स एसोसी-एशन में ८ से १२ तारीख तक शकर नहीं थी जिसकी वजह से दूकानदारों और उपभोगताओं को बहुत तकलीफ हुआी । गेहूं का कोटा नहीं दिया जाता ८० फीसद देते हैं और मजाक यह कि कहने पर अफसर लोग यह कहते हैं क्या सब ही लोग गेहूं खाते हैं । ८० फीसद में काम चलाओ । दूकानदार को माल लाने के लिये ३ दिन का वक्त लगजाता है । कई तरहा के फार्म हैं । प्रशासन सुधार समिति जिसके राजू साहब भी सदस्य थे उस ने यह सिफारिश की थी कि यह फार्म कम करने चाहियें । लेकिन शायद सिफारिश करने की हैसियत दूसरी होती हैं और अमल में लाने की हैसियत दूसरी होती है । इन सब पर वाजबी खर्च १४६ पैसे आता है और मामूल वगेरह इस के अलावा है । एक और बात यह कि गांधी भवन की दूकान को सनअत नगर गोदाम से माल लाना पडता है गांधी भवन के पीछे ही गोदाम है । इसी तरह १० कुंटल चावल पर राशन की दुकान वाले को ३ रुपये मिलते हैं । मेरी उनके साथ सहानु-भूति नहीं हैं मैं यह इस लिये कह रहा हूं कि इस के कारण उनको चोरी करने के लिये प्रोत्साहन मिलता है ।

मिलावट के बारे में भी मुझे कहना है । यह चन की दाल ३७२ नंबर की दूकान से मिली है । आपकी अनुमति से मंत्री महोदय को भेंट करता हूं ।

(एक थैली सदन की मेज पर रखी गई)

यह और एक पदार्थ है (एक और थैली सदन की मेज पर रखी गई) मुझे तो मालूम नहीं लेकिन कुछ लोगों का कहना है कि यह पदार्थ रवे और शक्कर में मिलाया जाता है जिस से बजन बढजाता है। यह भी मैं मंत्री महोदय को भेट करता हूं। यह और एक १४३ नंबर की दूकान गोशा महेल से हासिल किया हुआ गेहूं है। मंत्री महोदय देखें यह कितना खराब गेहूं है। इसमें कितना कचरा है। ५-७ थैले अब भी वहां हैं। इस गेहूं के कारण दूकानदारों और खरीददारों में रोज झगडा होता रहता है ( गेहूं की थैली सदन की मेज पर रखी गई ) सरकार कहती है कि हम सब का पेट भरने का इन्तेजाम करते हैं। क्या अैसी ही पदार्थों से पेट भरने का इरादा है.....

श्री वी. बी. राजू :—अध्यक्ष महोदय : यह चने की दाल कितनी सुन्दर है खाने में मजा आरहा है !

श्री बदरी विशाल पित्ती :—हां कुछ लोगों को मजा मिलता है। मंत्री महोदय ने जो नोट दिया है उसमें यह है कि :

"For cardholders in the lower income groups. namely, those whose income does not exceed Rs. 200/-per month, coarse rice will be supplied at the existing scales in cases where the number of persons in the family does not exceed four; where the number of persons is more than four, the ration due to one adit wlll be reduced."

यानी २०० रुपये जिसकी अमदनी है उस के परिवार में एक आदमी ज्यादा हो तो उस का राशन कम करदेंगे। यानी आमदनी पर ज्यादा वजन है। इस स्टेटमेंट के अनुसार मकई औसत दाम ७२ रुपये से कोअ प्रेट्यु से खरीदी गई। यह व्यापारियों से खरीदी गई किसानों से नहीं खरीदी गई। और १०६ रुपये से बेचे। यानी ३४ रुपये मुनाफा। ५० फीसद मुनाफा सरकार खुद इस की इजाजत देती है। इस संबन्ध में मुझे एक और बात कहनी है अगर मैं गलत हूं तो मंत्री महोदय मुझे दुरूस्त कर दें मंत्री महोदय ने कहा था कि इस में जो मुनाफा आयेगा वह किसानों में बांटा जायेगा। यह दो साल से चल रहा है कितना मुनाफा बाटा गया। जिन किसानों से खरीदा गया क्या उनकी सूचि सरकार के पास है। इस बारे में मंत्री महोदय प्रकाश डालें। क्योंकि इस बारे में बहुत सी धांधलियां हुई हैं और गलत-फहमियां है

श्री वी. बी. राजू :—सरकार ने लेकर फुड कारपोरेशन को एजेंट बनाया है। वह सरकार की तरफ से काम करेगा।

श्री बदरी विशाल पित्ती :—लेकिन पहले जो कोआप्रेट्यू की तरफ से यह कारोबार किया गया था उस के लिये तो सरकार जिम्मेदार है।

శ్రీ జి. సత్యనారాయణరావు (ఎల్లందు) :—అధ్యక్షా, రెండు విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. ఇక్కడ future outlines అని 12 వ page లో "An emphasis on ... అన్నారు. అధికోత్పత్తి బాగా జరుగు

తుందని చెప్పుతున్నారు. నిజమే. చాలా సంతోషమే. కాని ఈ రోజు రైతాంగం ఏదైతే అధికోత్పత్తి చేస్తున్నారో వాటి విషయంలో ఏమి భావిస్తున్నారు అనే విషయం జాగ్రత్తగా పరిశీలించితే, ఈ వేళ రైతాంగం తమ పంటలను దృష్టిలో పెట్టుకొని, వాం ధరలను దృష్టిలో పెట్టుకొని చూచుకొంటె, రైతాంగం ఎంత నిరాశ చెంది ఉన్నది. ఈ ధరలు ప్రభుత్వము వారు ఎన్నో schemes చేస్తామని, అధిక ధరలను maintain చేస్తామని అంటున్నారు. ఈ వేళ రైతాంగం పండించే టటువంటి కందులు అయితేనేమి, మిరపకాయలు అయితేనేమి, జొన్న, ఇలాంటి వాటికి ఈవేళ ధరలు ఎంతో తగ్గిపోయి రైతాంగం అంతా ఎంతో నిస్పృహ, నిరాశతో ఉన్నది. ప్రభుత్వము ఏమి చేస్తున్నదని మా వోటి వాళ్లను నియోజక వర్గంలోకి వెళ్లుతూ ఉంటే అడుగుతున్నారు. నిజంగా అది మాకు ఎంతో బాధక రంగా ఉన్నది. ఇక్కడ వచ్చిన Demand లో ఆంధ్ర రాష్ట్రం Central Government వారికి 16. 65 లక్షలు టన్నులు ధాన్యాన్ని supply చేసినట్లు, అదే 59-66 మధ్యను 44.66 లక్షల టన్నులు ధాన్యం సేకరించినట్లు మిగతా దేశాలనుంచి సేకరించినట్లు తెలియపరుస్తూన్నారు. ఒక టన్ను ధాన్యానికి 700 రూ. లుకు మనం supply చేస్తున్నప్పుడు, విదేశాలనుంచి అదే ధాన్యానికి 1200 రూపాయలు Govt. of India వారికి ఇస్తున్నారు. ఎంతో foreign exchange మన ప్రభుత్వము Government of India వారికి సమకూర్చగలిగిస్తున్నప్పుడు దీని ద్వారా, మరి ఆంధ్ర రాష్ట్రముయొక్క రైతాంగము, తాము పండిస్తున్నటువంటి పంటల యొక్క ధరలు ఈ విధంగా తగ్గిపోతున్నందువలన. ఎంతో బాధపడుతూ ఉండే, మరి ప్రభుత్వంవారు ఈ విషయంలో శ్రద్ధ తీసుకొని రైతాంగముయొక్క ధరలను maintain చేయాలెనా వద్దా అనేది ఆలోచించవలసిన విషయము. దీని విషయంలో ప్రభుత్వము ఎందుకు శ్రద్ధ తీసుకోవడంలేదో అని నిజంగా నాకు చాలా బాధగా ఉన్నది. మమ్ములను రైతులు అడుగుతున్నారు గనుక నేను ప్రభుత్వాన్ని కోరుతున్నది ఏమిటంటే, Central Govt. వారిని అభ్యర్థించి అయినాసరే, ఏలాగో export facilities కలిగించి, మిరపకాయలకు అయితేనేమి కందులకు అయితేనేమి, రైతాంగం పంటలకు అన్నింటికి మంచి ధరలు maintain చేసేటట్లుగా చేయవలెనని కోరుతున్నాను. Levy యొక్క fundamental విధానం ప్రకారం 5 ఎకరాలను exempt చేసి. మిగతా ఎకరాలకు ఇచ్చారు. అయితే దానిలోకూడా నేను ఒకప్పుడు ఇది విమర్శదాయకంగా ఉన్నదని అను కొంటున్నాను. కారణం ఏమిటంటే, ఈ వేళ 5 ఎకరాలుయొక్క రైతు 10 ఎకరాలు ఉన్నప్పటికీ కూడా, ఒకరికి ప్రతి సంవత్సరం పంట పండకపోవచ్చు, ఒకరికి పండవచ్చు. అలాంటి వారిని దృష్టిలో పెట్టుకోకుండా ప్రతి వారికి, 5 ఎకరాలు పైవారికి, levy వేస్తూ ఉంటే, అనుభవంలో చాలా బాధకరంగా ఉన్నది. కనుక levy అనే పద్ధతి రైతుమీద సేకరించకుండా, ధాన్యం market కు పోయినప్పుడు, market పైసి levy పద్ధతి వేసేటట్లయితే చాలా బాగుంటుంది. తద్వారా రైతాంగానికి ఏమాత్రం బాధ ఉండదు. అయితే ఏమి అంటారంటే రైతు hoard చేయడానికి అవకాశం లేదా అంటారు. ఎందుకు hoard చేయ వలసిన అవసరం ఉన్నది రైతాంగానికి? రైతుకు కూడా పెళ్లిళ్లు చేసుకోవలసిన

అవసరం ఉంటుంది. అలాగే తమ ముఖ్యావసరాలు తీర్చుకోవలసిన అవసరం ఉంటుంది. కనుక ఎప్పుడు కూడా రైతు hoard చేసుకోవలసిన అవసరం లేదు. రైతు ఎప్పుడు కూడా market కు వెళ్ళి ధరలను రాబట్టుకుని, రూపాయలు తీసుకొని ఏదో విధంగా ఖర్చుచేసుకోవలసిన అవసరం ఉంటుంది. కాబట్టి రైతుకు బాధాకరంగా లేకుండా ఉండాలంటె, levy పద్ధతి ఎక్కువ market పైన వేయాలి గాని రైతుపైన వేస్తే చాలా కష్టముగా ఉంటుంది. ఉదాహరణకు మా ఖమ్మం జిల్లా చూచుకొన్నప్పుడు, గత సంవత్సరం జొన్న పంటలు పూర్తిగా దెబ్బ తిని పోయినాయి ఈ సంవత్సరం కూడా జొన్న పంట పూర్తిగా దెబ్బతిని పోయింది. అయినప్పటికి కూడా levy అక్కడ విధించారు. తద్వారా ఏమి జరిగింది ! Rice సేవించే పద్ధతి ఈ రైతాంగం వద్దలేదు కాని జొన్నలు ఇవ్వలేక, పూర్తిగా rice లేక జొన్నలు కొనుక్కువచ్చి ఇవ్వవలసి యుంటుంది. కనుక రైతుకు సేవించే పద్ధతి లేకపోయినప్పటికీ, ఇది చాలా బాధాకరంగా ఉన్నది రైతుకు. ఇంతకు పూర్వము Budjet ప్రసంగంలో కూడా ఖమ్మం జిల్లాలో levy విధానం నుంచి exempt చేయవలసిందని కోరి ఉన్నది. కనుక ఈ levy విధానము market పైన ఉంటె బాగుంటుంది, కాని direct గా రైతులనుంచి సేకరిస్తే చాలా బాధ కరంగా ఉంటుందనే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇక ఇస్తున్నటువంటి ధరలు కూడా, మంచి ధరలు ఇవ్వాలని అంటున్నారు. అయినప్పటికి కూడా. నిజంగా, మా ఇల్లింద constituency లో నేను చూచినంత. వరకు రైతులు ఎంతో మంది complaints చేశారు. cuts చేస్తున్నారు. ఏ మాత్రం లోటుగా ఉన్నప్పటికీ, కూడా, అదే ధాన్యం మిల్లర్ దగ్గరకు వెళ్లితే, సరియైన ధరలు ఇస్తున్నారు ఏదైతె fixed rate ఉన్నదో అదే rate ఇస్తున్నారు గాని agents ఎవరైతె ఉన్నారో వారు cuts వేస్తున్నారు. తద్వారా రైతాంగానికి నిజమైన ధర రాకుండా తగ్గిపోతుంది. కొన్ని చోట్ల ఏమిటంటే, ఈ agents ఏమి చేస్తున్నారంటె, 2,3 రూ. లు కమీషన్ తీసుకొని అసలు లెవీ తీసుకోకుండా ఏదో తక్కువ varieties సేకరించి మిగతా market లో ఎక్కడో తీసుకొని, ఏదో విధంగా కలిపివేసి తమ లెక్క చూపించుకొంటున్నారు. ఈ విధంగా కూడా దుబారా జరుగుతుందని తమ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇక కొన్ని చోట్ల declarations ఇవ్వలేదని levy తీసుకొన్నప్పటికీ కూడా ధాన్యాన్ని cease చేస్తున్నారు. ఇది చాలా అక్రమంగా ఉన్నది. ఎక్కడైతే లెవీ ఇస్తున్నారో declaration ఒక వేళ ఇవ్వకపోయినప్పటికినీ, ధాన్యం cease చేయకుండా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక కొన్ని చోట్ల district officers ఏమి complaint చేస్తారంటె, మేము వేళ్లే వరకే shops లోకి అన్నీ సక్రమంగా ఉంటాయి. తక్కినప్పుడు చాలా దుబారాగా ఉంటాయి అంటూ ఉంటారు. ఎలా ఉంటాయో నాకు అర్థం కావడం లేదు. ఒక D. S. P district centre నుంచి వెళ్లినంత మాత్రం చేతనే మిగతా towns లో ఏ విధంగా ఒకే పర్యాయము తెలుస్తుందో నాకు అర్థం కాకుండా ఉన్నది. దీనికి test check చేయడం కొరకై ప్రత్యేకంగా surprise visits జరపాలి. ఎందుకంటె D. S. P. వెళ్లక పూర్వమే, ఏదోవిధంగా రహస్యంగా వాళ్లకు అక్కడనుంచి వార్తలు పోతూ ఉంటాయి. D.S.P పోయేసరికి

అక్కడ ధరలు సక్రమంగా maintain చేస్తున్నట్లు తెలుస్తుంది. కాబట్టి surprising visits జరపాలి. అప్పుడే సరియైన ధరలు ఉంటున్నాయా లేక దుబారా జరుగుతున్నాయా అని తెలుసుకోడానికి అవకాశం ఉంటుంది. ఈ రోజు పంచదార ధర చూచుకోండి. 40 per cent open market లో అని అంటున్నారు. ఈ 40 percent open market అనే పేరుతోటి black చేయండి విచ్చలవిడిగా అని వదలిపెడుతున్నట్లు కన్పడుతుంది. ఉంటే control పూర్తిగా ఉండాలి లేకపోతే పూర్తిగా control తీసివేయాలి. ఇక F.P.S ధరలు చూచుకోండి. రైతాంగం నుండి తక్కువ ధరలకు సేకరించి ఒక బస్తాకు సుమారు 10 రూపాయలు అదనంగా వారు అమ్ముతున్నారు. అధికధరలు ఉంటాయి market లో అంటున్నారు. ఈవేళ నిజంగా అధిక ధరలు maintain చేయడం ఈ F.P.S వారికి వస్తుందని వారి దృష్టికి తెస్తున్నాను. రైతాంగంనుంచి ఏ ధరకు తీసుకొంటున్నారో అదే ధరకు consumers కు Supply చేయాలిగాని ఒక quintal కు 20 రూ.ల లాభము తీసుకొని lorry కి 2 వేలు రూపాయలు లాభము తీసుకునే పక్షంలో ఇది చాలా దారుణంగా ఉంటుందనే విషయం ప్రభుత్వదృష్టికి తీసుకురావలసిన అవసరం ఉన్నది. కాని అదే రైతు ఇంకా ఎక్కువ ధరకు అమ్ముకొనే పక్షంలో అది తప్పుగా భావించి దానిని ఇంకొక విధంగా అంటున్నారు. F.P.S ప్రభుత్వమువారు పెట్టినటువంటి సంస్థ ఇది. F.P.S అలాంటి లాభాలు పూనుకొంటె నిజంగా ఏమిచెప్పాలో నాకు అర్థంకాకుండా ఉన్నది. దీని విషయంలో ప్రభుత్వము తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక famine areas కొన్ని ఉన్నాయి ప్రతిచోట. వాటికి ఎప్పటివరకైతే ఒక master plan అనేది తయారుచేయకుండా, అక్కడ ఉన్న అవసరాలను, లెక్కల ప్రకారంగా తీసుకోకుండా ఉండే పక్షములో మన రాష్ట్రంలో ఈ famine areas చాలా దెబ్బతినేటటువంటి అవకాశం ఉన్నది. కనుక ఈ విషయంలో ప్రభుత్వంవారు ఒక master plan తయారుచేయవలసిందని కోరుతున్నాను. ఈ రోజు ఎంతోమందికి ration cards ఇస్తున్నారు. కాని ఎవరైనా దురదృష్టవశాత్తు ఆ card పోగొట్టుకొంటె, ఇంకొక card వారు తెచ్చుకోవాలంటె నిజంగా వారు Deputy Collector దగ్గరకు వెళ్ళి వారు ఎన్నో బాధలు పడుతున్నారు. Simple గా ఒక statement తీసుకొని లేక ఒక affidavit తీసుకొని ఇచ్చేపద్ధతి ఉండాలిగాని వారిని నానాబాధలకు గురిచేసే పద్ధతి ఉండకూడదు. అది చాలా బాధాకరంగా ఉంటుంది. ఈ విషయంలో నాకు చాలా complaints వచ్చాయి. కాబట్టి ప్రభుత్వంవారు ఒక simple statement తీసుకొనో లేక affidavit తీసుకొనో card ఇచ్చే పద్ధతి పెట్టాలని కోరుతున్నాను. ఈ రోజు లెవీ అనే పద్ధతిద్వారా పూర్తిగా ధాన్యాన్ని తీసుకొంటున్నారు కాని, వారికి కావలసిన పంచదార అసలు ఏ మాత్రము వారికి దొరకకుండా ఉన్నది. మా వద్దేమో ధాన్యము తీసుకొంటున్నారు గాని మాకు పంచదార ఇవ్వడంలేదని రైతాంగమంతా complaint చేస్తున్నది, విమర్శిస్తున్నది. ఇది ఏ మాత్రం

సబబుగా లేదని ప్రభుత్వంవారి దృష్టికి తెస్తున్నాను. ఎంతోమంది గ్రామ పంచాయితీలకు కోటాలు ఇస్తూనే ఉన్నారు. అయినప్పటికీ రైతాంగానికి కావలసిన పంచదార ఎందుకు దొరకకుండా ఉన్నది? ఈ విషయంలో ఏ మాత్రము జాగ్రత్త తీసుకొన్నా, దొరికే అవకాశం ఉన్నది. కాబట్టి ప్రభుత్వము ఈ విషయంలో తగుచర్యలు తీసుకోవాలి. ఈవేళ హాల్లర్సుపైన లెవీ వేశారు. ఇది ఎంతోమంది విమర్శిస్తున్నారు. కనుక ఈ లెవీని హాల్లర్సు పైన తీసివేయాలని కోరుతున్నాను. ఈ వేళ Defence of India Rules క్రింద, ఈ ధరలు maintain చేయడానికి. Exhibition of price list పెట్టమని అంటున్నారు. నేను ఎన్నో కేసులు దీనిక్రింద conduct చేశాను; ఎంతోమందిని aquit కూడా చేశాను. ఒక పైసాకూడా అదనంగా అమ్మకపత్రములో దానిని ఒక కేసుచేసి Defence of India Rules క్రింద book చేస్తున్నారు. ఎంతోమంది complain చేస్తున్నారు. లారీలమీద పోయేవి పట్టకోకుండా ఏదో ఒక పైసాను దృష్టిలోపెట్టుకొని ఇటువంటి కేసులు book చేస్తున్నారని; వీరిని నానాబాధలు పెడుతున్నారని. వర్తకులు ఎంతో మంది చాలా బాధలకు గురి అవుతున్నారు. ఇలాంటివి సక్రమంగా దృష్టిలో పెట్టుకొని ఏవైతే ప్రజలకు కావలసియున్నదో అవి చేయవలెనుగాని simple matters ను దృష్టిలోకి తీసుకోకుండా ఉండవలసినదిగా కోరుతున్నాను. సూపర్ బజార్ ఖమ్మంలో పెట్టారు. కాని కన్సుమర్సు వస్తువులు యింతవరకు సప్లయి చేయలేదు. కన్సుమర్సుకు కావలసిన వస్తువులు తక్షణమే ఖమ్మంలో ఇవ్వాలని కోరుతున్నాను. ఇల్లెందు టౌన్‌లోకూడ సూపర్ బజార్ పెట్టాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, దేశంలో నిజంగా ఆహార సమస్య ఉన్నదా, లేక ప్రభుత్వంలోకి వచ్చిన పెద్దలు అప్పుడప్పుడు సృష్టిస్తున్నారా అనేది ముందు తెలుసుకోవాలి. ఆహారోత్పత్తి గురించి యీ సంవత్సరం 'The crop this year has been fortunately better all over the country except in such bad pockets here and there'– అని చెప్పారు. ఆంధ్రలో రెండు మూడు జిల్లాలలో మాత్రం తప్ప తక్కినదంతా బాగున్నదన్నమాట ! ప్రొడక్షన్—ఆంధ్రలో అనుకుంటాను–64–65 లో 77.04 మిలియన్ టన్నులు ఉత్పత్తి అయినదన్నారు. క్రిందటి సంవత్సరం 60 మిలియన్ టన్ను, తరువాత 62 మిలియన్ టన్ను అన్నారు; 67–68 లో ఎంతో చెప్పలేదు.

శ్రీ వి. బి. రాజు :—ఇంకా forecast correct గా రాలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Forecast correct గా రాకుండానే పంట బాగా పండిందని అనుకొంటున్నారు డిపార్టుమెంటు. ఈ సంవత్సరం వ్యాపారస్థుల, మిల్ ఓనర్ల ప్రెషర్ ఎక్కువైనది. అది రెసిస్ట్ చేసే స్థితిలో లేక, పంట యీ సంవత్సరం బాగా ఎక్కువైనదని చెప్పి కంట్రోల్సు తీసేస్తున్నామన్నారు. ఇది వారిని డిసీవ్ చేస్తున్నారో మమ్ములను చేస్తున్నారో తెలియుట

లేదు. హైదరాబాదు, సికింద్రాబాద్, వైజాగ్‌లలో రేషనింగ్ ఎత్తివేస్తామంటున్నారు. రాష్ట్రంలో ఆహార సమస్య ప్రభుత్వం తీసుకోనడం మంచిది కాదని, యీ సిద్ధాంతం పనికిరాదని స్వతంత్ర పార్టీ చెప్పవచ్చును. మేము చెప్పేది అదికాదు. అది అసలు జరపకపోతే యిబ్బంది పడతారంటున్నాము. కాని స్వతంత్ర పార్టీ చెప్పినదే యధార్థం అయింది. ప్రభుత్వ విధానం, పాలసీ, ఒకటి, అమలు జరిపేది ఒకటి. ప్రతి స్థాయిలో వ్యాపారస్థులను, మిల్ ఓనర్సును పెద్ద రైతాంగాన్ని ప్రొటెక్ట్‌చేసే వ్యవహారం చేస్తూ, ప్రజలను సంతృప్తి పరచేందుకు మాటలు మాత్రమే చెప్పుట జరిగిన ఫలితంగా గ్రామ సీమలలో బియ్యంలేని దుస్థితి ఏర్పడింది. నేను స్వతంత్ర పార్టీ పాలసీ మంచిది అనడం లేదు. మీరు మాకు చెబుతున్నారు, చేతలు వారికి చేస్తున్నారు.

శ్రీ వి. బి. రాజు :—కాంగ్రెసును, స్వతంత్ర పార్టీని ఒకేసారి, ఒకే దెబ్బలో తిట్టుతున్నారా ? విడివిడిగా తిట్టితే బాగుంటుంది.

శ్రీ జి. బుచ్చి అప్పారావు: —గోపాలకృష్ణాయ్యగారి పాలసీ తెలియనివ్వండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఆఁ, ఒక్క చిన్నదానిలో ఎంత రాజీ పడినారో చూసినారా ? స్వతంత్రపార్టీ, కాంగ్రెసున్నూ ! ఇప్పుడు (కాంగ్రెసు) పాలసీ అర్థం అయిందిగాని, మా పాలసీ అర్థం కాలేదు వారికి, నేను కోరేది ధనికుడు, దరిద్రుడు అనే సమస్య లేకుండా అందరికీ ధాన్యం అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. అది చేతకాకపోతే తొలగండి కాంగ్రెసుపార్టీ కానివ్వండి, స్వతంత్రపార్టీ కానివ్వండి. ఇప్పుడు గ్రామసీమల్లో బియ్యంలేవు. ఎవరు అమ్ముతున్నారు. అక్కడ? ఎవరో సైకిల్సుమీద తెచ్చి ఎంత ధరకు అమ్మితే అంతధరకు తీసుకోవాలి. దానివల్ల బ్రతుకుతున్నారు గాని ప్రభుత్వ విధానంవల్ల కాదు. ముఖ్యంగా అంకెలవైరుధ్యం చూచినప్పుడు కొద్ది తేడా వచ్చింది గనుగ పంట పుష్కలంగా ఉందన్నారు. అదే పంచదార అంకెలలో చాల తేడా వచ్చిందని ప్రమాదం అన్నారు Statistics అంటే lies అని చెప్పాలి. పంచదార డీ కంట్రోల్ విషయం ఆలోచించారా? గవర్నమెంటు ప్రొటెస్టు చేసిందా? పంచదార ఎవరికి యిస్తున్నారు? గుంటూరులో వచ్చిన పంచదార గాని, సత్తెనపల్లికి వచ్చిన పంచదారగాని ఎవరి చేతుల్లో ఉన్నది ? అధికారులు చీట్లు యిస్తున్నారు. కాని వర్తకుడు యీ చీట్లకు ఎవరు యిస్తారని, పొమ్మంటున్నాడు. ప్రజలు బాధపడుతున్నారు. ఏదైనా అల్లరి జరిగితే anti-social elements అంటారు. ఇండియాలో, ప్రభుత్వం చేసే కాంగ్రెసు పెత్తందార్లకన్న, ప్రజలలో అల్లరి లేవదీసే unsocial element యింకొకటి లేదు. Grain procurement orders యివ్వరు. రైతులవద్ద కొనమంటే కొనరు. వీరు విధిలేక అమ్ముకుంటే, తరువాత వచ్చియిస్తావా, యివ్వవా అంటారు. అధికార్లకు ఊళ్ళో సమస్యలు పట్టవు. మా ధాన్యం సంగతి ఏమిటని కలెక్టరుకు చెప్పాము; D. S. O. కు, తాసిల్దారుకు చెప్పాము. వారు మాకు బాధ్యత లేదు అంటారు. మీరేమో ధర నిర్ణయించాం అంటారు. ఆ ధరకు మించి

అమ్మితే నేరం అంటారు; అంతకు తక్కువ అమ్మకూడదంటారు. అది ఎవరు చెప్పమన్నారు. మిమ్ములను? మీకు minimum, maximum price లేదు. కన్సుమర్సుకు Maximum prices నిర్ణయించారా లేదు. Producer కు minimum price నిర్ణయించామంటారు. అయితే minimum price కు వత్తిడి చేసి తీసుకొంటారా; లేదు ఇక ఎవరికి ఇది? స్వతంత్రం వచ్చిన తరువాత కూడ పరదేశాల నుంచి ధాన్యం తెపిస్తున్నామంటారు. ఇది ఏమి దురదృష్టం మీ అక్కౌంట్సు ఏమి చూస్తున్నారు? ఏ గోడాన్సులో చూచినా బియ్యం మాకలు చెడిపోతుంటే పలకరించే దిక్కేలేదు. ఆఫీసరు కడకుపోయి యీ ఊరికి యివ్వమంటే ఆ ఊరికి యిస్తాడు. మిల్లు యజమానులు అమ్మితే మాట్లాడరు మీరు. తెల్లవార్లు మిల్లునడుపుతూ ఉంటాడు, మీటర్ కనెక్షను తీసేస్తూంటే పట్టుకోరు. ఇది మీ లెక్కలలోకిరావు గనుక రాష్ట్రంలో బియ్యంలేవు అంటారు. కాని యితర రాష్ట్రాలకు బియ్యం పంపిస్తున్నారు. వారికి యివ్వవద్దని కాదు. But charity must begin at home. మన ప్రజలగతి ఏమిటో ముందు ఆలోచించాలి. ఇక బజారులోకి ధాన్యం ఇచ్చేసైములో వ్యాపారం కొరకు జనం హోర్డింగ్ చేద్దామని మార్కెటులోకి ఎప్పుడు వస్తారో అప్పుడు డీ కంట్రోలు చేశామంటారు. ధరలు పెరుగుతున్నప్పుడు ఆఖరు రోజుల్లో కంట్రోలు చేశామని బ్లాక్ మార్కెటుకు పోయే ట్లు చేస్తున్నారు. బసవరాజుగారు చెప్పవచ్చును. సోషలిజం కావాలని. మీ మనస్సులోని సోషలిజం మాకు ఉపన్యాసం యివ్వడానికిన్నీ మీ కార్యాచరణ యింకొకరికిన్నీ ఉపయోగపడుతున్నది. మీ ఉపన్యాసం మాకు, ఆచరణ ఊళ్ళో పెద్ద రైతాంగనికి ఉపయోగపడుతోంది. సిద్ధాంతం స్వతంత్రపార్టీ వారికి, ఉపన్యాసం మాకు ఆచరణ ఊళ్లో పెద్ద రైతాంగానికి, మిల్లు యజమానులకు మీరు వుపయోగపడుతున్నారు. మీ సిస్టమ్ అటువంటిది. కాంగ్రెస్ పుట్టినప్పటినుండి వచ్చిన పద్ధతి మార్చుకొని 20 సంవత్సరాల స్వాతంత్రం తర్వాత ఇవాళ అలో లక్ష్మణా అని భారతదేశంలో ప్రజలు ఏడవాల్సివస్తుంటే మీరు ఏమి జవాబు చెబుతారు? జనం ఎక్కువమంది పుట్టారని చెబుతారు. జనం పుట్టటం మీకు కష్టమా? మీకు కావలసింది—జనం చచ్చిపోతే, షావుకార్లు లాభాలు పంచుకొంటూంటే, శవాలను మీరు ఎక్స్‌పోర్టు చేసి పరాయి దేశాలకు పంపిస్తే అపుడు ఫారెన్ ఎక్స్‌చేంజ్ వస్తే దానితో మీరు సరిదిద్దుకోటానికి ప్రయత్నిస్తున్నారు.

(శ్రీ) వి. బి. రాజు :— అది ఎక్కడన్నా, మా పాలసీలో, మా తీర్మానంలో ఉన్నదా? ఎక్కడనుండి చెబుతున్నారు?

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—మీ తీర్మానాలు చూస్తే — చల్లగా తియ్యగా ఉంటాయి. ఆచరణ చూస్తే వేడిగా విషంగా వుంటాయి. మీరు ఏ ఊరికైనా పోయి, ఏ తహశీల్ దార్ నైనా ధాన్యం యీ ఊళ్లోకి అందించని చెప్పమనండి. తహశీల్ దార్ నన్నేమి చేయమంటారు అని అంటారు. మీరు రూల్సు పెద్ద పుస్తకాలుగా వేస్తారు. అవి మాకు రావు. మేము మీకు పంపించాముకదా అంటున్నారు. మేము అడిగితే ఆరునెలలకు వచ్చింది. 6 నెలల క్రిందటి

STATEMENT SHOWING DIVISIONWISE RETRENCHMENT OF WORKCHARGED ESTABLISHMENT AS ON 1-11-1967 IN NAGARJUNASAGAR DAM UNIT.

| Sl. No. | Name of the Office | Workcharged Establishment | | | N. M. R. Workers | Remarks |
|---|---|---|---|---|---|---|
| | | Highly skilled. | Skilled | Unskilled | | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1. | *Superintending Engineer, Inspection & Control Circle.* | | | | | |
| | Buildings & Roads Division. | | 230 | 116 | 128 | |
| | Inspection & Control Division. | | 84 | 83 | 95 | |
| | Special Division | 2 | 26 | 9 | — | |
| | Superintendent, Kamala Nehru Hospital | — | 1 | 12 | — | |
| | Health Office, | — | 2 | 125 | — | |
| | Public Relations Officer's Office. | — | 5 | 66 | — | |
| 2. | *Superintending Engineer, Construction Circle.* | | | | | |
| | Dam Division No. I. | 2 | 81 | 119 | 391 | |
| | Dam Division No. II. | 2 | 46 | 193 | 178 | |
| | Dam Division No. III. | — | 215 | 375 | 1362 | |
| | Dam Division No. IV. | 11 | 17 | 57 | 349 | |
| | Electrical Division. | — | 108 | 32 | 27 | |
| 3. | *Superintending Engineer, Mechanical Circle.* | | | | | |
| | Mechanical Division No. I | — | 210 | 321 | 250 | |
| | Mechanical Division No. II | — | 784 | 305 | 246 | |
| | Mechanical Division No. III | — | 8 | 9 | 649 | |
| | Stores Division | — | 85 | 58 | 101 | |
| | Total | 17 | 1902 | 1880 | 3992 | |

Grand Total of Workcharged Establishment 3,799 (Col. 3+4+5)

కాగితాలు వచ్చినవి. గెజిట్ టైమ్‌లో రాదు. ఎప్పుడు వస్తాయో తెలియదు. కాని ఆచరణలో అమలుజరిగిపోయింది, యీ ఆర్డర్ వచ్చింది అంటారు. మాకు ఇంకా తెలియలేదు అంటే—మీకు తెలియకపోతే మేము చెప్పింది వినమని ఆఫీసర్ అంటారు. చక్ పోస్టులు పెంచారు. ఇవి ఎందుకు ఉపయోగపడుతున్నాయి. ఆ చక్‌పోస్ట్‌వాళ్ళకు చక్ చేసుకొనటానికి ఉపయోగపడుతున్నదిగాని ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు పోకుండా అరికట్టటానికి ఉపయోగంపడటంలేదు. చక్‌పోస్టులలో ఉన్న ఆఫీసర్స్ జమిందార్లు అయిపోతున్నారు చకింగ్ ఆఫీసర్ ఒక ఎంపైర్ క్రియేట్ చేసుకొన్నాడు. ధాన్యం ప్రొక్యూర్ చేసే ఆఫీసర్ తానొక ఎంపైర్ క్రియేట్ చేసుకొన్నాడు. మిల్స్‌కు లైసన్సు ఇచ్చే ఆఫీసర్స్‌కు, ఆ పెద్ద మనుష్యులకు మీరు ఒక ఎంపైర్ క్రియేట్ చేశారు. ఇంతమంది యీ ఎంపైర్‌లో ఉంటే—యీ జనం ఏమి బ్రతుకుతారు అని అడుగుతున్నాను. మాకు బాధ్యత లేదు అంటారా, వదలిపెట్టండి. ఎవడి ఖోభ వాడు పడతాడు. బాధ్యత ఉంటే అందరికి సక్రమంగా అందించాలి.

శ్రీ వి. బి. రాజు :— అసలు యీ రిస్ట్రిక్షన్స్ ఉంచమంటారా ? తీసివేయమంటారా ? కొద్దిగా ఉంచి కొద్దిగా తీసివేయమంటారా ? ఏమి చేయమంటారు?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మీరు మమ్మల్ని ఆ మాట అడుగుతున్నారు. మేము ఉంచమంటే—జనం బాబూ, ఇది వద్దురా అనేంతవరకు మీ ఆఫీసర్స్ చేస్తున్నారు. ముందు మీ ఆఫీసర్స్‌ను మీరు కంట్రోలు చేయండి. నా ఉద్దేశ్యంలో కంట్రోలు విధానం కావలసిందే. కాని, మీరు ఎవరికి కంట్రోలు పెడుతున్నారు ? అన్‌సోషల్ ఎలిమెంట్స్‌కు కంట్రోలు లేదు. సోషల్ ఎలిమెంట్‌గా ఉండి ఎవరైనా బియ్యం తెచ్చుకొంటే—అది తప్పు అవుతుంది. వారికి మీరు బియ్యం ఇవ్వరు. వారిని కొనుక్కోనివ్వరు. మీ ఆఫీసర్స్ సరిగా అమలు జరపకపోవటంవల్ల పరిస్థితి అధ్వాన్నం అవుతున్నది. పంచదార ఎందుకు డికంట్రోలు చేశారు ? ఉత్తరాదిలో ఉన్న సుగర్ ఫ్యాక్టరీలవారు తాము రహస్యంగా సుగర్ అమ్ముకోటానికి వీలులేకుండా వున్నదనే అభిప్రాయంతో కేంద్ర ప్రభుత్వంతో లాలోచీ అయి ధరలు పెంచారు. దానిని మీరు ప్రతిఘటించగలిగారా ? నిజామాబాద్ సుగర్ తీసుకుపోయి గుంటూరులో ఇస్తారు. కొవ్వూరు పంచదార తీసుకుపోయి చిత్తూరు జిల్లాలో ఇస్తారు. దానివల్ల పెరుగుతున్న ధరలు మీరు అనుభవించండి అంటారు. మాకు ఎడ్మినిస్ట్రేషన్ జరుగుతున్నది. నేను ఇందాక ఒక కొశ్చన్ అడిగాను. కో—ఆపరేటివ్స్‌కు మీరు మైజ్ ఇచ్చారా అని అడిగితే ఇచ్చాము అన్నారు. వారు కొనేది 60 రు.లకు. అమ్మేది 135 రు.లకు. సెంట్ పర్సెంట్ లాభం కోసం దీనిని ఎందుకు క్రియేట్ చేయవలసివచ్చింది? ఇది కోపరేషనా ? మేము వ్యక్తులకు ఇవ్వలేము అంటారు. యీ కోపరేషన్ ఎవరికి కావాలి ? సెంట్ పర్సెంట్ లాభం తీసుకొని కన్‌జూమర్స్‌నెత్తిన భారం వేసే టటువంటిది కోపరేషనా ? లేక, వ్యాపారస్థులు పెట్టుబడిదారులు ఇద్దరు కలిసి ప్రజలను కోసిపారేసేదా ? ఎవరి దయకో ప్రజలను వదలిపెట్టకుండా కంట్రోల్డ్ కమోడిటీస్ అందరికి అందేటట్లుచేసి, ఎవరైనా తప్పుచేస్తే కఠినంగా శిక్షించండి.

ఫుడ్ పాలసీ మీరు ఫెయిల్ అయినారు. దేశం మొత్తాన్ని అధ్వాన్న స్థితిలోకి తెచ్చి జనరేషన్స్‌వరకు తలకాయ ఎత్తటానికి వీలులేకుండా చేశారు.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య :— అధ్యక్షా, గౌ. వి.బి. రాజు గారు ప్రవేశ పెట్టిన యీ ఆహారశాఖ డిమాండును బలపరుస్తున్నాను. ప్రభుత్వం వారు యీ ఫుడ్ కార్పొరేషన్ అని ఒకటి పెట్టారు. ఫుడ్ కార్పొరేషన్ నుండి ప్రజలకుగాని, వ్యాపారస్థులకుగాని ఎలాంటి లాభం లేదని నేను అనుకొంటున్నాను. ఫుడ్ కార్పొరేషన్‌వల్ల కె. జి కి 12 పైసలు ధర హెచ్చుతున్నది. ఈ ధర ఎక్కువ అవటంవల్ల పేదప్రజానీకానికి బియ్యం కొనటానికి తినటానికి చాలా ఇబ్బందిగా ఉంది అనంతపురం జిల్లా పూర్తిగా కరువు ప్రాంతంగా ప్రకటించారు. అక్కడపంటలు లేవని మంత్రి గారికి కూడ తెలుసు; ప్రభుత్వానికి తెలుసు. ఏవో కొన్ని గ్రామాలలో కొంత పండింది గాని, చాలా గ్రామాలలో పంట పండలేదని అందరికి తెలుసు. కాని అక్కడ లెవీ ప్రభుత్వం వారు విధించారు. పంట లేనప్పుడు రైతులు లెవీ ఏవిధంగా చెల్లించగలుగుతారు అనేది ఒక సమస్య. కరణం పది ఎకరాలు సాగుచేసినట్లు వ్రాస్తారు. కాని 4 ఎకరాలలో పంట పండతుంది. 6 ఎకరాలలో పంట పండదు. కాని రెవిన్యూ ఇన్స్‌పెక్టర్, తహశీల్దార్, కలెక్టర్ వచ్చి మొత్తం పది ఎకరాలకు 20 మూటలు ఇవ్వమంటారు. రైతు ఎట్లా ఇవ్వగలుగుతాడు ? అసలు పంటలు పండినచోట్ల వసూలు చేయటంలేదు. పంటలు పండనిచోట్ల దౌర్జన్యంగా వసూలు చేయటానికి ఉత్తరువు ఇచ్చారు. తరిమెల గ్రామంలో ఒక్కొక్కరికి రెండు వేల మూటలు పండినవి. కాని అక్కడ కలెక్టర్ గారు ఎంత వసూలు చేశారు ? కలెక్టర్ పేదప్రజానీకం దగ్గరనుండి నాలుగైదు ఎకరాలు సాగుచేసుకొన్నటువంటి వాళ్ళదగ్గర నుండి దౌర్జన్యంగా వసూలు చేశారు గాని ఒక్కొక్కరికి రెండువేల మూటలు వెయ్యి మూటలు పండినవారి దగ్గరనుండి ఎంత వసూలు చేశారు ? వాళ్ళదగ్గరనుండి వసూలు చేయలేక పోయారు. కలెక్టర్ అక్కడ ఉన్న ఒక వర్గానికి సంబంధించినవాడు. చైర్మన్ కూర్చోమంటే కూర్చుంటాడు. అటువంటి పరిస్థితిలో కలెక్టర్ ఉన్నాడు. పంట పండినచోట్ల వసూలుచేయక, పంట పండని చోట్ల వసూలు చేస్తున్నారు. ఇది సరి కాదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను, పంట పండించేదానికి రైతు అర్హుడు. తినేదానికి అర్హుడు కాలేకపోతున్నాడు. పల్లెలలో ఫెయిర్ ప్రెయిస్ షాప్స్ పెట్టారు. అక్కడ ఎర్రజొన్నలు ఇస్తున్నారు. అవి తప్ప ఇంకేమీ ఇవ్వటంలేదు. అక్కడ గోధుమలు, బియ్యం, చక్కెర ఇవ్వకపోతే—ఆ పల్లెటూళ్ళలో ఉన్న వారు మనుష్యులుకారా ? వారు కూడ మన మాదిరే జీవిస్తున్నారు. పల్లెలలో బియ్యం గోధుమ ఇవ్వమని చెప్పినా, కలెక్టర్ దానిని చెవిలో వేసుకోవటంలేదు. బియ్యం పట్టణాలలో ఉన్నవారే తినటానికి అర్హులుగాని పల్లెటూళ్ళలో ఉన్న వారు అర్హులు కారా ? ఇది ఏమి అన్యాయము ? మంత్రిగారు ఇది దృష్టిలో పెట్టుకొని పల్లెటూళ్లలోకూడ బియ్యంగోధుమ చెక్కెర ఇవ్వాలని కోరుతున్నాను. అక్కడి కలెక్టరుగారు జిల్లాపరిషత్‌చైర్మన్ చేతిలో వున్నప్పుడు మేము ఏమి

చెప్పినా, ఏమి మొరపెట్టుకొన్నా మాకు ఏమీ జరగటంలేదు. మీరు అటువంటి అధికారులను వేశారు. మీరు పరిశీలించి ఆ అధికారిని మారిస్తే, ప్రజల సౌకర్యార్థం మేము పోరాడే దానికి ఏదన్నా వీలు ఉంటుంది. అటువంటి పరిస్థితులలో ఏమి చేయడానికి లేదు. 10వ తేదీన సినిమా actors తో అనంతపురంలో drama వేశారు. కలెక్టరు గారు దీనికి అధికారిగా ఉండి తన యొక్క అధికారం అంతా వినియోగించుకొని దాదాపు 2,3 లక్షల రూపాయలు వసూలు చేశారు అంటున్నారు. ఎందుకంటే—నెహ్రూ బాల భవన్ కట. తినే దానికి గింజలు లేవు. Electricity కి డబ్బు లేదు ఇన్ని విధాల అవస్థ పడుతూ ఉంటే నెహ్రూ బాలభవన్ కు రైతుల దగ్గర, షావుకారుల దగ్గర, బీద ప్రజానీకం దగ్గర, వ్యాపారస్థుల దగ్గర, నీవు యిస్తావా, లేదా, ఇవ్వకపోతే నీ లెక్కలు తియ్యి అని యిటువంటి పరిస్థితులలో వసూలు చేస్తే యిదేమి న్యాయము ? దీనికి ఏమైనా న్యాయమనేది ఉన్నదా ? 16 కోట్ల రూపాయల స్కీము పెట్టాము యిప్పుడు. ఎందుకు? వెనుకబడిన ప్రాంతాలకన్నిటికీ ఏదో ఒక స్కీము పెట్టాలనే పాలసీ పెట్టాము. ఆ Policy క్రింద 19వ తేదీ ఢిల్లీ నుంచి ఒక వర్గం వస్తూ వున్నది. ఇటువంటి పరిస్థితులలో ఒక drama కు యింత collction చేశారు, యిక్కడ famine ఉన్నదా అంటే మేము ఏమి జవాబు యివ్వగలుగుతాము అసెంబ్లీ లో? నాగేశ్వర రావు గారు public గా drama లో యిక్కడ famine వున్నదా లేదా అనిపిస్తున్నదని అన్నారు. ఇటువంటి అరాచకాలన్నీ చేస్తూ ఉంటే యిదేమి న్యాయము ? వసూలు చేసిన డబ్బును electricity board కు అప్పు యిస్తే కొన్ని schemes solve అవుతాయి. కొన్ని గ్రామాలకు electricity వస్తుంది. రైతులు బ్రతికేదానికి అవకాశాలు ఉంటాయి. ఇటువంటి అనవసర పరిస్థితులన్నీ ఏర్పరచి యిట్లా దౌర్జన్యాలు చేస్తూ వుంటే దీనిని ఎంతవరకు శాసనసభ్యులము సహించగలము ? హైదరాబాదు, సికింద్రాబాదులో ration తీసి వేస్తాము అని మంత్రి గారు చెప్పారు. సంతోషమే. Ration తీసివేస్తే ఎవరికి మేలు అనే సమస్యా ఒకటి మనం ముఖ్యంగా ఆలోచించాలి, రిక్షా లాగుతాడు, ప్రొద్దుట నుంచి సాయంత్రం వరకు కష్టపడతాడు, రెండు రూపాయలు కూలి తెచ్చుకుంటాడు. Market కు పోతే రు. 1¼, రు. 1½ K.G. అంటారు. control లేకపోతే ధర పెరిగిపోతుంది గాని తగ్గేదానికి అవకాశంలేదు. వాళ్ళు ఏవిధంగా బ్రతకాలి ?

శ్రీ వి. బి. రాజు:—200 రూపాయల లోపల ఆదాయం ఉన్న కుటుంబానికి అందరికీ యింతవరకు ఏ ration వస్తున్నదో అదే ration. దొంగ కార్డులలో ఒక కార్డు తగ్గుతుంది.

శ్రీ కె. సి. శ్రీరంగయ్య:— ఇటువంటి క్షామ పరిస్థితులలో మా జిల్లాకు యింకా ఎక్కువ food grains supply చేయాలని, కలెక్టరు గారి విషయంలో తగు చర్య తీసుకోకపోతే మేము శాసనసభ్యులుగా ఉండడం కూడ చాలకష్టంగా ఉంటున్నది. ప్రతి విషయంలో కూడ మాకు ఏ విధంగాను సహకరించడంలేదు. నాగసముద్రం ఫిర్కా ఉన్నది. తినే దానికి గింజలు లేవు. Electricity లేదు.

కాలువలు లేవు ఏమీలేవు. ఒకతూరి వచ్చి శాసనసభ్యులను వెంటపెట్టుకొనిపోయి పరిస్థితులు ఎట్లాఉన్నాయి, వీళ్ళకు ఆహారంఉన్నదా, యిక్కడ fair price shops ఉన్నాయా, మంచి చెడు చూడలేదు. ఎన్నితూరులో మేము వ్రాసుకొన్నాము. కనీసం ఆ వ్రాసుకొన్నదానికి బదులులేదు. చూడడం కూడ లేదు. ఇట్లా జరుగుతున్నది. మేము పల్లెలలో బీద ప్రజానీకానికి ఏమి సమాధానం చెప్పాలో అర్థం కాకుండా ఉన్నది. దయచేసి దీనిపైన ప్రభుత్వం వారు తగిన చర్య తీసుకోవాలని మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ జి బి. అప్పారావు:—అధ్యక్షా, ఆహారసమస్య ప్రజానీకానికి చాలా ప్రధానం. ప్రాణాధారము కూడ. ఇట్లాంటి సమస్య పట్ల—ప్రభుత్వం బాధ్యతా రహితంగా స్వార్థపూరితంగా వ్యవహరిస్తున్నారు అంటే చాల బాధ పడవలసిన పరిస్థితి. అంతేకాకుండా ఆహార సరఫరా విధానంలో ప్రభుత్వం తాలూకు వైఖరి చూస్తూ ఉంటే సువర్ణ రేఖ మామిడి పండు లాగా కనబడుతున్నది. సువర్ణ రేఖ మామిడిపండు చాల అందంగా ఆకర్షణీయంగా పరిమళవంతంగా స్నిగ్ధంగా, మాధుర్యంగా ఉంటుంది. కాని దురదృష్టవశాత్తు యివ్వాళ ప్రభుత్వం మనకు చూపించిన సువర్ణరేఖ మామిడిపండు రంగువేసిన కఱ్ఱ మామిడిపండు. అసలు మామిడిపండు కాదు. అసలు మామిడిపండు అనుకొని భ్రమపడి ఆశించివెళ్ళామా కఱ్ఱ మాత్రం ఉంటుంది. అందులో వాసన ఉండదు. మాధుర్యం ఉండదు. రసం ఉండదు. ఇవ్వాళ ఆహార సమస్య పరిష్కార విధానంలో ప్రభుత్వం అవలంభిస్తున్న తీరుతెన్నులు ఈ రకంగా ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశం అన్నపూర్ణ అనే ప్రఖ్యాతి ప్రతీతి యావద్భారతదేశంలో ఉన్నది. అన్నపూర్ణగా పరిగణింపబడుతున్న ఆంధ్రదేశం ఆకలి మంటలలో అలమటిస్తున్నది. అంటే—మనం బాధపడాలో లేక ప్రభుత్వ విధానానికి దుఃఖించాలో తెలియదు. అన్నాన్ని తీసుకుపోయి ఆంధ్రేతరులకు పెడుతున్నారు మన ప్రభుత్వం. పూర్ణాన్ని మాత్రం ఆంధ్ర ప్రజానీకానికి వదలిపెట్టారు అన్నపూర్ణ అనే విషయాన్ని ఈ రకంగా మనఆంధ్రప్రభుత్వం పరిష్కారం చేసినది. ఇవ్వాళ ఆంధ్రులకు అన్నానికి కరువు వస్తున్నది అంటే—ముఖ్యంగా ప్రభుత్వం అవలంభించిన తప్పుడు విధానాలు అని చెప్పకోక తప్పదు, Synthetic పద్ధతిలో ప్రభుత్వం ఈ అన్నాన్ని సరఫరా చేస్తున్నది. శ్రీకాకుళంలో బియ్యాన్ని తీసుకుపోయి చిత్తూరుకు యిస్తున్నారు, హైదరాబాద్‌లో బియ్యాన్ని తీసుకువచ్చి విశాఖపట్టణానికి యిస్తున్నారు, ఈ రకమైన పద్ధతిని ప్రభుత్వం అవలంభిస్తున్నారు. చాల వరకు controls పద్ధతి అంటూ ప్రవేశపెట్టారు. Controls పద్ధతివల్ల సుఖపడేది, లాభించేది, అవకాశాన్ని పొందేది ఎవరైనా ఉన్నారు అంటే—వారికి, వారిని జేరిన వారికి తప్పించి ప్రజానీకానికి మాత్రం ఎక్కడైనా కాస్త సౌలభ్యంగాని, సుఖంగాని ఉన్నది అంటే చాల పొరపాటు. ఈ controls వల్ల ఒక్కటి మాత్రం సత్యం. Controls ఉంచినందువల్ల ప్రజలకు తిండి దొరకదు. ప్రభుత్వానికి మేత దొరకదు. ఇది ఒక్కటి మాత్రం వాస్తవమైన విషయంగా మనం అనుభవంలో తెలుసుకుంటున్నాము. ముఖ్యంగా ఒకటి, రెండు విషయాలు మీ దృక్పథంలోకి తీసుకురావాలి. దీని ద్వారా smuggling

ఎక్కువగా పెరిగిపోతున్నది. Smuggling ఎక్కువగా పెరుగుతుంది అంటే — నదీ ప్రవాహం వరద వచ్చినప్పుడు హద్దులను ఏరకంగా దాటిపోతుందో అదే రకంగా ప్రభుత్వం controls విధించే లాగా ఉంటే smuggling ఎక్కువగా పెరిగిపోతుంది. ఈ వేళ మన ఆంధ్ర దేశంలో ప్రభుత్వ అజమాయిషి క్రింద నడుపుతున్న వ్యవహారాలలో smuggling లేకుండా ఉన్న వ్యవహారం ఒక్కటి ప్రభుత్వం చూపగలదా అని నేను అడుగుతున్నాను. Prohibition పెట్టారు. Smuggling లేదా? Controls యివాళ ఆహార సమస్యలో పెట్టారు. దీనిలో smuggling విపరీతంగా జరుగుతూ యున్నది. దీనిని బట్టి చూస్తే smuggling కు ఎక్కడైతే రక్షణ ఉంటుందో అక్కడ మాత్రమే smuggling బాగా విజృంభిస్తున్నది. మన ప్రభుత్వం దీనికి రక్షణ నిస్తున్నది. నడిసముద్రంలో రంధ్రం పడిన నావ గతి ఏమి అవుతుందో smuggling తో వ్యవహరిస్తున్న ప్రభుత్వం గతి కూడ అదే అవుతుంది. అందుచేత ఒకప్పుడు అనిపిస్తూ ఉంటుంది. మనది కాంగ్రెసు ప్రభుత్వం అనిపించుకొనే దానికంటె smuggling Government అనుకొంటే బాగుందేమోనని. ఒక్కొక్కమారు బాధ పడవలసి వస్తుంది. దీని మూలంగా యివ్వాళ దేశంలో జరుగుతున్నటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఏమంటే— టన్నుల కొలది చెరకును పండిస్తున్న రైతుకు ఒక spoon పంచదార దొరకడం చాలకష్టం అవుతున్నది. గాదెలనిండా ధాన్యం పండించిన రైతుకు బియ్యానికి కొరత వస్తున్నది. ఇవి ప్రభుత్వం తాలూకు తప్పుడు విధానాలు అని మరొకసారి మీద్వారా వారిదృష్టిలోకి తీసుకువస్తున్నాను. Controls వల్ల లాభంపొందేది ఎవరో మొదటేచెప్పాను. ఒకవిషయాన్ని మీకు చెబితే ఆశ్చర్యపోతారు. మంత్రులయొక్క పర్యటన కార్యక్రమాలలో మంత్రి గారికి ఒక cup tea యివ్వాలంటే కావలసిన పంచదార ఎంతో తెలుసా? ఒక క్వింటాలు పంచదార. నలుగురికి tea యివ్వవలుచుకుంటే నలుగురికి 4 క్వింటాల్సు తాసిల్దారు permits యిస్తున్నారు. Controls ఉన్నందువల్ల ఎవరులాభం పొందుతున్నారో, ఏ రకంగా లాభం వస్తున్నదో ఏరకంగా ఈపరిస్థితి విజృంభిస్తున్నదో ఆలోచించమని తమకు మనవిచేస్తున్నాను. పంచదారపంపిణి విధానంఅన్నది ప్రభుత్వం, ఇది అర్ధనారీశ్వర అవతారంగా పెట్టారు, ఎప్పుడయితే ప్రభుత్వం పంచదార సరఫరాలో అర్దనారీశ్వర అవతారము ప్రవేశపెట్టారో వెంటనే బ్లాకుమార్కెటు జగన్మోహనావతారము ఎత్తింది. ప్రభుత్వంతోసహా మింగేస్తానుఅన్నది. ఈవిధంగా ప్రభుత్వంతాలూకు కంట్రోలు పద్ధతివలన ఉత్పన్నమైన దౌర్భాగ్యపరిస్థితి యిది అని తమకు మనవిజేస్తున్నాను. ఇవాళ పల్లె గ్రామాలలోవున్నపరిస్థితి చాలా హృదయవిదారకంగా వున్నది. ఒకగిద్దెడు బియ్యం సంపాదించడానికి మలమల ఎండలో మాడిపోవలసివుంది. ఒకస్పూను పంచదారకొరకు, కొద్దిగా కిరసనాయిలు కొరకు క్యూలలో వందల కొలది జనం పడికాపులు పడవలసివున్నది. పంచదారకు గ్రామమునసబు, కరణాల దయాదాక్షిణ్యాలపై అధారపడవలసివుంది. అక్కడ తహసిల్దారు చుట్టూ పర్మిటుకొరకు వారి ప్రాపకంకొరకు, తిరుగుతూ వారి దయాదాక్షిణ్యాలపై పూర్తిగా ఆధారబడవలసిన పరిస్థితి ఉత్పన్నమైనది. ఇవాళ

అక్కడ క్యూలో నిలబడి నానా బాధలు పడుతున్న ప్రజానీకాన్ని చూసి ఏడ్చేవారు లేకపోలేదు, ఏమీ దొరకడంలేదని ప్రజలు ఏడుస్తున్నారు. ప్రజల బాధలుచూసి దీనికేనా స్వరాజ్యం తెచ్చుకున్నది అని కొందరు ఏడుస్తున్నారు. ధైర్యస్థయిర్యాలతో ప్రభుత్వం వెంటనే యీ కంట్రోల్సును ఎత్తివేస్తే తప్ప మరొక గత్యంతరమూ, పరిష్కారమూ లేదని మనవిజేస్తున్నాను. అందుకనే మహాత్మాగాంధిగారు ఒకప్పుడు అన్నారు, rather die than live in begging and bondage. ఇవాళ పంచదారకూడా స్వేచ్ఛగా, స్వతంత్రంగా తెచ్చుకొనడానికి మనకు హక్కు లేకపోయిందంటే, గిద్దెడు నూకలు కొనుక్కొనడానికి అవకాశం లేకపోయిందంటే మనం స్వరాజ్యం తెచ్చుకున్నందుకు గర్వపడాలో, సిగ్గుపడాలో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ సందర్భంలో మరొక విషయాన్నికూడా ప్రభుత్వదృష్టికి తీసుకురావాలి. ప్రభుత్వం ఒక ఆదేశాన్ని మిల్లర్సుకు యిచ్చినది, సుమారు అయిదులక్షలటన్నులవరకు సేకరించమని చెప్పారు. అ విధంగా ప్రభుత్వము నాలుగులక్షలటన్నులవరకూ సేకరించినట్లుగా వింటున్నాం, మిగతా లక్షటన్నులు సేకరణకాలేదు. అయితే, యిందులో ఒక ప్రమాదం వచ్చింది. ప్రభుత్వం మిల్లర్సును బియ్యం సేకరించి యివ్వమని చెప్పిందేగాని, ధాన్యంకొనడానికి ధరవిషయములో మాత్రం ఏ ఏర్పాటులేదు. దీనిమూలంగా మిల్లర్సు పడుతున్న అవస్థ ఏమిటంటే— హెచ్చుధరకు ధాన్యంకొని, తక్కువధరకు ప్రభుత్వానికి యివ్వవలసివచ్చింది, అందువల్ల చాలామంది మిల్సుక్లోజుచేసి, హైకోర్టుకుపోయి రిట్సువేసి స్టే తెచ్చుకోవడం జరిగినది. ఈవిధంగా ప్రభుత్వం ఏమిచేసినా కోర్టుకుపోవలసివస్తుదంటే, యిది చాలా బాధపడవలసిన విషయం; సిగ్గుపడవలసిన విషయం అంటే ప్రభుత్వానికి కోపం వస్తుందేమోనని బాధపడవలసిన విషయం అని అంటున్నాను ఇప్పటికైనా ప్రభుత్వం యీ విధానాన్ని రద్దుచేసి, మిల్లుర్సుపై అవలంబిస్తున్న యీ విధానాన్ని రద్దుచేసి, దీనిలో మార్పులు తీసుకురావడానికి ప్రయత్నించమని నేను మనవిజేస్తున్నాను. తరువాత, ప్రస్తుతపు యీ ప్రొక్యూర్‌మెంటు విధానం వలన ఆహారసమస్య పరిష్కారం కాదు. రైతుకు ప్రోత్సాహం వుండాలి. అతనికి ప్రోత్సాహం లేనప్పుడు అతను వరి వెయ్యకుండా ఏ కూరగాయలో వ డిస్తే అప్పుడు యీ ప్రభుత్వం ఏమి చేస్తుందని అడుగుతున్నాను. రైతునుంచి జబర్దస్తిగా వసూలుచేసినంతమాత్రాన యీ సమస్య పరిష్కారం అవుతుందనుకోవడం సరికాదు. రైతువిషయంలో హృదయపూర్వకమైన సానుభూతితో సహకారంతో ఆలోచించి, యీ కరువుకాటకాలను తొలగించడానికి, యీ సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయవలసినదిగా సవినయంగా కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి (పరచూరు):—అధ్యక్షా, ఈనాడు దేశాన్ని ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలలో ఆహార సమస్య ఒకటని అందరికి తెలిసినదే. ఈ ఆహార సమస్య పరిష్కరించడానికిగాను కేంద్రంలోను, రాష్ట్రాలలోను ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఈనాడు ఆంధ్రదేశం

లో మనం ఎక్కువగా ధాన్యాన్ని పండిస్తున్నాం. కొన్ని రాష్ట్రాలలో కొరత వున్నది. ఈ రాష్ట్రాలకు ఆహారం సరఫరా చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైకూడా వున్నదని తెలుసు. కాని, ఆహారాన్ని పండించడానికిగల అవకాశాలు మాత్రం కేంద్రప్రభుత్వం సక్రమమైన పద్ధతులలో కలిగించడంలేదని నేను మనవిజేస్తున్నాను. అయితే, స్టేట్‌ను ఒక ఫుడ్ జోన్‌గా చేయడంలో ఆంధ్రప్రభుత్వం గణనీయమైన కృషిచేసినదని మనవిజేస్తున్నాను. చాలా సంతోషించవలసిన విషయం. అలాగె మినిమమ్ ప్రైస్ ఫిక్స్‌చేసి, ఒక చర్య తీసుకొన్నారు. దానికికూడా సంతోషం, అయితే, యీ సందర్భంలో ఒక విషయాన్ని మాత్రం వారి దృష్టికి తీసుకురావలసివున్నది. కొరత రాష్ట్రాలకు మనం పంపుతున్నాం, అక్కడవారు ఒక ధరకు అమ్ముతున్నారు. అంతకంటే ఎక్కువ ధరపెట్టి మనవ్యవసాయ కూలీలయితేనేమి, యితరులయితేనేమి యిక్కడ బియ్యం కొనుక్కోవలసిన పరిస్థితివస్తున్నది. ఇది చాలా బాధపడవలసిన విషయం. కేరళ, మద్రాసు రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు ఆంధ్రదేశంలో వ్యవసాయకూలి, కార్మికులు యితరులు యిక్కడ ఎక్కువ ధరపెట్టి కొనుక్కోవలసివస్తున్నది. అక్కడ అక్కళ్లు 37 రూపాయలుంటే యిక్కడ 40 నుండి 50 వరకు పెట్టవలసివస్తున్నది. ఇది సరియైన పద్ధతికాదు. ముఖ్యమంత్రిగారు. ఆహారశాఖామంత్రిగారు యీ విషయంలో ఒక పరిష్కారానికి వెంటనే ఆలోచించవలసినదిగా నేను కోరుతున్నాను. దేశం మొత్తంమీద జనాభాను దృష్టిలో పెట్టుకుని, పట్టణప్రాంతాలలోవలెనే పల్లెప్రాంతాలలోని వారికి కూడ వీలుగా వుండేవిధంగా ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టవలసిందిగా నేనుకోరుతున్నాను. తద్వారా పేదవారు, వ్యవసాయకూలీలు మొదలైనవారికి కొంత సౌలభ్యం చేకూరుతుందని మనవిజేస్తున్నాను. కరువుప్రాంతాలవిషయం ముఖ్యంగా దృష్టిలోకి తీసుకోవలసినదిగా కోరుతున్నాను. ప్రైస్ కంట్రోలుకు సంబంధించి ఆలోచించి, హైదరాబాదులో పార్షియల్ రేషనింగు పెట్టారు. అయితే ఇప్పుడు రేషన్ తీసివేసినందువలన ఎందుకు ధరలు పెరుగుతున్నాయి? ఇది చాలా ముఖ్యంగా ఆలోచించవలసినవిషయం. సరుకు విరివిగా దొరుకుతుందనే ఉద్దేశంతో రేషనింగు తీసివేయడం జరుగుతుంది. అయితే రేషనింగు తీసివేసిన వెంటనే ధరలు ఎందుకని పెరిగిపోతున్నాయి? వ్యాపారస్తులు హోర్డింగ్ విపరీతంగా మార్కెట్‌నంతా మొనాపొలీ చేస్తున్నారు. అందువలన పూర్తిగా రేషనింగ్ పెడితె పెట్టండి, లేకపోతే ఏవిధంగా నయినాసరే సామాన్యమానవుడు జీవితావసర వస్తువుల కొరకు బాధపడకుండా అతనికి దొరికేట్లు చూడండి. ఇంక, షుగర్ విషయం వుంది. ఈ విషయంలో ప్రభుత్వం కఠినమైన ఒక ఖచ్చితమైన విధానం తీసుకోవలసిందిగా కోరుతున్నాను. పార్షియల్ డికంట్రోల్ అని పెట్టినతరువాత షాపుకిలో కూడా దొరకడంలేదు. ఈ స్థితిలో బజారులో మూడు నాలుగు రూపాయలు పెట్టి కొనుక్కో వలసివస్తుంది. ఇది ఇన్ యీ క్వాలిటీ క్రిందకువస్తుందని మనవిచేస్తున్నాను. రు. 1.70 లకు షాపులో దొరుకుతోంది, ఒకప్రక్క 4 రు. పెట్టి కొనవలసినపరిస్థితి ఏర్పడుతోంది. ఈ పార్షియల్ డికంట్రోల్ పెట్టడంంల్ల గడ్డు పరిస్థితి వస్తుందని మనవిచేస్తున్నాను.

పార్షియల్ డికంట్రోలు తీసేసి పెట్టితే ఫుల్ కంట్రోలు పెట్టి ఇదివరకువలె శ్రామికవర్గాలకు, రైతులకు, ఎంప్లాయీలకు షుగర్ సప్లయి చేయాలి, లేకపోతే కంట్రోలుపూర్తిగా తీసేయాలిఅని యీ ద్వంద విధానంవల్ల దేశంలో పేదప్రజలకు, సామాన్య ప్రజలకు చాలా కష్ట పడవలసివస్తుంది. కాబట్టి ఈ పద్ధతి తీసేయ వలసిందిగా యీ ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పవలసిందిగా నేను మరీ మరీ మనవిచేస్తున్నాను. మూవ్‌మెంట్ కంట్రోల్స్ వున్నాయి. ఆంధ్రదేశము లోనే ఒక జిల్లానుంచి యింకొక జిల్లాకు వెళ్లడానికి రెస్ట్రిక్షన్సు పెట్టడం అంత మంచిదికాదు. ఈ రెస్ట్రిక్షన్స్ వల్ల కొన్ని జిల్లాలలో స్మగ్లింగ్ జరిగి, కొన్ని జిల్లాలలో రైతులకు నష్టం జరుగుతోంది. ఇంటర్ డిస్ట్రిక్ట్ కంట్రోలు తీసేయ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇతరకష్టాలకు పోకుండా కట్టుదిట్టమైన చర్యలుకూడ తీసుకోవలసిందని కోరుతున్నాను. ప్రొడ్యూసరుకు సక్రమమైన రేటు రావడంలేదు. కన్స్యూమరుకు సరసమైన ధరకు అందడంలేదు. మిడిల్ మెన్ మాత్రం బాగుపడుతున్నారు. యీ విధానాన్ని అరికట్టవలసిందిగా—అందుకు ఆలోచించాలని కోరుతున్నాను. కంట్రోలు ఆర్డరు ప్రకారం రైతు 15-20 రోజులకు స్టాక్ రిటరన్స్ ఆఫీసరుకు తెలియజేయాలనే పద్ధతి-ఇదిచాలా హీనమైన విధానంగాఉంది. ఒకసారి రిటరన్స్ డిక్లేర్ చేసినప్పుడు ఇతరచోట్ల మళ్లా డిక్లేర్ చేయనక్కరలేకుండా వుంటే మంచిదని నా అభిప్రాయం. లెవీ పద్ధతి ఒకటి వుంది. హాల్లర్లు, షెల్లర్సు పెట్టినవారు సామాన్యంగా లాభాలకోసం పెట్టిన వ్యక్తులుగా వుండరు. చిన్నచిన్న ఊళ్లలో హాల్లర్సు, షెల్లర్సు పెట్టుకొని రైతాంగానికి సంబంధించి తినడానికి ధాన్యం మరకు వేసుకోవడం జరుగుతోంది కాని అది వ్యాపారంకోసంకాదు. అందువల్ల, హాల్లర్సు షెల్లర్సు నుంచి డబ్బువసూలుచేయాలనే విధంగా మాట్లాడుతున్నారు. అది మంచి పద్ధతికాదని మనవిచేస్తున్నాను. సూపర్ బజారువుంది, పాడిఅయినా, చిల్లీస్ అయినా, షుగర్ కేన్ అయినా—రైతు పండించేపంటకు సరసమైన ధరలుకావాలి. మన ప్రభుత్వం యీ విషయంలో కేంద్రప్రభుత్వంపై అన్నివిధాల ఒత్తిడితెచ్చి మినిమమ్ ప్రయిస్ ఫిక్స్ చేయాలని మనవిచేస్తున్నాను. వ్యవసాయానికి సంబంధించిన సమస్య అనుకోండి. యీ చిల్లీస్ విషయం. ఫుడ్ కార్పొరేషన్‌వారు కొంటారు అంటున్నారు. రైతాంగం అప్పుడే చిల్లీస్ వచ్చినవెంటనే ఆటోమాటిక్‌గా సేల్ చేశారు. మినిమం ప్రయిస్ ఫిక్స్ చేసి, మొదటినుంచి కూడ ప్రభుత్వం మార్కెట్‌లోకి వచ్చి—ఫినాన్సు కార్పొరేషనో, యింకొక కార్పొరేషనో పెట్టి కొనడానికి ప్రయత్నం చేసినప్పుడే వ్యాపారస్థులు, మిడిల్‌మన్ ప్రయిస్ ఇంక్రీజు చేస్తారు కాని ప్రభుత్వం వ్యాపారంలోకి దిగకుండా, మినిమం ప్రయిస్ ఫిక్స్ చేయకుండా వ్యాపారం చేస్తే నష్టం వస్తుంది. కంట్రోల్లు కమోడిటీస్—చిల్లీస్ ఎక్స్‌పోర్టుకు సంబంధించినంతవరకు సిలోనుకు పంపించడం—దెబ్బ తింటోంది అంటున్నారు. After all we are expecting 10% so far as export of chillies is concerned to other countries. ఉత్పత్తి పెరిగింది అంటున్నారు. 5 నుంచి 10 పర్సంటు కంటె ఉత్పత్తి ఎక్కువ పెరగలేదని మనవిచేస్తున్నాను. మధ్యదళారీలు చేస్తున్న వ్యవహారం తప్ప, ఉత్పత్తి పెరిగిందని, లేకపోతే, ఇతరదేశాలు వచ్చి

దోచేస్తున్నాయని యీపద్ధతి కాకుండా యీ మిడిల్‌మన్‌ను కంట్రోల్ చేయాలంటే ప్రభుత్వమే వ్యాపారంలోకి ఎంటరయి, మినిమం ఫిక్సు చేయాలి. అప్పుడే వ్యాపారస్తులు ధరలు పెంచడానికి ప్రయత్నం చేసారుకాని ఫుడ్ కార్పొరేషనుగాని, స్టేటు ట్రేడింగు కార్పొరేషనుగాని కొంటుంది అనుకోవడం మంచిది కాదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, ప్రభుత్వము యొక్క నాగరికతా పరిపాలనా విధానానికి టెస్ట్ ఆహార సమస్యను యీ రాష్ట్రంలో ప్రభుత్వం ఎట్లా పరిష్కరించిందో దానిపైన ఆధారపడి వున్నది. మన శాసనసభ ఏర్పడి ఒక సంవత్సరంపైన వారం అయిన తదుపరి-మన ప్రభుత్వం యీ రాష్ట్ర ప్రజలను, శాసన సభనుకూడ ఆహార విషయంలో చాల తప్పుడు మార్గంలో పడేసిందని చెప్పడానికి విచారిస్తున్నాను. గత సమావేశంనాడు సామాన్య పౌరుడు ఒక కె.జి. బియ్యం 0.75 పైసలకు కొనుక్కునే అవకాశం వుండగా యీనాడు ఆ పౌరుడు రు. 1.50 యిస్తే తప్ప ఆ బియ్యం దొరకడంలేదు. నేను యీ ప్రభుత్వాన్ని, ఈ మంత్రిగారిని ప్రశ్నించేదేమంటే-ఆహార ధాన్యాలు ప్రజలకు అందుబాటులో వుండాలనే విషయాన్ని గమనించారా, గమనిస్తే దానిని ఎందుచేత అమలులోపెట్ట లేక పోతున్నారు అని. అమలుపెట్టుతున్నాము అంటారు వారు. కాని, ఏ పద్ధతిలో అమలుపెట్టుతున్నారు. ఇంకా ఎక్కువ కన్‌ఫ్యూజన్, ఖెయాస్ చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే—ఆహారం విషయంలో ప్రజలను దోపిడి చేస్తున్నారు. అని నేను గత సమావేశములో చెప్పాను. ఈనాడు నిలువునా దోపిడీచేస్తున్నారని చెప్పాలి. ఈ విషయం ప్రభుత్వానికి తెలియదా-తెలియదు అంటే నేను నమ్మను. ప్రభుత్వం బుద్ధిపూర్వకంగా దీనిని మభ్యపరచడానికి పూను కుంటున్నదని చెబుతున్నాను. 1966 లో యీ రేషనింగు—ఇన్ఫార్మల్ రేషనింగు, ఫెయిర్ ప్రైస్ షాపులు, చీప్ డిపోలు, అమలు చేశారంటే అప్పుడు ఎలక్షనులు వస్తున్నవి కనుక ప్రజలకు కళ్ళనీళ్ళు తుడవడానికి అమలు పెట్టారన్నమాట. అధికారం హస్తగతంచేసుకోవాలనే ఉద్దేశంతో, తాపత్రయంతో అధికారంలో వున్నవారు చేశారన్నమాట. అది అయిపోయి ఒక సంవత్సరం అయిపోయింది. అందుచేత స్వేచ్ఛా వ్యాపారం—స్వేచ్ఛావ్యాపారానికి నేను వ్యతిరేకం కానేకాదు. ప్రజలకు హానికరమైన విధానం అమలుపెట్టవద్దు అంటున్నాను. వ్యాపారులను నాశనం చేయమని, రైతులను నాశనం చేయమని నేను అడగడంలేదు. పండించే కిసాను-రైతు, తదుపరి మధ్యవర్తి వర్తకుడు వున్నారు. ఈమధ్య ఉద్యోగులు వున్నారు. ఇదంతా అవగాహన చేసుకోకుండా—సామాన్య పౌరుడు, నోరులేనివాడని—యీ శాసన సభలో వారికి బలం వున్నదని ప్రజలను మోసగించవద్దని కోరుతున్నాను. పరిపాలన సాగిపోతోంది. యీ పరిపాలనను ప్రశ్నించేవారు లేరు, ప్రశ్నించినా మాటలలోనే కదా. అందుచేత, ఇది దిద్దుకోవలసిన అవసరం లేకుండా పోయింది. ఇది చాల దురదృష్టకరమైన విషయం. లెక్కలు తీసుకుంటే తక్కువ పంట పండిందా? 66—67 సంవత్సరములో 62.40 లక్షల టన్నుల ఆహారధాన్యాలు—పప్పు ధాన్యాలు పండాయి. 1962 వ సంవత్సరం కంటె యీ సంవత్సరం తగ్గిన మాట

వాస్తవమే. రైతాంగానికి చేయవలసినసహాయము చేయడంలేదన్నమాట. భూమిని వ్యవసాయం చేసి పండించే శ్రామికునికి భూమిని కలుగజేయడం లేదన్నమాట. 62.40 లక్షల టన్నులు ధాన్యం పండినపుడు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నాము. ఆరు సంవత్సరాలలో 16.65 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు ఎగుమతి చేస్తున్నాము. ఇరుగుపొరుగు తిండి లేక మలమల మాడుతున్నప్పటికి ఊరుకోవాలని కాదు. నా జిల్లా surplus district. 30, 40 గ్రామాలు తరుగు ప్రాంతాలుగా ఉన్నాయి. అక్కడి ప్రజలు అధిక ధరలకు కొనుక్కోవలసి ఉంటుంది, పట్టణాలకు, గ్రామాలకు వ్యత్యాసం surplus జిల్లాలకు deficit జిల్లాలకు వ్యత్యాసం, దుర్భర పరిస్థితులను కలుగజేస్తున్నారు. ధరలు పెరగడానికి కారణం ఎవరు ? ప్రభుత్వం, వారి విధానాలు. ధరలను కంట్రోలు చేయాలనే ధోరణి లేదు. ధరలు కంట్రోలు చేయడమంటే ఎవరి నెత్తిమీదనో చేయి వేయడం అనుకోవద్దు. పండించే రైతువద్దనుంచి సరఫరా అయ్యే మనిషివరకు నష్టం లేకుండా సక్రమమైన విధానం అమలు చేయవచ్చును. ప్రభుత్వ అసమర్థత వల్ల పెద్దవారిని కలిగినవారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం తప్పుడు పంథాలో పడిపోతుంది. దీనిని ఆర్డరులో పెట్టకపోతే మీకుకాదు ముప్పు. ముప్పు తెచ్చే వారికి ఎప్పుడూ ముప్పుకాదు, ప్రజలకే ముప్పు. ఎక్కువ బాధ్యత ప్రతిపక్షానికి ఉన్నది. కొంత శ్రమ తీసుకునిఅయినా వినాలని కోరుతున్నాను. 16 లక్షల టన్నుల ధాన్యాన్ని ఇతర ప్రాంతాలకు పంపారుకదా. ఈ ప్రాంతంలో ఉన్న తరుగు ప్రాంతాలవారి విషయం చూస్తున్నారా ? లేక ధరలు పెంచడానికి ఇది మీ విధానమా అని అడుగుతున్నాను. 1965 లో ధరల సూచిక 736 ఉంటే ఈనాడు 1967 లో 1,009 ఉంది. ఈ విధంగా ధరలు ఇక్కడ పెరుగుతున్నపుడు ఏ సూత్రంపై ఇతర ప్రాంతాలకు ధాన్యం పంపుతున్నారు, పంపవచ్చును— ప్రధానమైన బాధ్యత—ఇక్కడ ధరలను అదుపులో పెట్టాలి. ఇతర ప్రాంతాలకు సరుకు పోతే ఇక్కడ కొరత అవుతుంది. దేనిపైన అయినా మొనాపలీ ఉంటే ధరలు పెరుగుతాయి. ఈ పాలకులను చూస్తే నాకు జాలివేస్తుంది.

శ్రీ వి. బి. రాజు :—నాలుగు లక్షలు ధాన్యం పంపితే రెండు లక్షలు wheat కాని మరొకటికాని మనం తెచ్చుకుంటున్నాము. మనం ఎక్కువగా పండేది రెండు లక్షల టన్నులు ఉంటుందేమో.

శ్రీ సి. వి. కె. రావు :—సవ్యంగానే వ్యవహరిస్తాము అన్నారు, ధరలు ఎందుకు పెరిగాయి ? దానికి మీ సమాధానం ఉండాలి కదా ! కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వవద్దు అని అనను, ఇంత గ్రంథం వ్రాసారు. ఎమ్. టి. రాజుగారి ప్రోత్సాహంతో చేసారు. నాకు జాలి వేయడం ఎందుకు అంటే — నిజంగా కొంత మంది చేతులలో grip లో ఉన్నారు.

NAGARJUNASAGAR PROJECT.

STATEMENT SHOWING DIVISION-WISI
ON 1-11-1967 IN

| Sl. No. | Circle Division. | Technical Personnel. JEs/ Suprs | Over seers | D' Man IIIGr. | Tra- cers | BPOS |
|---|---|---|---|---|---|---|
| 1. | 2. | 3. | 4. | 5. | 6. | 7. |
| *I.* | *N. S. C. Circle, Vijayapuri South Unit.* | | | | | |
| 1. | Circle Office | — | — | — | — | — |
| 2. | N. S. C. Dn. Macherla | 1 | 2 | — | — | — |
| 3. | N. S. C. Division, Karempudi | 2 | 1 | — | — | — |
| 4. | N. S. C. Division, Kurichedu | — | 2 | — | — | — |
| *II.* | *N. S. C. Circle, Guntur Unit.* | | | | | |
| 1. | Circle Office | 3 | — | — | 1 | — |
| 2. | N. S. C. Division. I. Nekarikallu. | 2 | — | — | — | — |
| 3. | N. S. C. Division. II. Nekarikallu | 7 | 1 | — | — | 1 |
| 4. | N. S C. Division 1. Sattenapalli. | 3 | — | — | 3 | 2 |
| 5. | N. S. C. Division II. Sattenapalli. | 3 | — | — | 2 | 2 |
| 6, | N. S C. Division I. Guntur. | 3 | — | — | — | 1 |
| 7. | N. S. C. Division II. Gun ur. | — | — | — | — | 2 |
| 8. | N. S. D. Division, Chirala | 6 | 1 | — | 2 | 1 |
| *III.* | *N S C. Circ'e, Lingamguntla Unit.* | | | | | |
| 1. | Circle Office. | 1 | — | — | — | — |
| 2. | N. S. C. Division I. Lingamguntla. | 4 | 3 | — | 3 | 1 |
| 3. | N. S. C. Division II. Lingamguntla | 2 | 1 | — | 1 | — |
| 4. | N. S. C. Division III. Lingamguntla | 6 | — | — | 2 | — |

శ్రీ జి. శివయ్య :—మంత్రిగారు నిజంగా కొంత మంది చేతులలో ఉన్నారంటే are the Ministers Slaves of certain Officers?

Sri V. B. Raju :—In democracy Ministers are slaves to(1) public opinion; (2) to the dictates of the Assembly Members and (3) to their desires.

శ్రీ ఎ. మాధవరావు :—Public opinion కు మాత్రం slave కాదు.

శ్రీ సి.వి.కె. రావు:—ఈ పరిస్థితులలో public opinion గమనించాలని కోరుతున్నాను. మంత్రిగారికి చాలా సార్లు జాబులు వ్రాసాను, సమాధానం ఇస్తారు, వడ్ల గింజల్లో బియ్యపు గింజ ఏమీ ఉండదు, సమాధానం ఇచ్చినందుకు సంతృప్తి పడాలి, ఆహార ధాన్యాల ధరలు పెరిగాయి, షాపుల్లో సరిగా ఇప్పించడం లేదు, కలెక్టరుకు ఉత్తరం వ్రాస్తే సమాధానం లేదు. ఈ పరిపాలన సరిదిద్దక పోతే మీరూ, మేమూ ముప్పులో పడిపోతాము, రాబోయేతరం మనలను క్షమించదు, ప్రొక్యూర్ మెంటు ధరలు ఎట్లా ఉన్నాయి, రు. 72-69 లకు ముతక బియ్యానికి ఇస్తున్నారు, దీనిపై ఖర్చులు వేసుకుని సరఫరా చేస్తున్నారు, సరసమైన ధర రైతుకు ఇచ్చి వ్యాపారస్థునికి తగు margin ఇచ్చి సరియైన ధరకు అమ్ముతున్నారా? భారత ఆహార సంస్థ ద్వారా రూపాయిన్నర, రూపాయి పావలాకు అమ్ముతున్నారు. ఇటువంటి అవకతవక అక్రమ విధానాలు చూస్తే, నిలువుగా ప్రజలకు దోపిడి చేస్తూంటే మేము కన్నీరు కార్చవలసిందే తప్ప ఏమీ చేయలేము, ఇది ఎన్నాళ్లు జరుగుతుంది?

శ్రీ వి. బి. రాజు :—72 కు ప్రొక్యూర్ చేసి సిటీలో 87 కు ఇస్తున్నాము. అదేమీ పెద్ద loot చేయడం కాదు.

శ్రీ సి. వి. కె. రావు :—సిటీ విషయం చెబుతున్నారు. హైదరాబాదులో రేషనింగ్ ఎత్తివేసారు, informal rationing అంటున్నారు, దీని తత్వం ఏమిటి? నిజంగా ఆలోచన ఉందా? ఇంగ్లీషు పార్లమెంటులో అయితే వాల్తేరుకు పంపాలని అనేవారు. నేను నాగరికతగలవాణ్ని కాబట్టి అట్లా అనను. ప్రభుత్వ ముఖ్యస్థానమైన హైదరాబాదులో రేషనింగ్ ఎత్తివేస్తున్నారు ; విశాఖపట్నంలో మాత్రం రేషనింగ్ వుంటుందట. ఈ ద్వంద్వ విధానం బ్లాక్ మార్కెటుకు మాత్రమే ఉపయోగపడుతుంది. బ్లాక్ మార్కెటులో ఎప్పుడూ బియ్యం దొరుకుతాయి, వంద అభిమన్యులు కూడా బయటకు రావడానికి వీలులేని పద్మవ్యూహంలో ప్రజలను పడవేస్తారు. ధనవంతుల ప్రాపకం సంపాదించడానికి, ఎమ్. టి. రాజు గారివంటి భూస్వాముల, అధికారుల మెప్పును సంపాదించడానికి వి. బి. రాజుగారు ఇట్లా చేస్తున్నారని అనుకోవలసివుంది. చివరకు ఇవన్నీ శాపనాకారాలు అవుతాయి. మా మెప్పు సంపాదించండి ; ప్రజలు మెప్పును సంపాదించండి, రైతుకు న్యాయం చేకూరాలి ; వ్యాపారస్థునికి న్యాయంచేకూరాలి ; ఇది అంతా సరియైన ఆర్డరులో పెట్టాలని కోరుతున్నాను. అయిదు సంవత్సరాలు మీరు ఆధిపత్యం చేలాయిస్తారు ; ఈ ఆహార సమస్యను పరిష్కరించడానికి కేబినెట్ తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతున్నాను, లేని పక్షంలో మీతో యుద్ధం తప్పదు.

شری ٹی - انجیا - جناب صدر صاحب - میں سیول سپلائز ڈیمانڈس کی سپورٹ کرتے ہوئے یہ کہونگا کہ ریوینو منسٹر صاحب نے اعلان کیا ہے کہ حیدرآباد اور سکندرآباد کے شہروں سے راشنگ برخواست کردیجائیگی - میں اسکی مخالفت کرنا چاہتا ہوں - کیونکہ اس سے قبل ہمارے منسٹر صاحب نے ایک میٹنگ بلائی تھی جسمیں سٹی کے ذمہ دار ایم ایل ایز جمع ہوئے تھے - اوس وقت سب لوگوں کی رائے یہ ہوئی تھی کہ راشنگ برخواست کرنے کی وجہ سے سٹی میں کافی مشکلات پیدا ہونگی - آپ جانتے ہیں کہ گورنمنٹ کے اس اعلان کی وجہ سے کئی لوگوں میں بے چینی پیدا ہوگئی ہے- لوگ یہ پوچھ رہے ہیں کہ آخر راشننگ کیوں اٹھائی جارہی ہے- گورنمنٹ کا کیا پلان ہے- گورنمنٹ لوگوں میں بے چینی پیدا کرنے کا اتنا بڑا رسک کیوں لے رہی ہے- برخواست ہونے کے بعد سٹی میں رہنے والے آخر کہاں سے غلہ حاصل کرینگے- میری سمجھ میں نہیں آتا - اس سے قبل سٹی کانگریس کمیٹی نے ایک ریزولیوشن پاس کیا تھا کہ چار سو روپیہ تک تنخواہ پانے والوں کے لئے راشننگ کا سسٹم قائم رہیگا - پھر یہ کہا گیا کہ جنکی آمدنی ( ٥ ) سو روپیہ تک ہے اونکی حدتک راشننگ رہیگی - اور اوپر کی آمدنی والوں کے لئے راشننگ برخواست کردیجائیگی - آپ جانتے ہیں کہ جس وقت پنڈت جی کا دیہانت ہوا اوس وقت سارے کے سارے چاول بازار سے غائب کردئے گئے تھے - اوس وقت ہم سب کو کتنی پریشانی اٹھانی پڑی یہ سب کو معلوم ہے- آج پھر وہی امکانات ہمارے سامنے آرہے ہیں ہیں - اسلئے میں منسٹر صاحب سے عرض کرونگا کہ وہ اس معاملہ پر اچھی طرح سے غور کریں - ہمارے ریونیویو منسٹر صاحب پروگریسیو آدمی تو ضرور ہیں لیکن اون کے عمل میں وہ بات نہیں ہے- وہ اپنی تقریروں میں سوشلزم کا ذکر تو کرتے ہیں عمل نہیں کرتے - میں یہ کہونگا کہ اگر راشننگ برخواست کردیجائیگی تو خرابیاں پیدا ہونگی اور عوام کا نقصان ہوگا - ہم اون کے بعض حالیہ بیانات سے خوش ہورہے تھے- مثلاً انہوں نے کہا تھا کہ کمیونیٹی کچن چلانے کی اسکیم تیار کیگئی ہے جس سے عوام کو کافی فائدہ ہوگا - لیکن اب دوسری طرف وہ راشننگ برخواست کرنے کی فکر میں ہیں - راشننگ برخواست کرنے کے بعد بیوپاری لوگ بلیک مارکیٹنگ کرینگے اور ہورڈنگ ہوگی ایسی صورت میں اسکی ذمہ داری کس پر ہوگی - عوام کو اس سے سخت مشکلات پیش آئینگی- ہر آدمی یہ سوچنے لگیگا کہ اس وقت جو غلہ مل رہا ہے وہ آئیندہ ملیگا یا نہیں - راشننگ برخواست ہونے کے بعد فائن رائس کی قیمت دو ڈھائی روپیہ ہوجائیگی - آج ہم مدراس میں دیکھ رہے ہیں کہ وہاں حکومت ( ١٥ ) پیسے کی سبسیڈی دیکر چاول مہیا کررہی ہے اور عوام کو سہولت پہونچا رہی ہے- اس وقت ہمارے آندھرا میں کھانے پینے کا کوئی پرابلم نہیں ہے- کمیونل جھگڑے بھی نہیں ہیں - لیکن راشننگ برخواست کرنے کے بعد سٹی میں گڑبڑ کا اندیشہ ہوگا -

سکی ذمہ داری اون ھی پر آنے والی ھے۔ آج سٹی کا ھر آدمی یہ محسوس کررھا ھے کہ راشننگ برخواست ھونے سے عوام کیلئے مشکلات پیدا ھونگی۔ سٹی کانگریس نے جو ریزولیوشن پیش کیا تھا کہ چار سو روپیہ آمدنی والوں کی حدتک راشننگ قائم رکھی جائے مگر اس کو بھی نظر انداز کرکے بالکلیہ راشننگ برخواست کردیجا رھی ھے۔ سٹی کے ایم ایل ایز اور کونسلرز کا یہ کہنا ہے کہ گورنمنٹ راشننگ برخواست کرکے ایک بہت بڑا رسک لے رھی ھے۔ ریونیومنسٹر صاحب سٹی کے حالات سے واقف ھیں۔ مجھے امید ھے کہ وہ ھمارے فیلنگس کو محسوس کرینگے۔ میں اس سلسلہ میں یہ تجویز کرونگا کہ راشننگ برخواست نہ کیجائے بلکہ غلہ کی مقدار زیادہ کردی جائے تو بہتر ھوگا۔ اگر راشننگ برخواست کردی جائیگی تو چاول کی قیمتیں زیادہ ھوجائینگی اس وقت ھی غریب آدمی اس چاول کو خرید نہیں سکتے جو ۸۳ تا ۸۷ پیسہ فی کیلو کے حساب سے فروخت ھورھا ھے۔ جب چاول زیادہ مہنگا ھوجائیگا تو پھر وہ لوگ کہاں سے خریدینگے۔ اس لئے میں عرض کرونگا کہ راشننگ کو برخواست نہ وہ کیا جائے۔

శ్రీ వోబ్బిలిసెట్టి రామారావు :—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును నేను వ్యతిరేకిస్తున్నాను. మొట్టమొదట కంట్రోల్సు పెట్టిన ఉద్దేశ్యమేమిటని ఆలోచిస్తే సరసమైన ధరలకు సామాన్య ప్రజానీకానికి సరుకును అందించడమే ముఖ్య ఉద్దేశ్యము. అయితే ప్రభుత్వం అందులో సఫలం అయినదా అంటే దానికి భిన్నముగా జరుగుతున్నది. లోగడ బ్రిటీషు కాలంలో జమీందార్లను ముద్దు బిడ్డలుగా చూచుకొన్నట్లు కంట్రోల్సును ముద్దు బిడ్డలుగా చూచుకొని ప్రభుత్వం పరిపాలిస్తున్నదని చెప్పాలి. కంట్రోలు అంటే లేనటు వంటివాడికి సరసమైన ధరకు సప్లయి చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. ప్రొక్యూరు మెంటు చేసే విధానం చూస్తే రైతుకు ఉత్సాహకరంగా కోరిన ధర ఇస్తూ కావలసిన సరుకు ప్రభుత్వం ప్రొక్యూరు చేయడానికి మార్గం యేదయినా ఉంది అంటే అందులో పరిపూర్తిగా లేదు. పండించుకొనే వస్తువు మామూలు ధరకు తనకు యే విధమైన ప్రయాస లేకుండా యింటి దగ్గర ప్రభుత్వం ధర యిచ్చి తీసు కొని వెళుతుందనే నమ్మకం ప్రభుత్వంవారు రైతుకు కలిగించడంలేదు. రైతు సాధించిన అభివృద్ధికి తగిన ప్రతిఫలం వస్తుందనే నమ్మకం రైతుకు లేదు. ప్రొక్యూరు మెంటు చేసే ఉద్యోగస్థులకు యే మాత్రం అనుభవం లేదు. 15-20 సంవత్సరాలు ఒక వ్యాపారస్థుడు తనకు కావలసిన అనుభవం సంపాదించి యే వస్తువు యెంత దిగుబడి అవుతుంది అని విజ్ఞానం కలిగినటువంటి వర్తకుడు చేయగలిగిన పనిని వేయి రూపాయలో 15 వందలో జీతం పుచ్చుకుంటున్న ఉద్యోగస్థుడు యేమి చేయగలుగుతాడు ? అతనికి యేమి తెలుసును ? ప్రొక్యూరుమెంటు చేసినా గోడౌను మోయిశ్చరు వల్లనో సరుకు సరియైనది కాకనో అనుకున్న ఎస్టిమేట్సుకు దిగుబడి తక్కువ రావడం జరుగుతున్నది. కో-ఆపరేటివు మిల్సు వచ్చినప్పుడు చూపించిన లెక్కల ప్రకారం చూస్తే ప్రయివేటు మిల్సులో ఆడించిన దిగుబడికి

కో-ఆపరేటివులో గాని ప్రొక్యూరు చేసిన సరుకు గాని దిగుబడి చూస్తే చాలా అంతర్యం వుంటున్నది ప్రభుత్వం ప్రజలకు సప్లయి చేసే సరుకు కూడా అధ్వాన్నమైన సరుకు సప్లయి చేస్తున్నది. 2 కిలోలు కాని ఇంటి తీసుకొనిపోయి బాగుచేసి శుభ్రం చేసుకుంటే ఒక కిలో అయి బ్లాక్ మార్కెటులో కొనుక్కుంటే శుభ్రం అని నిరుత్సాహ పడడం జరుగుతున్నది. ఇదివరలో రాష్ట్రం ఒక జోనుగా ఉండేది. దీనిని బ్లాకుల క్రింద చేశారు. శ్రీకాకుళం, విశాఖపట్టణం రెండూ కలిపి ఒక బ్లాకు చేశారు. ఒకప్పుడు అనగా నాలుగైదు సంవత్సరాల క్రితం శ్రీకాకుళంలో బాగా పండింది గాని ప్రస్తుతం విశాఖపట్టణం జిల్లాతో సమానంగా కరువు పరిస్థితి ఉన్నది రెండింటినీ బ్లాకు చేసినందువల్ల ఉపయోగం జరగడం లేదు. పొరుగు జిల్లాలనుండి సరుకు తెచ్చుకొనే అవకాశం రెండు జిల్లాలకు లేకుండా ఉన్నది. కరువు జిల్లాలుగా డిక్లేరు చేశారు కాబట్టి బాధలేదు కొంత మట్టుకు సరిపోతుంది. హైదరాబాదులో రేషనుతీసి మార్పుచేసినట్లు విశాఖపట్నంలో కూడా మార్పుచేస్తే బాగుంటుంది. కార్డులు యిస్యూచేయడంలో వారి అభిమానస్థులకు ఇచ్చే అవకాశంఉంది. 100 రూపాయలు 200 రూపాయలు రాబడి అని సర్టిఫైచేసే విధి అధికారికి ఇవ్వడంవల్ల వారి అభిమానస్థులకు ఇవ్వడం జరుగతుంది.

శ్రీ సి. వి. కె. రావు :—విశాఖపట్టణానికి కూడా హైదరాబాదువలె రేషన్ యెత్తి వేయాలని యెవరంటూరా అని శ్రీ వి. బి. రాజుగారు చూస్తున్నారు. ఇప్పుడు రామారావుగారి మాటలవల్ల వారు సంతోషిస్తారనుకుంటాను.

శ్రీ వొబ్బిలిసెట్టి రామారావు :—అధ్యక్షా. ఇప్పుడు లైసెన్సులు యెవరికి పడితే వారికే యిస్తున్నారు. రైసుకుగాని షుగరుకుగాని ఇవ్వడంలో కొంచెం జాప్యం జరుగుతున్నది. ఇంతవరకు ప్రభుత్వం యొక్క బాధ్యత నెరవేరడానికి సక్రమంగా జరిగేటటువంటి విధానం అనుసరించి కొంతవరకు ఫ్రీగా షాందు ఇస్తే ఆవారె సమస్య సక్రమంగా పరిష్కరింపబడి నాలుగైదు మాసాలు సక్రమంగా గడిచిపోవచ్చు. లైసెన్సు అడిగిన వారికి ఫ్రీగా ఇవ్వాలని నా రిక్వెస్టు. మొక్కజొన్న గురించి ఒక లెక్క చెప్పారు. ఈ మొక్కజొన్నను consume చేసే మన ప్రాంతాలలో సప్లై చేయకుండా పైరాష్ట్రాలకు పోవడానికి ఎందుకు అనుమతించారు అని అడుగుతున్నాను. ఎన్నో వేల బస్తాలు ఆంధ్ర ప్రాంతములో ఖర్చు కాకుండా పై రాష్ట్రములకు వెళ్లినట్లుగా లెక్క చూపిస్తున్నారు. మన ప్రాంతములో సక్రమముగా సప్లై అవుతున్నదా లేదా అనేది ఖచ్చితముగా చూడవలసినదిగా కోరుచున్నాను. నాసిరకము తయారుచేసే దానికి ప్రభుత్వము పెట్టిన పద్ధతి చూస్తే అది ఆరోగ్యశాఖకు చెందినదయినప్పటికి తయారయిన వస్తువుకు ఆగ్ మార్పు వేసే పద్ధతి వున్నది. అనవసరమైనది శేరుయిచ్చే దానికి బదులు మంచివస్తువు $\frac{1}{2}$ శేరు ఇస్తే మంచిదని ప్రజల అభిప్రాయము. దీన్నిగురించి ఆలోచించాలని కోరుచున్నాను. సప్లై విషయములో తహశీల్దారుల దగ్గరకు గాని. Concerned Officers దగ్గరకు గాని పోయినప్పుడు ఎందుకు వచ్చారనేది పరిశీలించి వెంటనే ఆదుకొనే ఏర్పాటు చేయడము అవసరము. ఇచ్చే రేషను

వస్తున్నందుకు అయినా గంటల తరబడి క్యూలో నిలబడ్డము కాకుండా సాధ్యమైనంత తేలికగా తీసుకొనే ఏర్పాటు చేయడము అవసరము. విశాఖపట్టణము, విజయనగరం ఈ రెండు పట్టణాలు ఇంచుమించు ఒకే పద్ధతిలో వున్నవి కాబట్టి సరఫరా అయ్యే ఆహార ధాన్యాలు విజయనగరం ద్వారా విశాఖకు వెళ్లడానికి ఆస్కారమవుతోంది. తూర్పుగోదావరి నుంచి విజయనగరానికి వచ్చేటట్లు, విజయనగరం నుంచి శ్రీకాకుళమునకు రవాణా అయ్యేటట్లు ఇది ఒక ఛానల్‌గా ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకట నారాయణ (ఏలూరు) :—అధ్యక్షా, ఆహార శాఖ డిమాండును హృదయ పూర్వకముగా బలపరుస్తున్నాను. సువిశాల దేశములో దాని, రాష్ట్రములోగాని ఆహారము సరఫరా చేయడమంటే చాలా కష్టమైన విషయము అనే దానిలో సందేహము లేదు. ఈ ఆహారాన్ని సరఫరా చేయడములో కొంత మంది రేషనింగ్ వుండాలని, మరి కొంత మంది వుండక్కరలేదని స్వేచ్ఛా వ్యాపారము కావాలని చెప్పడము జరుగుతున్నది దీనిని బట్టి చూసినప్పుడు రేషనింగ్ అని పెట్టడముతో దీపము క్రింద క్రీనీడవున్నట్లుగా దాని ప్రక్కన అవినీతి వుండ తప్పదు ఎప్పుడైతే ప్రజలలోగాని, ప్రజా ప్రతినిధులలో గాని నీతినియమాలు అత్యున్నత స్థాయిలో వుంటాయో అప్పుడు తప్ప నూటికి నూరుపాళ్లు రేషనింగ్ విధానము పూర్తిగా సఫలం అవుతుంది అంటే అతిశయోక్తి అవుతుంది. అనవసరమైన భ్రమలకు పోయినట్లు అవుతుంది రేషనింగ్ విధానము వద్దుఅనేవారు—స్వేచ్ఛా వ్యాపారము కావాలనే వారు ప్రజలను దేవుడా నీ మహిమ అని, దేవునికి వదిలి కృష్ణార్పణమన్నట్లుగా మనము వ్యవహారము చేయడమాలేక ప్రజలకు తిండి పెట్టేబాధ్యత ప్రభుత్వమునకు వుందని చెప్పడమా? ఎప్పుడైతే రేషనింగ్ పెట్టారో అప్పుడే ప్రజలకు తిండిపెట్టవలసిన అవసరము వున్నదని చెబుతూ ప్రభుత్వము తన విధ్యుక్తధర్మాన్ని నిర్వహిస్తున్నదని చెప్పడానికి సందేహము లేదు. Administration level లో గాని, ప్రజల చర్యలవల్ల గాని, విధానాలవల్ల గాని అప్పుడప్పుడు తప్పు మార్గాలను పట్టవచ్చు. ఇద్దరు బలహీనులకు ఒక బలాఢ్యున్ని ఇస్తే తప్ప ఎక్కడికయినా పంపించినప్పుడు రావడము కష్టము. అదేమాదిరి బలహీనులందరిని కలిపి ఒక చోట బలము కలిగిన వారిని ఒక చోటచేర్చినట్లు బియ్యము స్వేచ్ఛా రవాణాకు 6 మండలాలుగా చేస్తూ 15 నవంబరున ఒక ఆర్డరు జారీచేశారు. ఇదివరకు పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలు ఒక మండలముగా వుండేవి ఎవరి సలహానుబట్టి చేశారో తెలియదు కాని తూర్పు గోదావరి జిల్లాను మాతో కలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి అన్నపూర్ణ అని పేరు తెచ్చిన పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాలను ఎప్పుడైతే ఒక మండలముగా చేశారో ప్రక్కన వున్న తరుగు జిల్లాలైన శ్రీ కాకుళం, విశాఖ జిల్లాలతో పాటు మా జిల్లాలో కూడ బియ్యము ధర పెరిగిందని చెప్పడములో సందేహము లేదు. కంట్రోలు రేటు కిలో 78 పైసలుంటే ఒక రూపాయకు ఏలూరు పట్టణములో అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నవి. ఇదివరకు తూర్పు గోదావరి జిల్లాకు పడవల మీద ధాన్యము ఎగుమతి అయ్యేది. ఇప్పుడు

సిద్ధాంతము దగ్గర గోదావరికి బ్రిడ్జి construct చేయడమువల్ల లారీలలో బ్రహ్మాండముగా ఎగుమతి అవుతున్నది. Restrictions లేవు బాగా తీసుకొని పోవచ్చు. తూర్పుగోదావరిజిల్లా నుంచి తరుగు ప్రాంతాలైన విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు తరలి వెళ్లడములో పశ్చిమ గోదావరి జిల్లాలో పంపకము. లోపమునండి జరిగే పరిస్థితి అది. మనము దేవతలము కాము. ఆఫీసర్లు కాని, M.L.A. లు గాని న్యాయముగా, ధర్మముగా నడిస్తే అప్పుడు ధర్మము నాలుగు పాదాల నడుస్తుంది తప్ప బుచ్చి అప్పారావుగారు చెప్పినట్లు స్వేచ్ఛా వ్యాపారము పెట్టినా మేము చెప్పినట్లు రేషనింగ్ పెట్టినా ఫలితము ఒక్కటే అని మనవి చేస్తున్నాను. పంచదారకు సంబంధించి 60% Control, 40% de-control. ఇదంతా చూస్తూవుంటే పిచ్చితుగ్లక్ వ్యవహారముగా కన్పిస్తున్నదని చెప్పడానికి సందేహము లేదు. M. L. A. Canteen లో కిలో 5 రూపాయల చొప్పున చక్కెర కొంటున్నట్లు చెబుతున్నారు లెజిస్లేచర్సుకు సంబంధించిన హాస్టలులోనే 5 రూపాయలు పెట్టి కొనే పరిస్థితి వుంది అంటే అది ఎంత విచారకరమైనవిషయమో ఆలోచించండి ఈవిషయములో ఆంధ్రప్రభుత్వము కేంద్రానికి తన అసమ్మతిని తెలియ చేయాలని కోరుకున్నాను Food Corporation గురించి రాత్రింబగళ్లు హరికథా కాలక్షేపముగా చెప్పుకోవచ్చు. ఇది మన ప్రభుత్వానికి చాల అప్రతిష్ట తెస్తున్నదని చెప్పవచ్చు 2, 2 రూపాయలు లాభము వేసుకొని ప్రైవేటు వర్తకుడు వ్యాపారము చేసే పరిస్థితులలో Food Corporation వారు బస్తాకు 10 రూపాయల వరకు లాభాలు వేసుకొంటున్నారు. క్రిందటి సంవత్సరము నుంచి వింటున్నాము. Maintenance ఖర్చులు అంటున్నారు. పంపకమేమైనా బాగుగా వుందా అంటే పుచ్చిపోయిన గోధుమలు సరాఫరా చేస్తారు. మిర్చి, చింతపండు కొని నిల్వ చేస్తారు అంటే ఒక రకముగా బజారులో అమ్మే రేట్లకంటే ఎక్కువ రేటుకు అమ్ముతారేమో అనే భయము వున్నది Buffer stocks పెట్టి, ప్రజలకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఆహార ధాన్యాలను సప్లై చేయగలుగుతున్నామని వారేమైన సంతృప్తి పడుతున్నా, రేమో కాని ప్రభుత్వ విధానం కొంత కఠినముగా వుంది కనుక ప్రజలలో చాల అసంతృప్తి వుందని చెప్పడానికి సందేహము లేదు. చెప్పవలసిన విషయాలు చాలా వున్నాయి. ప్రభాకరరావు గారు ప్రతిపక్షాలను విమర్శించటానికి time ఇవ్వాలని చెబుతున్నారు. వారికి ధన్యవాదాలు. మీకు, మాకు యుద్ధం తప్పదని C V. K. రావుగారు అన్నారు. సంవత్సరం క్రిందటే యుద్ధం డిక్లేర్ చేసుకొన్నాము

**Sri G. Sivayya**:—Is it to criticise us or to enlighten us ?

Mr. Deputy Speaker :— Both.

శ్రీ కె ప్రభాకరరావు :— యుద్ధం అంటున్నారు. ఇది చాలా serious matter Chief Minister గారిని పిలిపిస్తే బాగుంటుంది (నవ్వు).

శ్రీ జి బి. అప్పారావు: - ఆ యుద్ధం అయోధ్య నయోధ్యలమధ్య అయితే బాగుంటుంది. మా మీద ఎందుకు ?

శ్రీ యం. వెంకటనారాయణ:— మేము చెప్పినట్లు వింటారా వినండి, శేకపోతే మీకూ, మాకు యుద్ధం తప్పదు అని C.V.K. రావు గారు అన్నారు. సంవత్సరం క్రిందటే యుద్ధం ప్రారంభమైంది మీకూ, మాకూ యుద్ధం జరిగింది. దానిలో మేము నెగ్గాము.

శ్రీ సి. వి. కె. రావు:—అది చిన్న యుద్ధం.

శ్రీ యం. వెంకటనారాయణ:— మీరూ మేము ఓటు కోసం ప్రజల వద్దకు వెళ్లాము. 20 సంవత్సరాలు కాంగ్రెసు వారు చిత్రహింస చేశారని మీరు చెప్పారు. చిత్రహింసచేసిన ఈ కాంగ్రెసు ప్రభుత్వం—మేమంతా కలసివున్నంత వరకు....

శ్రీ సి వి. కె. రావు:— కాంగ్రెస్ ప్రభుత్వం అంతటికే మీరు వకాల్తు పుచ్చుకొన్నారా?

శ్రీ యం. వెంకటనారాయణ: —నేను కాంగ్రెసు వాదిగా వున్నంత కాలం వకాల్తా పుచ్చుకొంటాను.

శ్రీ సి. వి. రావు:—చింతిస్తారు. తొందరగా మారేయండి.

శ్రీ కె. బుచ్చిరాయుడు:—"వున్నంత కాలం" అంటున్నారు. తొందరగా మారతారా?

శ్రీ య. వి వెంకటనారాయణ:—చరిత్ర చూస్తే తెలుస్తుంది. మీరు నిన్నగా వచ్చింది ప్రజల దగ్గరకు వెళ్లాము. ప్రజలు మాకు ఎక్కువ ఓట్లు ఇచ్చి గెలిపించారు. మీకూ, మాకూ జరిగిన ఆ యుద్ధంలో మేము గెలిచాము. యుద్ధం కావాలంటారా—సత్యం అహింసలతో కూడిన యుద్ధానికి తయారే బ్రిటీష్ సామ్రాజ్యవాదులను ఎదిరించాము, చైనా వాడికి బుద్ధి చెప్పాము. అమెరికాను, రష్యాను ఒక కంచంలో తినిపించి ఒక మంచంలో పరుండ పెట్టాము. అన్నీ తెలిసిన మాకు మీ బెదిరింపులు అనవసరం. ఇక ఒక విషయం చెప్పి ముగిస్తాను. మా ఏలూరు పట్టం లక్షా 25 వేల జనాభా గల పట్టణం. Industriual area. అక్కడ కార్మికులు వున్నారు. చేనేత పారిశ్రామికులు వున్నారు. రాజమండ్రిలో పెట్టారు, బెజవాడలో పెట్టాలన్నారు. గుంటూరులో పెట్టుతున్నారు. మా పట్టణంలో కూడ సూపర్ బజారు పెట్టాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

Smt. J. Iswari Bai :—Mr. Speaker Sir,

The Note of the Minister for Civil Supplies clearly admits the fall not only in the total area of cultivation but also the total amount of food-grains produced in the State. In 1962-63, the total area under food crop was 242 lakhs acres and the total food-grains produced was 71.63 lakhs tons. In 1966-67 the total acreage under food production was 218 lakhs acres and 62.40 lakh tonnes was the production. That means 24 lakhs acres have fallen short of cultivation and nearly 1 million tonnes of food-grains have not been produced. It has clearly justified the precarious food-grains position in Andhra Pradesh.

The hon'ble Minister has not shown as to how much acreage is under rice, how much acreage is under maize, how much is jawar and how much is under various pulses. In view of the uncertainty of food production to remove rationing from 1st April 1968 in the twin cities of Hyderabad and Secunderabad is ill-advised and unwarranted. Then from the point of view of the price index prevailing in the twin cities to remove rationing is not at all justified. In January 1965 the price index was 736 and the price index in December is 1009. As per the simple theory of supply and demand Price index is the barometer to judge and verify the actual quantum of food production in the State or in the country. We keep the theories about inflation. The essential factor governing price level is the total amount of food production. The price index in the State analyses the rosy picture painted about it in the State. Instead of removing rationing the Government should direct the ration-shop keepers to sell rice at regular price by purchasing rice in the free market. This can assure a fair price to the consumer and the gaurantee of the net supply price at the minimum. Otherwise, it has always been our experience that the rationing has always resulted in hoarding of food-grains shortage of food products. Nevertheless, the Food Corporation of India cannot be trusted to maintain the price of food-grains and gaurantee assured supply to the consumer in the twin cities since it is a white-elephant with so many over-head charges and paying higher charges for the food-grains. దీనిపైన రెండు మాటలు చెప్పాలనుకొంటున్నాను. ఒక ప్రక్క వర్షాలు పడకుండా వుంటే పంటలు పండలేదు అంటున్నారు. మరో ప్రక్క రేషనింగు తీసేస్తాం అంటున్నారు. బంఫర్ స్టాకు పెట్టుకొన్నారా? 1953 లో ఇలాగే రేషనింగు తీసేయాలనుకొన్నాము. At that time here Dr. Chenna Reddy was the Minister. రాజు గారు కూడా వున్నారనుకోండి.

శ్రీ బి. వి. రాజు:—మూడు నెలల బంపర్ స్టాక్ పెట్టించాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్:—ఆనాడు చెన్నారెడ్డి గారు కోటి రూపాయలు తీసికొని బియ్యం కంట్రోల్ చేశారనే రూమర్స్ వచ్చాయి. అలాంటి రూమర్ ఈనాడు రాజుగారిపై ఎక్కడ వస్తాయోనని నా భయం.

శ్రీ వి. బి. రాజు:—మీనయు వుంటే అటువంటి టైటిల్ వస్తుంది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్:—అటువంటిది రాకూడదు. రేషనింగ్ తీసేస్తే ధరలు పెరుగుతాయి. ధరలు పెరిగినప్పటికీ అదే ధరకు అమ్మేట్లు చూడాలి.

శ్రీ వి. బి. రాజు:—City కి బైట నుండి బియ్యం వస్తే ధర పెరుగుతుందా ఆపితే ధర పెరుగుతుందా? కన్సంప్షన్ ఎక్కువైతే ధర పెరుగుతుంది. ఆపితే ధర పెరుగుతుంది. నీరు ప్రవహిస్తుంటే వరద ఎక్కువ కాదు. బైట నుండి బియ్యం రావచ్చు అంటున్నాము. ఇక్కడ ఇవ్వవచ్చు అంటున్నారు.

శ్రీ ఎ. మాధవరావు:—పుట్టి 560 రూపాయలు అయింది

శ్రీ పి. బి. రాజు:—బియ్యం ధర పెరిగిందంటే సరిహద్దుల్లో ఆటంకం తీయబంవల్ల కాదు. మిగిలిన వాటి ధరలతో పాటు it finds its level. ఒక వైపు రిస్ట్రిక్షన్స్ పెట్టటం వల్ల కరప్షన్ ఎక్కువయిందంటున్నారు. రిస్ట్రిక్షన్ తీసేస్తే వద్దు అంటారు. నాకు మంచి సలహా చెప్పండి

శ్రీ జి. శివయ్య:—రైతులకు దొరకడం లేదు. మధ్య వ్యాపారస్తులు పెంచుతున్నారు. రైతులకు గిట్టుబాటు లేదు.

శ్రీ పి. బి. రాజు:—ఇదికూడా నేను assure చేస్తున్నాను ఎవరైనా తీసుకవచ్చి hard చేసి stock చేసి ధర పెంచాలని ప్రయత్నం చేస్తే, they will be doing it at their own peril, because I am keeping the requisitioning orders with the Government. At any time we will requisition the stock saying that we distribute the whole thing.

శ్రీ ఎ. మాధవరావు:—నేను ఒకటి అడుగుతున్నాను. 460 రూ. లకు మిల్లరుకు ఇచ్చేటప్పుడు, మీరు ఎంతకు తీసుకొంటున్నారు. మిల్లరుకు ఎంత లాభం ఉంటుంది. 560 రూపాయలకు ఇప్పుడు అమ్మకం జరుగుతూ ఉంటే. ఈ పరిస్థితి తమరు ఎప్పుడైనా గమనించారా?

శ్రీ సి వి. కె. రావు:—మంత్రిగారి మాటలన్నీ ఉత్తరకుమార ప్రగల్భాలండి.

Mr. Deputy Speaker :—I think you have finished your speech.

Smt. Eswari Bai :—I have not finished my speech. They are taking my time. I am not the Speaker. That is your business You should stop them.

Mr. Deputy Speaker :—Unless you sit, they would not get up.

Smt. J. Eswari Bai :—That is none of my business.

Mr. Deputy Speaker :—Please continue your speech.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—సరే రాజుగారు చెప్పారు గదా అటువంటి అవకాశము నేను ఇవ్వనని, మీ దగ్గర three months నుండే మేము పెట్టుకొన్నాము, bumper stock మీ దగ్గర ఉన్నదని. That is very nice, Sir. ఎందుకంటె 52 లో ఎటువంటి ఇబ్బందులు ప్రజలకు జరిగినాయో, ధరలు మితిమీరి పోయినాయి. అటువంటిది ఇప్పుడు జరగకూడదు. ఆ తరువాత no kerosene oil, Sir. దీన్ని గురించి నేను ఒక short notice question కూడా పెట్టాను. The Total no of persons involved in the violation of various controls is 1,437, out of a population of about 37 millions. Out of the total quantity of 1,81,630 tons of kerosene supplied to Andhra Pradesh, the kerosene seized either by the Government officers or by the Police for violating essential commodities is only 330 tons of kerosene.

Rice కు మొదలైనవాటికి ration ఏ విధంగా పెట్టారో ఆ విధంగానే keresene oil కు కూడా cards పెట్టాలని కోరుతున్నాను. ఎందుకంటె, kerosene oil విషయంలో. ఏదో గొప్పలు చెప్పుకొంటున్నారు, 1437 black market cases పట్టారట ఎవరిని పట్టారు ఒక gallon వాళ్లనా, ఒక సీసా వాళ్లనా; ఒక tin వాళ్లనా? పెద్ద పెద్ద వాళ్లను పట్టలేదు గాని చిన్నచిన్న వాళ్లను పట్టారు. ఇది ముఖ్యంగా Supply Minister అంటేవారికి తెలిసివుండాలి. ఈ నాడు మా ప్రజలవద్దకు పోయి చూడండి, Furlongs కొలది క్యూలో నిలబడి ఉంటారు Middle class families వాళ్లుకూడ డబ్బాలు పట్టుకొని బిచ్చగాల్లు మాదిరి రోడ్లలో ఆ ration shops వద్ద నిలబడి ఉంటారు మీరు ఎప్పుడైన surprise visits చేశారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. చాలా బాధలు పడుతు తున్నారు. ఇంకొకటి Minister గారికి చెప్పవలసి యుంటుంది. Three month bumper stock కూడా extra గా పెట్టుకొంటేనే బాగుంటుంది. అది ఆలోచన చేయాలిగదా వారు మినిస్టరు అయిన తరువాత, ఈ నాడు ఎంతో బాధగా ఉన్నది ఈ కిరసనాయిలుగురించి. separate గా ఒక shop పెట్టండి దీనికొరకు cards issue చేయండి. దీట్లోకూడ black market జరుగుతుందంటే ఇప్పుడు rations విషయం ఎట్లా ఉన్నదంటె, ఈward No. ఆ shop నుండి తెస్తేవారు ఇక్కడే తీసుకోవాలి, వేరే చోటతెసుకొనే అవకాశంలేదు. కాని ఇప్పుడు కిరసనాయిల్ విషయంలో ఒకే దినంలో ఇక్కడ తీసుకొంటారు, ఇంకొక చోటకూడ తీసు కొంటారు. ఆ విధంగా black market జరుగుతుంది. ఈ నాడు మనమేమో ఈ నాడు gas stove ను use చేసే position లో లేము. అటువంటప్పుడు, easy గా ఉంటుందని kerosene oil stove use చెస్తున్నారు.

(Mr. Deputy Speaker: called another member to speak)

Smt. T. Eswari Bai :- I protest.

Mr. Deputy Speaker: —No protest could be lodged here.

Sri V.B. Raju :—Sympathy for a lady memb r.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మీరు time ఇవ్వకపోతే, on this issue Sir, నేను walk out అవుతాను.

Mr Deputy Speaker:—All right.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: —ఎందుకంటె, నాకు రావలసిన time నాకు రాలేదుకదా. మీరు నా time అంతా తీసుకొన్నారు.

Sri V. B. Raju:—Simpathetic attitude should be taken, Sir.

Mr. Deputy Speaker;—If she withdraws her word of protest.

Sri V. B. Raju.—She will withdraw it. She meant nothing in it.

Mr. Deputy Speaker :—Then, it is all right,

NAGARJUNASAGAR RIGHT CANAL UNIT·

CATEGORY-WISE RETRENCHMENT DETAILS AS
RIGHT CANALS UNIT.

| Ministerial Establishment | | | Class IV Employees. | Work charged Employees | | | | Remarks. |
|---|---|---|---|---|---|---|---|---|
| LDCs. | Typists. | Attenders | | Highly skilled | Skilled | Un-skilled | NMR workers. | |
| 8. | 9. | 10. | 11. | 12. | 13. | 14. | 15. | 16. |
| — | 2 | 1 | — | — | — | — | — | |
| 1 | 1 | — | — | — | — | 124 | — | |
| — | 1 | — | 2 | — | 6 | 73 | — | |
| — | — | — | — | — | — | — | — | |
| — | — | — | — | — | — | — | — | |
| 3 | — | — | — | — | — | — | — | |
| 4 | — | — | — | — | — | — | — | |
| 2 | — | — | — | — | — | — | — | |
| 5 | 1 | — | — | — | — | — | — | |
| 5 | 2 | — | — | — | — | — | — | |
| 1 | — | — | 1 | — | — | — | — | |
| 5 | 1 | — | 3 | — | — | — | — | |
| 6 | — | — | 2 | — | — | — | — | |
| 9 | — | — | 3 | — | — | 1 | — | |
| 2 | 1 | — | 1 | — | — | 10 | — | |
| — | — | — | — | — | — | — | — | |

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఆ విధంగా ఈ నాడు మనమంతా stoves use చేస్తున్నాము. అంతే కాకుండా ఈనాడు పోలీసువాళ్లు cycle మీద పోయే వాళ్లను పట్టుకుంటారు. Light లేదని వాళ్ళు ఏమో కిరసనాయిల్ దొరకక light వెలిగించుకోలేక పోతున్నారు. ఈ పోలీసులు పట్టుకోవడంవలన, పనలకు పోయేవాళ్ళు తమ పనులకు పోలేక, పిల్లవాళ్ళు తమ స్కూల్సుకు colleges కు పోలేక ఇబ్బందులు పడుతున్నారు. కనుక అటువంటి కేసులు పట్టుకోకుండా చేయాలని, ఆ విధంగా మంత్రిగారు ఈ House లో announce చేయాలని కోరుతున్నాను. ఎందుకంటె కిరోసిన్ ఆయిల్ లేదు కాబట్టి పోలీసువాళ్ళు అటువంటి కేసులు పట్టే అవసరం లేదు. Police వాళ్లకు ఈ విధంగా ఒక letter ఇక్కడ నుంచి పంపించాలని కోరుతున్నాను. ఇంకొకటి—Now coming to the export of maize in the State of Andhra Pradesh in the name of Dt. Co-op. Marketing Societies, maize is being exported to up-country towns like Calcutta, Lucknow, Allahabad, etc at exhorbitant price. The producer is not at all allowed to export maize. The Dt. Co-op. Marketing Society does not consist of the primary producer but influential businessmen and politicians and people of the ruling party in the districts. They actually purchase a quintal of maize for Rs. 65 or Rs. 70 and pass on bogus receipts for about Rs. 110 or more. Then the exp rt to the so called Dt. Co op. Marketing Societies in the up country towns for Rs. 125 or so and the Dt. C. Ms. are no other than the big black-market business places which in their turn sell maize at Rs. 175 a quintal. దీనినిగురించి కొన్ని మాటలు చెప్పాలనుకొంటున్నాను. బీదరైతు పండిస్తున్నాడు. వాడిదగ్గర తీసుకొనేది ఎమి? 65-70. ఈనాడు గోపాలకృష్ణయ్య గారుకూడా question వేస్తే దానిపైనకూడా వచ్చింది. 55 కు గవర్నమెంటు తీసుకొంటుంది. Demand లో ఒకటి ఇస్తారు, question లో ఒకటి ఇస్తారు. మరి మినిష్టర్లకేమీ Rules and regulations ఏమీ లేదు, ఇష్టం వచ్చిన ధరలు ఇస్తూ వుంటారు. నిజంగా చూస్తే. పండించిన రైతులకు ఏమీ లాభములేదు. మధ్య వుండేటటువంటి black-marketeers మాత్రం లాభం పొందుతున్నారు. కాబట్టి అటువంటి restrictions పెట్టకుండా రైతు తాను స్వయంగా తను ఎంతకు అమ్ముకోవాలో అంతకు అమ్ముకొనేటటువంటి పద్ధతిని అవలంబించాలని నేను చెప్పుతున్నాను.

श्रीमती ईश्वरी बाई :–शहर में राशन में १०७ पैसे खीलो से यह चावल मिल रहा है। जरा देखिये यह कितना बेमजा है। इस को खा भी नहीं सकते

شری وی - بی - راجو— آپ کو معلوم ھونا چاھئے کہ یہ نیا چاول ھے

श्रीमती ईश्वरी बाई :–इस से बहेस नहीं है कि यह नया हैं या पुराना है।

شری وی - بی - راجو — کلاسیفیکیشن میں پرانا یا نیا نہیں ھے-

Classification is not new and old. As a good house-wife you must have known how to cook rice.

Smt. J. Eswari Bai :—Yes. राजु साहब तो नस लोगों के लिये मां हैं।

Sri V. B. Raju :—I am not going to give the container back.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఇంట్లో తల్లి ఎట్లాగు ఉంటుందో అట్లాగే ఈరోజు Minister గారుకూడా తల్లిలాగా, ప్రతి ఒక్కరికి ration దొరుకుతున్నదా, బియ్యము దొరుకుతున్నదా, కిరసనాయిల్ దొరుకుతున్నదా అనేది చూడాలి. ఇంటిలో తల్లి ఏది చేసినాకూడా అందరికి సరిసమానంగా పెట్టి తనుకూడా ఏదో తింటుంది. కాని ఆవిధంగా ఇక్కడ చెయ్యడంలేదే. ఇది కొత్తబియ్యమా, పాత బియ్యమా ఎటువంటి బియ్యమో చూడండి.... మంత్రిగారు నవ్వుతున్నారు, మాకు బాధ కలుగుతున్నది. మేము 107 రూపాయలు పెట్టి ఎక్కడ కొంటాము. తెలంగాణా rice ఉన్నప్పుడు, ఆ rice మీకు తెలంగాణాలో ఎందుకు యివ్వ కూడదు? సరిపోనప్పుడు ఉన్నంతలో యివ్వాలి, తరువాత వేరే యిస్తే సరిపోతుంది.

Sri V. B. Raju :—I assure that I am not getting a single grain from Andhra. I am getting Telengana grain to feed the City.

Smt. J. Eswari Bai :—No, Sir. This is my protest. We are not getting Telengana rice.

శ్రీ వి. నారాయణమూర్తి (పెద్దాపురం) :—అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వ విధానం—ఇంట్లో ఈగలమోత, బయట పల్లకీమోతవలె ఉన్నది. మన రాష్ట్రంలో పండిన బియ్యం మన ప్రక్క రాష్ట్రంలో తక్కువ ధరకు దొరుకుతుంటే మన రాష్ట్రంలో హెచ్చు ధర యిచ్చి కొనుక్కోవలసి వస్తోంది. పంచదార విషయంలో కూడబయట దేశాలకు పంపేది తక్కువ ధరకు మనరాష్ట్రంలో హెచ్చుధరకు అమ్ముతున్నారు. ఇప్పుడు కంట్రోల్స్ రేషనింగ్ ఎత్తి వేస్తే యీ ప్రభుత్వ విధానం చాల ప్రమాదకరమైనటువంటిది. ఈ రోజు ఉత్పత్తి అధికం అయినది, ధరలు తగ్గినవి అంటున్నారు. అది వాస్తవంకాదు. గతంలో మనకు అనుభవం ఉన్నది. పంటలు వచ్చిన తరుణంలో ధరలు తక్కువగా ఉండి మార్చి, ఏప్రిల్, తరువాత ధరలు పెరుగుతూ ఉంటవనేది మనయొక్క అనుభవం. ఈ పరిస్థితులలో యిప్పుడున్న రేషనింగ్ తొలగిస్తున్నారు. అదివరకే జనవరినుంచి లింక్ షాప్స్ ఎత్తి వేశారు. ఈ నాడు సికిందరాబాదు, హైదరాబాదు, విశాఖ పట్టణాలలో రేషనింగ్ ఎత్తి వేయబోతున్నారు. ఇది ఎవరిలాభం కోసం? పంట వచ్చే తరుణంలో ధరలు తక్కువ ఉండి, స్టాక్సు రైతులనుంచి వ్యాపారస్థులకు, మిల్లు యజమానులకు పోయిన తరువాత ధరలు పెరుగుతాయి. ఈ ప్రభుత్వ విధానం మిల్లు యజమానులకు వ్యాపారస్థులకు లాభం కలుగ జేసేదిగా ఉన్నది తప్ప ప్రజలకు మేలు జేసేదిగా లేదు. పంచదార విషయంచూస్తే రాష్ట్రంలో ఉన్న అమెరికా మొదలైన పంచదార దేశాలకు ఎగుమతి చేయడం తక్కువ ధరలకు అమ్మడం, యిక్కడ ఉండే మిల్లు యజమానులకు సబ్సిడీలు చెల్లించడం, యిది ఎలాంటి విధానం? ఇది తప్పుడు విధానం. పంచదార విషయంలో కొంతకంట్రోలు ధరకు ఇవ్వడం అదికూడ అర కిలో పావు కిలో, మాత్ర మేయిస్తున్నారు. కుటుంబానికి

కావలసినది సప్లై చేయకపోవుటవలన అదనంగా కావలసిన దానికి free-market లో కిలో మూడున్నరకు నాలుగున్నరకు కొనుక్కోమనడం—యిది తప్పుడు మార్గాలకు గురి చేస్తున్నది. కంట్రోల్సు, రేషనింగు ఎత్తి వేసి, free market ప్రవేశ పెట్టడం కేవలం మిల్లు యజమానుల లాభాల కోసమే చేస్తోంది. గతంలో యీ విధంగా తొలగించడం మళ్ళీ కంట్రోల్సు విధించడం ప్రభుత్వం చేసింది. అటువంటి పరిస్థితులు తిరిగి రాకుండ చూడాలి. ఈ నాడు కంట్రోల్సు తొలగించడానికికూడ ప్రభుత్వచేతుల్లో నిలవలు ఉన్నవా? లేవు. 10 లక్షల టన్నులు సేకరిస్తామన్నారు. వాస్తవానికి చూస్తే యిప్పటికి సేకరించింది 3 లక్షల 25 వేల టన్నులని చెబుతున్నారు. ప్రభుత్వ చేతుల్లో నిలవలు లేకుండా, సేకరణ విధానం కొనసాగించకుండ, తన లక్ష్యం 10 లక్షల టన్నులు సేకరించకుండ రేషనింగ్ తొలగిస్తే ప్రజలను కేవలం బ్లాక్ మార్కెటీర్సుకు, మిల్లు యజమానుల దోపిడికి గురిచేయడం అవుతుంది. ఈ ధరలు పెరుగుతుంటే సిబ్బంది కరువు భత్యాలు, వేతనాలు పెంచవలసిన అగత్యం వస్తోంది, అందువల్ల ధరలు పెరగకుండ చూడవలసిన బాధ్యత ఉన్నదని ప్రభుత్వ రిపోర్టులో ఉన్నది. కాని ప్రభుత్వం చెప్పేదానికి, ఆచరణలో చేసేదానికి సంబంధం లేదు. ప్రభుత్వం తయారుచేసే జీవన వ్యయసూచిక తప్పుడు తడకలుగా ఉంటున్నది. ప్రభుత్వ కంట్రోలు రేట్సును తీసుకొని ఆ ప్రకారం లెక్కలు తయారు చేస్తున్నారుగాని బయటవున్న రేట్సు లెక్కలోకి తీసుకొని జీవనవ్యయ సూచికలు తయారు చేయుటలేదు. ఇప్పుడు యీ కంట్రోల్సు, రేషనింగు తొలగించే తప్పుడు విధానం ప్రమాద పరిస్థితులకు దారి తీస్తుంది. ప్రభుత్వం తగినంత నిలవలు చేతుల్లో పెట్టుకొనుటకు ధాన్య సేకరణ జరిగిన తరువాత, అప్పుడు రేషనింగ్ తొలగిస్తే బాగుంటుంది; ధరలు పెరిగితే అదనపు స్టాకు విడుదలచేసి సరైన పరిస్థితులు క్రియేట్ చేయవచ్చును; అదుపులో ఉండవచ్చును ఇప్పుడు యీ ప్రమాదమైన విధానం అవలంభించుట మంచిది కాదని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్షా, ఈ ఆహార సరఫరా శాఖకు సంబంధించి మన రాష్ట్రంలో ముఖ్యంగా ప్రతి యొక్కరి దైనందిన జీవితంలో ప్రధాన ఘట్టముగా పరిగణిస్తున్నాము. దీనికి ప్రభుత్వం తన గుప్పెట్లోకి తీసుకొనడం మొదటి తప్పు. ఎవరి ఇండ్లలో వారు వంట చేసుకొని తమతమ కుటుంబాలకు పోషించుకొనుట ఎంత సులువుగా ఉంటుందో, అదే సందర్భంలో అందరిని ఒక ఇంటికి భోజనానికి పిలవడం ఎంత కష్టమో అందరికీ తెలుసు. అటువంటి విధానం వల్ల యీ దేశంలో కంట్రోల్సు ప్రజలను బ్లాక్ మార్కెటీర్సు దొంగ వ్యాపారస్థులు, అబద్ధకోరులుగా సృష్టించడానికి ప్రత్యేక ప్రాతిపదిక అని ఎప్పుడో మహాత్మా గాంధిగారు చెప్పారు. కాని కల్లు అంగళ్లు తీసివేయాలని, మద్యపాన నిషేధం ఉమలు జరుపాలన్నప్పుడు గాంధిగారి సూక్తులను ముందుకు తెస్తారుగాని కంట్రోల్సు విషయంలో గాంధి గారు చెప్పినది ఖాతరు చేయడం లేదు. మొట్టమొదట మన దేశమునకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ప్రధాని

నెహ్రూ టైములో కంట్రోల్సు రద్దుకు మహాత్మ గాంధీగారు నిరశన వ్రతం పట్టినారు, దానికి తట్టుకోలేక కాంగ్రెసు ప్రభుత్వం, కంట్రోల్సును రద్దు చేసినట్లు యీ ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలి. అలాగే రాజాజీ మద్రాసులో ముఖ్య మంత్రి పదవిని స్వీకరించినప్పుడు, దేశం అంతా కంట్రోల్సు తీయడానికి భయపడుతున్నప్పుడు ధైర్యంతో, ప్రజలకు యిబ్బందులు తొలుగుతాయనే విశ్వాసంతో కంట్రోల్సు తీసేస్తే రెండు మాసాలలో ఆహార ధాన్యాల ధరలు తగ్గి ప్రజలకు ఎంతో మేలు కలిగిందనేది మన ప్రభుత్వానికికూడ తెలుసు. రాజాజీకూడ కాంగ్రెసు పెద్దలు, కాంగ్రెసుకు ఎంతో సేవచేశారు, గాంధీజీ అనుంగు సహాయ కారిగా ఉండినవారు. నేడు దేశంలో ఉన్న విజ్ఞాన వేత్తలలో, రాజకీయ వేత్తలలో వారు ప్రధాన పురుషులు. వారుకూడ యీ కంట్రోల్సును తీసివేసి దేశానికి మార్గదర్శకత్వం చూపెట్టినారు. గాంధీజీ అంతరించిన తర్వాత యీ కంట్రోల్సు విధానం కాంగ్రెసును పెద్దగా పట్టుకొంది. దేశంలో వ్యాపారస్థులను తన గుప్పెట్లోకి తీసుకోని తమకు కావలసిన బంధుమిత్రులకు, లైసెన్సులు, కోటాలు యిచ్చుకొని వారిని ఆ వ్యాపారాలు చేసుకోమని, లాభాలను సంపాదించుకోమని ప్రజల దైనందిన జీవితాన్ని దిగ్బంధనచేసి వారి ఆర్థిక సౌలభ్యం అంతా తమ వారికి పంచిపెట్టడానికి యీ కంట్రోల్సు, పర్మిట్సు విధానం ఉపయోగపడుతున్నది గాని, నిజంగా ప్రజా బాహుళ్యానికి కంట్రోల్సు ఎంత మాత్రం ఉపయోగపడుటలేదు. ఇది అనేక సందర్భాలలో మనం చవిచూస్తున్నాము. మనం ప్రతిరోజు అనుభవిస్తున్నాము దేశంలో ఆహారధాన్యాల కొరత ఉన్నదని, యీ కంట్రోల్సు తీసివేస్తే ఏదో ప్రళయం వస్తుందని ప్రభుత్వం తప్పుడు అభిప్రాయంలో పడినందువల్లనే కాకుండా తమవారికి ఉన్న ఉద్యోగాలు ఊడిపోతాయనే భయంతో యీ కంట్రోల్సు ఉండాలని అంటున్నారు. ఇది మనం ప్రతిరోజు భుజించేటపుడు, నీళ్లు త్రాగేటపుడు యీ ప్రభుత్వాన్ని తలచుకొనే భాగ్యం కలిగిస్తున్నదే తప్ప వేరే మేలు కలగటంలేదు. ప్రభుత్వయొక్క జోక్యం లేకుండా ఒక పూట భోజనం చేయుటానికి కూడ యీ దేశంలో భారతప్రజలు 20 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాతకూడ నోచుకోలేని స్థితిలో బ్రతికిఉన్నారంటే అంతకన్నా సిగ్గు అయిన పని మరొకటి ఉండదు. తన తిండ తాను తినటానికి అవకాశం ఉన్నప్పటికీ అన్నదాతగా పేరొందిన మన ఆంధ్రరాష్ట్రంలో ఆహారపరిస్థితిని ఛిన్నాభిన్నంచేసి, జోనల్ సిస్టమ్ అని పెట్టి ఒకచోటనుండి ఇంకోచోటికి రైతులు పండించిన ధాన్యాన్ని తీసుకుపోవటానికి అమ్ముకోటానికి అతనికి అధికారం లేకుండా చేసి, తను తినటానికి అధికారం లేకుండా చేసి వ్యవహరించటానికి యీ ప్రభుత్వానికి ఎట్లా నైతికమైన హక్కు వచ్చిందని అడుగుతున్నాను. ఇవాళ రైతు తను పండించిన ధాన్యం ఎంతో తెలుపుకోకపోతే అతడు నేరస్థుడు అవుతున్నాడు. దేశంలో ఎంతోమంది వ్యాపారస్థులు వ్యాపారం చేస్తున్నారు. కాని రైతు ఎంతో కష్టపడి పండించుకొన్న ధాన్యాన్ని అమ్ముకొనే హక్కుగాని, అనుభవించే హక్కుగాని లేకుండా చేసే అధికారం యీ ప్రభుత్వానికి ఎట్లా సంక్రమిస్తుందని అడుగుతున్నాను. ప్రజల యొక్క జీవితాన్ని ధ్వంసం చేస్తూ, బ్లాక్ మార్కెట్ దారులను, అవినీతిపరులను

ప్రోత్సహిస్తూ ప్రభుత్వం దేశంలో నైతిక స్థాయిని రోజురోజుకు దిగజారేటట్లు చేస్తున్నది. దయచేసి ప్రభుత్వం యీ కంట్రోలు విధానాన్ని పునరాలోచించాలని కోరుతున్నాను. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో ఉన్న గ్రామాలను బెల్ట్ ఏరియా అని సృష్టించినందువల్ల రాష్ట్రసరిహద్దులలో ఐదుమైళ్లవరకు ఉన్న గ్రామాలలో ప్రజలు పడుతున్న యమయాతనలు ఇంతింత కాదు. తాము భారత దేశంలో కాదు ఉండేది. ఎక్కడో చైనా బోర్డర్‌లో ఉన్నట్లుగా వారు భావిస్తున్నారు. చైనా ప్రభుత్వం వచ్చినాకూడ ఇంతకంటె ఘోరంగా ఉండదేమోనని వారికి ఒక్కొక్కప్పుడు అనిపిస్తున్నది. రైతు తను పండించిన పంటను తన ఇంటికి తీసుకుపోవాలన్నా తహశీల్‌దార్ పర్మిట్ కావాలి. తమ కుటుంబ పోషణకు 20 కి. పైబడి తీసుకుపోవాలన్నా తహశీల్‌దార్ పర్మిషన్ కావాలి. రైతులు మిల్లులకు ధాన్యం తీసుకుపోయి బియ్యం చేసుకోవాలన్నా, బియ్యం పిండి చేసుకోవాలన్నా 20 మైళ్లు దూరంలో ఉన్న తాలూకా హెడ్ క్వార్టర్స్‌కు పోయి తహశీల్‌దార్ నుండి పర్మిషన్ తెచ్చుకోవాలంటే అందులో ఎంత విడ్డూరం ఉన్నదో మీరు ఆలోచించండి. ఇట్లా ప్రజలను కష్టపెట్టటానికి, ఇబ్బంది పెట్టటానికేనా, ప్రజలు మీకు వోట్లు ఇచ్చి ఇక్కడ ప్రభుత్వంలో మిమ్మల్ని కూర్చోబెట్టటం? ఆ కష్టపడేవారికి కాస్తసుఖవు కలిగించటానికి, వెసులుబాటు కలిగించటానికి మీరు అధికారం ఇచ్చారుగాని వారిని తోలుబొమ్మలులాగా ఆడించటానికి మాత్రం కాదని మీరు గుర్తించాలని ప్రార్థించుచున్నాను. ఆ రైసుమిల్లుల పైన లెవీవిధానం పెట్టారు. రాయలసీమ జిల్లాలు తరుగు జిల్లాలు. ఎవరైనా ఒక మూట అరమూట వడ్లు తీసుకువస్తే, వాటిని బాడుగకు బియ్యంగా మార్చే చిన్న రైస్‌మిలులు అవి. వాటిమీద లెవీ పెట్టారు. కృష్ణా గుంటూరు జిల్లాలలో ఉండే మిల్స్ ఎంత బియ్యం ఇవ్వాలని నిర్బంధం పెట్టారో, అంత బియ్యమే వీరు కూడ ఇవ్వాలని పెట్టారు అసలు యీ రైస్‌మిల్స్‌కు వచ్చే ధాన్యమే అంతంత మాత్రంగా ఉంది. అటువంటప్పుడు వారు బియ్యం లెవీ ఇవ్వాలంటే—అసలు రైతులు ఆ మిల్లులకు పోవటమే మానివేశారు. ఇపుడు ఆ మిల్స్ అన్నీ మూతపడ్డాయి. 30, 40 వేలు మిల్లులు కట్టుకొని వాటినే జీవనోపాధిగా కలిగిన మిల్లర్స్ అందరు యీనాడు గోల పెడుతున్నారు. లెవీవిధానం రాయలసీమలో మీరు ప్రవేశపెట్టటంకన్నా అన్యాయమైన పని రాష్ట్రంలో ఇంకొకటి ఉండదు. ఇప్పటికైనా ఆ విధానాన్ని తొలగించి వారికి జీవనోపాధి కల్పించమని నేను మనవిచేస్తున్నాను. చక్కెరపై కంట్రోలు తీసివేయదలచుకొంటే పూర్తిగా తీసివేయండి. లేకపోతే పూర్తిగా కంట్రోలు ఉంచండి. అంతేకాని సగం కంట్రోలు ఉంచినందువల్ల వ్యాపారస్థులకే ప్రయోజనంగాని, ప్రభుత్వానికి లాభం లేదు. ఇటు ప్రజలకు అంతకంటె సౌకర్యంలేదు. ఇట్లాంటి తప్పుడు విధానం అనుసరించటంకంటె ధైర్యం చేసి, సాహసించి కంట్రోల్సు రద్దు చేస్తే రాజుగారిని ఆంధ్రరాష్ట్ర ప్రజలు అభినందిస్తారు. శ్లాఘిస్తారు. వారి కీర్తి ప్రతిష్టలునిలుస్తాయి. కాబట్టి యీ కంట్రోలు విధానం పునరాలోచించాలని మంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను. రాష్ట్రంలో చెక్‌పోస్టులుపెట్టి మనరాష్ట్రంనుండి బియ్యం బయటకు పోనివ్వకుండా నిలుపుచేస్తున్నారు. ఈ చెక్‌పోస్టులు పలుకుబడి కలిగినవారు

దొంగతనంగా వ్యాపారంచేసుకొని డబ్బు సంపాదించుకొనటానికి సహాయపడుతున్నాయి. తప్ప, నిజంగా చెక్ పోస్టులు ఇతర రాష్ట్రాలకు బియ్యం పోవటాన్ని అరికట్టటంలేదని నేను రుజువు చేయగలను. కాబట్టి చెక్‌పోస్టులవల్ల లాభంలేదు. అక్కడ ఉన్న ఆఫీసర్స్‌కు, కాంగ్రెస్‌కు సంబంధించిన వారికి పలుకుబడి పెంపొందింపజేయటానికి యీ చెక్‌పోస్టులు చేయూతగా ఉపయోగ పడుతున్నవిగాని దేశానికి ప్రజలకు యీ చెక్ పోస్టులవల్ల లాభంలేదు కాబట్టి ఇవి కూడ రద్దు చేయాలని నేను ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. యస్. నారాయణ (సికిందరాబాదు) :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తున్నాను. జంటనగరాలలో బియ్యంపై రేషనింగ్ తీసివేయటానికి ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైన నిర్ణయమని నేను భావిస్తున్నాను. ప్రభుత్వం కాస్త దృఢనిశ్చయంతో యీ నిర్ణయాన్ని చేసినారు. దీనివల్ల కొంత రిస్క్ తీసుకొనటానికి ప్రభుత్వం సిద్ధపడిందని తేలుతుంది. ఇది సబబుఅయినది. సరైనది అని నేను అభిప్రాయపడుతున్నాను. కొన్ని రోజుల క్రితం మంత్రిగారు సిటీకి చెందిన లెజిస్లేటర్స్‌ను పిలిచి సమావేశపరచినపుడు మేము యీ అభిప్రాయాన్ని తెలియజేసినాము. 400 రు. పైన ఆదాయం ఉన్న వారికి తీసివేసి, లోయర్ ఇన్‌కమ్‌గల గ్రూపుకు కొంతకాలం ప్రొటక్షన్ ఇవ్వటం అవసరమని అనుకొన్నాము. కాని ప్రభుత్వం ఆ విధంగా కాకుండా ఈ నిర్ణయంచేసి, రైస్‌ను మాత్రం రేషనింగు ఆర్టికల్స్ నుండి తీసివేసినారు. రైస్ షార్టుసప్లయి ఉన్నప్పుడు అందరికి దొరికేపరిస్థితి లేనపుడు రేషనింగుపెట్టి ఉన్నదానిని అందరికి సక్రమంగా సరఫరా చేయుటమే దీనియొక్క సిద్ధాంతము. మనరాష్ట్రంలో బియ్యం సర్‌ప్లస్‌గా ఉన్నప్పుడు నిజంగా ఇక్కడ బియ్యం కోసం రేషనింగ్ ఉండటం సమంజసమైనది కాదు. కాని సెంట్రల్‌గవర్నమెంట్ పాలసీ ననుసరించి ఇతర రాష్ట్రాలలో లోటు ఉన్నప్పుడు మనకు ఎక్కువ పండుతుంది కాబట్టి మనం ఇష్టం వచ్చినట్లు వాడుకొంటాము అనే పద్ధతి మంచిది కాదనే ఉద్దేశ్యంతో, దేశంలోని ఇతరులతో మనం కలిసిపోవాలనే అభిప్రాయంతో ఇక్కడ రేషనింగు ఏర్పాటు చేయటం జరిగింది. అంతేగాని నిజానికి మన దగ్గర రేషనింగ్ అవసరం లేదు. రేషనింగువల్ల చాలా ఇబ్బంది వస్తుంది. ప్రజలు చాలా కష్టనష్టాలకు గురైనారు. బియ్యం కంట్రోలు, రేషనింగు అనటంతోటి కరప్షన్ మొదలుఅవుతుంది. కాబట్టి రేషనింగు తీసివేయాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని నేను బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో రెండు మూడు విషయాలను గురించి ప్రభుత్వాన్ని హెచ్చరించ దలచుకొన్నాను. ప్రభుత్వం ఇపుడు తీసుకొంటున్న రిస్క్‌తోపాటు మరి కొన్ని నిర్ణయాలు కూడ చేయువలసిఉంది ముఖ్యంగా హోర్డింగు జరగకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఏదో మీరు బాధతప్పించుకోవటం కోసం యీ విధంగా రేషనింగు సడలింపుచేసి, హోర్డింగు జరగకుండా చూడకపోతే మాత్రం అది అరిష్టానికి దారి తీస్తుంది. మళ్ళీ మనం తేనిపోని కన్‌ఫ్యూజన్‌లో పడి ప్రజలు ఇబ్బందులకు గురికావలసివస్తుంది. కాబట్టి ప్రభుత్వం చాలా శ్రద్ధ తీసుకొని ఎవరూ హోర్డింగు చేయకుండా చూడవలసిన అవసరం ఉంది.

గాక. ధరలు విపరీతంగా పెరిగిపోకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఇవాళ బియ్యం ఫ్రీ మార్కెటు చేసినాము కాబట్టి వ్యాపారస్థులు తమ ఇష్టంవచ్చినట్లు బియ్యం అమ్ముకొంటాం అనే పరిస్థితి కాకుండా, దీనికి ఒక సెల్ ఏర్పాటుచేసి ధరలు ఏ విధంగా పెరుగుతున్నాయి. దానికి మనం ఏ విధంగా చర్యలు తీసుకోవాలి, అనే ఆలోచన ఎప్పటికప్పుడు యీ డిపార్టుమెంటులోని అధికారులు చేస్తూఉండాలని మనవిచేస్తున్నాను. దానిని ఎప్పటికప్పుడు ప్రభుత్వం గమనిస్తూ, దానికి కౌంటర్ పార్టుగా మీరు బఫర్ స్టాక్స్ కావలసినంత మీ దగ్గర పెట్టుకోవాలి. ఇవాళ మనం రేషనింగు మొత్తం తీసివేయటంలేదు. డి రేషనింగ్ జరగటంలేదు. గోధుమలు చక్కెరకు ఎట్లాగైనా రేషనింగు డిపార్టుమెంటు ఉండవలసినదే. ఆ మెషినరీ ఉండవలసినదే కాబట్టి వారు అవసరం వస్తే దొడ్డు బియ్యంగాని ఫైన్ రైస్‌గాని వెంటనే యీ రేషన్ షాప్స్ ద్వారా తిరిగి ప్రజలకు అందించే ఏర్పాట్లు ప్రభుత్వం వారు చేసుకొని దానికి సిద్ధపడి యీ రిస్క్ తీసుకొంటే అది సమంజసంగా ఉంటుందిగాని—ఆ ఏర్పాటు లేకుండా మీరు యీ రైస్‌ను రేషనింగు ఆర్టికల్స్‌నుండి తీసివేస్తే ప్రజలను బాధలకు గురిచేసినవారము అవుతామని మనవి చేస్తున్నాను. ఈ ఫుడ్ కార్పొరేషను ఒక వైట్ ఎలిఫెంటు మాదిరి తయారయి ప్రజలను పీడిస్తున్నది. దానియొక్క భారం యీ రోజు ప్రజలు భరించలేకుండా ఉన్నారు. ధరలు పెరగటానికి ఆ ఫుడ్ కార్పొరేషను కూడ ఒక కారణము. మంత్రిగారు ఆ విషయాన్ని శ్రద్ధగా గమనించాలని కోరుతున్నాను. Hyderabad లో rationing తీసివేసినప్పుడు విశాఖపట్టణంలో rationing ఉండడం ఏమాత్రం న్యాయంకాదు. ఏవిధమైన యిబ్బందులకు గురి అయినా, ఎంత నష్టానికి గురి అయినా అక్కడ పట్టణంలో ఉండే ప్రజలకు rationing తీసివేసి ఈ సౌకర్యాన్ని వారికి అందజేయవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. Sugar, Keroseneకు సంబంధించి పట్టణంలో చాల యిబ్బంది ఉన్నది ప్రజలు చాల కష్టాలకు గురి అవుతున్నారు. Kerosene short supply గురించి call attention notice ఇచ్చాను. Ration shops ద్వారా కిరసనాయిలు supply చేయడానికి ఏర్పాటుచేస్తే బాగా ఉంటుంది. Retail గా అమ్మడం లేదు. Black market చాల జరుగుతూ ఉన్నదని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఒక మాట మంత్రిగారి గురించి చెప్పాలి. 3, 4 మాసాల క్రితం వారిని కలుసుకొని rationing లో ఈ యిబ్బందులు ఉన్నాయి, మీరు ఏమి చేస్తున్నారు. మీరు active గా ఉండేటటువంటి, dynamic గా ఉండేటటువంటి మంత్రివర్యులు. మీరు ఈ విషయాన్ని తీసుకొని చేయలేకపోతున్నారు అని చెపితే, జనవరి తరువాత ఏ యిబ్బంది లేకుండా నేను చూస్తాను అని చెప్పినారు తెలంగాణాలో పండించే సన్న బియ్యమే నేను city కి యిస్తాను అని చెప్పినారు. వారు మాట నిలబెట్టుకొన్నారు. తెలంగాణాలో పండే సన్న బియ్యమును యిక్కడ యిస్తున్నారు. ఇప్పుడు rationing లో అంత యిబ్బంది ఏమి కనబడలేదు. ఈ విషయమై వారిని నేను అభినందిస్తున్నాను. ఈ నిర్ణయం వారు ధైర్యంగా చేసినారు. దానికి సంబంధించిన చర్యలు, హోర్డింగ్ కాకుండా ధరలు పెర

కుండా ప్రజలకు సౌకర్యం కలిగేటట్లు చేస్తారని మనవిచేస్తూ, ఈ అవకాశం కలుగజేసినందుకు మీకు కృతజ్ఞత తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—Declaration of stocks అని ఒక G. O. ఉన్నది. Levy ఉన్నతరువాత అది తీసివేశారా? యింకా అట్లానే పెట్టుకొని ఉన్నారా?

శ్రీ వి. బి. రాజు ;—అది బాగా ఉన్నది. సజీవంగా ఉన్నది. ఇంకా ఎక్కువగా ఉపయోగిస్తాము కూడ.

శ్రీ ఎ మాధవరావు :—అవసరం ఏమి అని అడుగుతున్నాను. ఎందుకంటె ఎకరాకు ఇంత అని చెప్పిన తరువాత దానివల్లవచ్చిన లాభం ఏమిటి? కాకపోతే బూజుపట్టినది అట్లానే ఉండాలని ఉద్దేశ్యమా? ప్రభుత్వం G. O. లు pass చేసేటప్పుడు —ఒక G. O వస్తుంది. అది ఎప్పుడో pass చేస్తారు. దానిని చూడరు. తరువాత మళ్ళీ దానికి అనుగుణ్యంగా ఏదో వస్తుంది.

శ్రీ వి. బి. రాజు :—Levy కి stocks కు సంబంధం లేదు. రైతే చేయనక్కరలేదు. Any individual who is stocking more than 25 quintals of rice has to declare that he is holding so much, and the Government has the right to requisition whenever the community needs it. Therefore, it is not the monopoly of anybody to stock it.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—Maximum stock యింతే ఉండాలని ఏదైన restriction ఉన్నదా?

Sri V. B. Raju :—Everybody has to declare. The Government must know.

శ్రీ ఎ. మాధవరావు :—మంత్రిగారు ఈ statement చేసేటప్పుడు ఒక విషయం మరచిపోయినారు. Declaration కావాలని కోరే రోజుకు levy లేనందువల్ల requisition చేయదలచారు అనే దానికి మీకు అవకాశం ఉండె. ఎవరెవరి దగ్గర ఎంత stock ఉన్నది తెలుసుకొనే దానికోసం ఆ రోజు వేశారు. దాని తరువాత యిప్పుడు లెవీలు వచ్చినాయి ఆ లెవీలు రెండు సార్లు మార్చారు. అందువల్ల నేను అడుగుతున్నాను. Declarations 15 రోజులకు ఒక తడవ ఎత్తుకుపోయి తాలూకా ఆఫీసులో యివ్వాలి. Levy ఉండే టప్పుడు దీని వల్ల వచ్చిన లాభం ఏమిటి? అది వారు విపులీకరిస్తే బాగా ఉంటుంది.

శ్రీ వి. బి రాజు :—This has nothing to do with levy. Levy ఎవరైతే యిస్తారో వాళ్ళు తక్కిన ధాన్యాన్ని వారి యిష్టం వచ్చినట్లు అమ్ముకోవచ్చు. వాళ్ళ మీద అంత ఏమి లేదు. Hoarders, they should not hold the community at ransom. కనుక Levy కి దీనికి సంబంధం లేదు. రెండవది 15 రోజులకు ఒక సారి పోయి declare చేయవలసిన అవసరం ఉన్నదా? దాని

విషయంలో నేను పరిశీలిస్తున్నాను. Representations వచ్చినాయి. ఒక suggestion ఉన్నది. ఒక సారి declare చేసిన తరువాత దానికి additions గాని subtractions గాని, అమ్మింది గాని. కలిపింది గాని ఉన్నట్లయితే మళ్ళీ information పంపించాలి. లేకపోతే అవసరం ఉండకూడదు. ఎందుకు ఈ విధంగా ఆలోచించకూడదు. రైతులను ఎందుకు యిబ్బంది పెట్టాలి అనే విషయాన్ని పరిశీలిస్తున్నాము.

శ్రీ ఎ. మాధవరావు :— $1\frac{1}{2}$ సంవత్సరంనుంచి ఆలోచిస్తున్నామ. దీనిని గురించి చాల మారులు representations చేశాము. మీరు ఇక్కడకూర్చున్నారు కాబట్టి ఆ బాధలు మీకు తెలియలేదు. Actual గా మేము అక్కడ చూస్తూ ఉండే పరిస్థితులు అలా ఉన్నాయి. చదువురానటువంటి వ్యక్తి, ఒక రైతు declaration పంపించకపోతే penalty ఎంతో తెలుసా ? Punishment ఏమిటో తెలుసా ? అట్లాంటప్పుడు ఎట్లా పంపిస్తాడు అనుకుంటున్నారు ? దానిని గురించి ఆలోచించకుండానే G. O. లు pass అవుతున్నాయి.

శ్రీ కె బుచ్చిరాయుడు :—రైతు levy యిచ్చిన తరువాత కూడ ఆఫీసర్స్ వచ్చి seals వేస్తున్నారు. ఉన్నధాన్యం అమ్ముకోనీయకుండా ఉండడం జరుగుతున్నది.

శ్రీ వి. బి. రాజు :—Levy యిచ్చిన తరువాత దానిని dispose చేసుకోవచ్చు. ఉద్దేశ్యం ఏమిటంటే— production, consumption రెండింటికి సంబంధం ఉండి తీరవలె. నేను produce చేస్తున్నానుగదా అని నేను దాచిపెట్టుకొనేటట్లయితే consumer ఏమి అయిపోతాడు ? It is not the purpose of the Government.

శ్రీ కె. బుచ్చిరాయుడు :—Government కావలసిన ధాన్యం తీసుకొన్న తరువాత ఉన్న ధాన్యాన్ని అమ్ముకోడానికి వీలు లేకుండా ఉన్నది.

శ్రీ కె. ప్రభాకరరావు :—ఇప్పుడు మినిష్టర్ గారు, levy యిచ్చిన తరువాత seal వేస్తున్నారు అంటే లేదు అని అంటున్నారు. Lot of harassment ప్రజలను పెట్టడం జరుగుతున్నది. తూర్పు గోదావరి జిల్లాలలో ప్రత్యేకంగా జరుగుతోంది ఈ విషయంలో ఆలోచిస్తాము అని మినిష్టర్ గారు అంటున్నారు. ఈ ఆలోచించడం కేవలం మినిష్టర్ గారు వారి officials కాకుండా ఆ జిల్లాలలో ఉండే పెద్ద పెద్ద రైతులను పిలిపించి వారితో సమాలోచనలు చేసి చేయడం మంచిది. ఎందుకంటె వారి యొక్క problems వారు చెప్పగలరు గాని. officials చెప్పే వాటిలో ప్రజలకు ఏ విధమైన తృప్తి ఉండదు. రైతులను పిలిచి వారితో consult చేసి చేస్తే బాగా ఉంటుందని కోరుతున్నాను.

శ్రీ కె. కృష్ణమూర్తి (హరిశ్చంద్రపురం) :—అధ్యక్షా, ఈ వేళ మనం చర్చిస్తున్న ఆహార సమస్య మన రాష్ట్రానికి, భారత దేశానికి అతి ముఖ్యమైన సమస్య. ఈ నాడు మన ప్రభుత్వం ఆహారసమస్యలో ఎటువంటి విధానాలను అవలంబిస్తున్నదో నిన్న రాజుగారు చేసిన స్టేట్ మెంటే దీనికి కారణం అని నేను చెప్పక తప్పదు. ఈ విధానాలవల్ల హైదరాబాదులో ration supply చేయడంలో

ప్రభుత్వం విఫలం అయి April first నుంచి ration తీసివేస్తాము అని మంత్రిగారు Statement చేయడానికి ముఖ్య కారణం అయిందని చెప్పక తప్పదు. ఈ నాడు భారతదేశంలో పంట లేదు అని ఎవరూ చెప్పలేరు. ముఖ్యంగా అన్నపూర్ణ అయిన ఆంధ్ర రాష్ట్రంలో పంటలేదు. అని చెప్పలేరు. Statistics ను బట్టి ఈ నాడు కావలసినంత పంటఉన్నదని నేను చెపుతున్నాను. దీనిని Civil Supplies Demand అని చెప్పడానికి బదులు Civil Supplies Demand అని అనక తప్పదు. ఎందుకంటే యిది అందరిని దొంగలుగా చేస్తున్నది. ఇటు రైతులను అటు ఉద్యోగస్తులను ప్రభుత్వ సిబ్బందిని దొంగలుగా తయారు చేస్తున్నది. Procurement విధానం ఈ Civil supplies Demand లో ఉన్నది. Procurement అనగానే రైతులు వారికి ఉన్న పంట స్వేచ్ఛగా చెప్పడానికి అవకాశం లేక మాకు పండలేదు అని రైతులు చెపుతున్నారు. Control విధానంవల్ల check post లో ఉద్యోగస్థులు, పైస పరక లోపాయికారిగా యిచ్చినవారికి స్వేచ్ఛగా లారీలు విడిచిపెడుతున్నారు. ఇటువంటి అక్రమమైన విధానాలకు కంట్రోళ్ళే కారణం అని చెప్పక తప్పదు. ఆహార సమస్య పరిష్కారానికి, భారత ప్రభుత్వం, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకొని ఉన్నది. ఈనాడు భారత దేశంలో ఉన్న ప్రజలను పోషించలేక family planning అని పేరుపెట్టి జనసంఖ్యను తగ్గించుకొనే పరిస్థితి, దుర్గతి ఏర్పడ్డది. మనకు పంట ఉన్నప్పటికీకూడ ప్రజలను పోషించుకోలేనటువంటి పరిస్థితిలో ఈ విధానం పెట్టారు అని చెప్పక తప్పదు. ముఖ్యంగా ఈ కంట్రోలు విధానమే అన్ని అవినీతులకు కారణం అని చెప్పక తప్పదు. అన్నీ కల్తీలు. కిరసనాయిల్‌లో కల్తీ ఉంటుంది. బియ్యంలో రాళ్ళు ఉంటాయి. శనగలుగాని మైలోగాని అన్నిటిలో కల్తీయే. వీటన్నిటికి కారణం Civil Supplies శాఖ అని చెప్పక తప్పదు. Control విధానమును రద్దు చేయాలని నేను చెపుతున్నాను. ఆహార మండలాలు అని పేరుపెట్టి కొన్ని మండలాలుగా మన రాష్ట్రంలో విభజించారు. అయితే మండలాలలో ఉన్న సరుకు ఆ మండలాలలో ఉంటున్నదా లేదా అని గమనించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. శ్రీకాకుళం విశాఖపట్టణం పంటలు పోయిన ప్రాంతం అని అందరికీ తెలిసినదే. ఈ రెండు జిల్లాలు ఒక బ్లాక్‌గా చేశారు. ఈ బ్లాక్‌లో యితర ప్రాంతంనుంచి సరుకు వస్తుందా లేదా అని గమనిస్తే, యిక్కడ ఉన్న check posts ను పరిశీలిస్తే తెలుస్తుంది. ముఖ్యమైనటువంటి మూడు విషయాలు ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. Licence విధానం ఉన్నది. ఎవరైతే వారికి అనుకూలమైన వ్యక్తులు ఉన్నారో వారికి లైసెన్సులు అందుతున్నాయి. మా జిల్లాలో కరువు ప్రాంతాలుగా ఉన్న గ్రామాలకు licence లేక బియ్యం సరఫరా చేయకుండ ఉన్నారు. ఇప్పుడు licence కావాలంటే కనీసం మూడు మాసాలు పడుతుంది. కరువు ప్రాంతం అని రాజుగారు మా ప్రాంతం తిరిగినప్పుడు బియ్యం కావాలని విన్నవించుకొన్నాము. కావలసినన్ని బియ్యం వస్తాయని చెప్పి ఉన్నారు. కాని ఈనాడు గ్రామాలలో ఎక్కడ చూచినా బియ్యం సరఫరాలేకుండా ప్రజలు అధోగతిపాలై ఉన్నారని మనవి చేస్తున్నాను. ఈ Civil supplies శాఖ ముఖ్యంగా పట్టణ

| 1. | 2. | 3. | 4. | 5. | 6. | 7, |
|---|---|---|---|---|---|---|
| 5. | N. S. C. Division I, Vinukonda. | 10 | 1 | — | 4 | — |
| 6. | N. S. C. Division II, Vinukonda. | 5 | 2 | — | 2 | 1 |
| 7. | N. S. C. Division, Addanki. | 5 | 2 | 1 | 2 | 1 |
| 8. | N. S. C. Division, Chilakaluripet. | 10 | 1 | 1 | 1 | 2 |
| 9. | N. S. C. Division, Kavalli. | — | — | — | — | 1 |
| *IV* | *N. S. C. Mechanical Circle, Vijayapuri North Unit.* | | | | | |
| 1. | Circle Office | 2 | — | — | 1 | — |
| 2. | W & M. Division Macherla | 7 | — | — | — | — |
| 3. | W & M Division, Lingamguntla | 7 | — | — | — | — |
| 4. | W & M Division, Miryalaguda | 5 | — | — | 1 | — |
| 5. | F. M. Division, Miryalaguda | 8 | — | — | — | — |
| *V.* | *Designs Wing of Chief Engineer's Office.* | 16 | — | — | — | — |
| Grand Total : | | 118 | 17 | 2 | 25 | 15 |

వాసులకే అంకితం అయిందని, పట్టణ వాసులకే యిది సరఫరా చేస్తున్నదని చెప్పక తప్పదు. మనకు కావలసినటువంటి, ముఖ్యమైనటువంటి పంచదార 40 % open market అని చెప్పారు. కాని 40 % కాదు, 60% కాదు. Cent percent black market అని చెప్పక తప్పదు. అట్లాగే సూపర్ బజార్ పెట్టామన్నారు. ఎందుకంటే, ధరలు తగ్గించడానికి, సామాన్యమానవుడికి అందుబాటులో వుండడానికని అన్నారు. అయితే సూపర్ బజారులో పంచదారకూడా యిస్తే బాగుంటుందిగదా. బయటవున్న ధరలకు సూపర్ బజార్ ధరలకు వ్యత్యాసం లేనప్పుడు సూపర్ బజార్ పెట్టడం వలన ఉపయోగం ఏమిటి? ధరలను తగ్గించడానికి పెట్టామని సామాన్యుడికి అందుబాటులో వుండడం కొరకు పెట్టామన్నప్పుడు దానివలన ఏమీ వుపయోగం లేని పరిస్థితి వున్నప్పుడు దీనికి ప్రభుత్వం ఏమిచెబుతుందని నేను అడుగుతున్నాను. ఇంక, ముఖ్యంగా మనరాష్ట్రంలో నూరుకోట్ల రూపాయిలు విలువగలిగిన పంట నష్టమైనదని ముఖ్యమంత్రిగారు, రాజుగారు కూడా ఒప్పుకున్నారు బడ్జెటు స్పీచ్‌లో చెప్పారుకూడా. ఆమధ్య బీహారులో కరువు వచ్చినప్పుడు మనరాష్ట్రం నుండి, కేంద్రంనుండి, యితరదేశాలనుండి సహాయం చేశారు, ఇక్కడ నూరు కోట్ల రూపాయల పంట నష్టం జరిగితే, తద్వారా ఆహారసమస్య యిక్కడనే మరింత క్లిష్టమైతే మనకు ఎవరు ఏమిసహాయం చేశారని నేను అడుగుతున్నాను. ఈ యిబ్బందులను, బాధలను భరించలేక, తిన తిండిలేక ప్రజలు వలసలు పోతున్నారు శ్రీకాకుళంజిల్లా, కోస్టల్ ప్రాంతమంతా వ్యవసాయకూలీలు చేనేత కార్మికులు, యితరత్రా ఆర్థికంగా వెనుకబడిన వారంతా కూడా దీనికి గురిఅవుతున్నారు. సక్రమంగా ఆహారం సప్లయి చేయగలిగితే డిస్ట్రిబ్యూట్ చేయగలిగితే యీ శాఖనువుంచండి, లేకపోతే రద్దుచేయండని మనవి జేస్తున్నాను.

లెవీవిధానమని పెట్టారు. ఇదిచాలా డిఫెక్టివ్‌గావున్నదని నేనుచెప్పక తప్పదు. ఎందుకంటే—అయిదెకరాలున్న వారికి—ఆపరిమితిలో ఎకరానికి ఒకబస్తా అన్నారు. మించితే పదెకరాలవరకూ రెండుబస్తాలుఅన్నారు, మంచిదే. అయితే, చానెల్ బెడ్ ఏరియాలో వున్న పల్లపుభూములకు, మెరకప్రాంతాలలో వర్షాధారంకూడా లేనిభూములకు ఒకే మాదిరిగా వేయడం మంచిదికాదు, అందువలన యీ విషయాన్ని దృష్టిలోకి తీసుకోవాలని మనవిజేస్తున్నాను.

ఇంక, మిల్లర్సుకు లైసెన్సులుయిచ్చామని. యిందులోహల్లర్సు, షెల్లర్సు అందరికీకూడా ప్రొప్రయిటరు మెంటుకు సంబంధించి 60 రోజుల కెపాసిటీగలిగిన సరుకు యివ్వాలని ఉత్తర్వు యిచ్చివున్నారు. ఈఉత్తర్వులప్రకారం ఎంతవరకు వసూలు చేశారని అడుగుతున్నాను. ఇది అసలు ఎట్లా సాధ్యం? సంవత్సరంలో యించు మించుగా మిల్లుపని చేసేది 90 రోజులు వుండదు. అందులో 30 రోజుల కెపాసిటీ మేరకు ఇవ్వాలనడం తప్పుడు విధానమే అవుతుందని మనవిజేస్తున్నాను. అంతేగాదు, యివాళ యీ సివిల్ సప్లయ్స్ శాఖ ప్రజలకు ఏమాత్రంకూడా ఉపయోగంలేని పద్ధతిలో పనిచేస్తున్నదని మనవిచేస్తున్నాను. మైలోగాని,

బియ్యంగాని, పంచదారగాని ఏదికూడా పాప్యులేషన్ బేసిస్‌మీద యీనాడు పంపకం జరగడంలేదు. రికార్డ్సుచూసి, జనాభాను గమనించి, ఎక్కడ ఎంత అవసరమో అదేమీ గమనించకుండా తమకు అనుకూలమైన వారికి లైసెన్సులు యిస్తున్నారు. ఇది అక్రమమైన పద్ధతి. మన రాష్ట్రంలో మన ఉత్పత్తి ఎక్కువగా వున్నది అంటారు; ఆంధ్ర దేశం అన్నపూర్ణ అంటారు-అటువంటప్పుడు యిక్కడ కిలో 90 పైసలు, 105 పైసలు అమ్మవలసిన అవసరమేమిటని అడుగుతున్నాను. ఇక్కడ కంట్రోల్సు ప్రవేశపెట్టవలసిన అవసరమేమిటని అడుగుతున్నాను. జోన్‌గాచేసి, స్వేచ్ఛా వ్యాపారానికి యింక అవకాశం యివ్వండని రాజుగారికి చెప్పకతప్పదు. కంట్రోల్సు ఫెయిల్ అయినవనే ఉద్దేశంతోనే రాజుగారు స్టేట్‌మెంట్ యిచ్చారు. సికిందరాబాదు, హైదరాబాదులలో దాదాపు 15 లక్షల జనాభా వుండగా, 25 లక్షల కార్డులు వున్నాయి అంటే యీ విధానం ఎంత అవకతవకగా వున్నదో మనకు తెలుస్తూనే వున్నది. విశాఖపట్నంలో రెండున్నర లక్షల జనాభాకు అయిదు లక్షల కార్డులున్నాయి.

శ్రీ వి. బి. రాజు :—అక్కడ చుట్టుప్రక్కలనుండి పట్నంలోకి వచ్చేదేమీ లేదు యిది తీసివేస్తే. సన్యాసి సన్యాసి కలిస్తే బూడిద రాలుతుంది అన్నట్లు అవుతుంది. ఇక్కడ జిల్లాలనుండి వచ్చేదేమైనా వుంది. అక్కడ బయటనుండి, చుట్టుప్రక్కలనుండి వచ్చేదేమీలేదు.

శ్రీ కె. క్రిష్ణమూర్తి :—అది నిజమే. కాని, మొత్తంమీద ఒక జోన్‌గా వున్నప్పుడు యితర ప్రదేశాలనుండి సరుకు తరలించడానికి అవకాశం వుంటుంది గదా.

శ్రీ వి. బి. రాజు :— ప్రభుత్వానికి కొంత ఎక్స్‌పోర్టు కమిట్‌మెంట్ వుండడంవలన తూర్పు గోదావరి జిల్లాను యీ జిల్లాతో కలపడానికి వీలులేదు. నాలుగు లక్షల టన్నుల ఎక్స్‌పోర్టు కమిట్‌మెంట్ వున్నది. అందువలన ప్రభుత్వం ఏమి చేయడానికీ వీలులేకపోతున్నది.

శ్రీ కె. కృష్ణమూర్తి :— ఇంక మినుములు, పెసలు మొదలైన పప్పుధాన్యాలకు సంబంధించి గిట్టుబాటు ధరలేదు. అలాగే వేరుశెనగ, మిరపకాయలకు కూడా ప్రభుత్వం యీ విషయంలో బాధ్యత వహించి ఏదయినా చేయవలసి వుంటుంది. రైతుకు గనుక యింములో ఏమీ గిట్టుబాటు ధర లేకపోయినట్లయితే రానురాను ఉత్పత్తి చాలా దెబ్బతినే ప్రమాదమున్నది. ఇంక, ప్రజలు ఏ విధంగా బాధపడుతున్నారో ఒక్క విషయం చెప్పవలసి వుంది. శ్రీకాకుళం జిల్లాలో ప్రజలకు త్రాగడానికి మంచినీళ్లులేవు. పశువులను మేపుకొనడానికి కూడా ఏమీలేదు. హరిశ్చంద్రపురం నియోజకవర్గంలో 150 గ్రామాలున్నాయి. త్రాగడానికి నీళ్లు మాత్రం ఏమీ లేవు. ప్రభుత్వం యీ విషయంలో శ్రద్ధ తీసుకుని లారీలతో నీళ్ళు సరఫరా చేయించే చర్య వెంటనే తీసుకొనవలసినదిగా నేను ప్రత్యేకంగా కోరుతున్నాను. రాజుగారు మొన్న వచ్చారు. హరిశ్చంద్రపురం పేరు బాగుండి; మహేంద్రతనయ, నాగావళి,

వంశధార మొదలైనవి అన్నీ వున్నాయిగాని. ఏమీ లేవు అని వారుకూడా పరిస్థితులను చూడడం జరిగింది. ప్రభుత్వం యీ విషయాలన్నింటినీ దృష్టిలోకి తీసుకుని ఆలోచించవలసిందని, తగు చర్యలు వెంటనే తీసుకోనవలసినదనీ కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—తిరిగి ఇవాళ సాయంత్రం మూడు గంటలకు సమావేశమవుదాము.

[The House then adjourned for lunch till Three of the Clock]

(The House reassembled after lunch at Twenty Minutes Past Three of the Clock)

(Mr. Deputy Speaker in the Chair)

## GOVERNMENT BILL

### THE ANDHRA PRADESH GENERAL SALES TAX (AMENDMENT) BILL, 1968.

Sri S. Vemayya :—Sir, at the outset, I would like to raise a point of order. As far as my knowledge goes, I have not come across such a thing here. We were scheduled to meet here at 3 PM and now we are behind the schedule by 20 or 25 minutes and I was thinking that the Speaker might come and adjourn the House for some time for want of quorum, but the quorum bell has been ringing on and off for more than 16 minutes and I do not know what to do. I am thinking that on the other side also they are not interested.

Mr. Deputy Speaker :—I will meet your point. In the rules, it is said that the bell should be given and there is no specific time limit. As soon as the quorum is formed, the Speaker is given information and he comes and presides over the meeting. So, there is nothing like out of order, because the bell was given and the quorum was not there and the information was being given to him now and then.

Sri S. Vemayya :—The quorum bell was rung more than once How long, I don't understand.

Mr. Deputy Speaker :—At intervals. I think there is such a provision.

Sri S. Vemayya :—I did not come across that.

శ్రీ ఎ. వాసుదేవరావు (హుజూర్ నగర్) :—గౌరవ సభ్యులు లోపలకు వచ్చికూడ నిలబడి చూస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— దానికి ఏమీ లేదు. బెల్ యిచ్చిన తరువాత కోరం వుందో లేదో చూచుకొని కోరం వుందని చెబితే వచ్చి ప్రిసైడ్ చేయడం అవుతుంది.

Sri K. Prabhakar Rao :—I submit, Sir, according to the rules there is no restriction of time before which the meeting should commence.

Mr. Deputy Speaker :—There is no restriction of time. As soon as quorum is formed, the Speaker comes and presides.

శ్రీ ఎ. వాసుదేవరావు :—గంట మొదలు పెట్టారు. గౌరవ సభ్యులు సభలోకి వచ్చారు, కూర్చున్నారు. లేచి ఒక్కొక్కరిని పిలుచుకుంటూ పోతున్నారు. ఒక్క వేమయ్యగారిని కూర్చోబెట్టారు, ఇప్పుడు వారినికూడ రమ్మని పిలుస్తున్నారు.

శ్రీ ఎస్. వేమయ్య :—అది వారి ఇన్‌సిన్యుయేషను. అవతలివారు నన్ను పిలిస్తే నేను పోవడం-రావడం That is left to me. That is more or less an allegation.

Mr. Deputy Speaker :—He must have seen somebody calling somebody and must have meant anything.

శ్రీ ఎ. వాసుదేవరావు :—అది వారి స్వేచ్ఛమీద ఆధారపడి వుంటుంది. వారు పిలుస్తున్నారు, మేము చూస్తున్నాము, అంతే.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ :—ఇప్పుడు కోరం లేదు.

Sri K. Prabhakar Rao :—The House may be adjourned for 15 minutes.

Sri S. Vemayya :—I don't think there is any quorum. I don't like to say any thing further. Already half an hour has passed.

Mr. Deputy Speaker :—29 members are there. Quorum is there.

Sri S. Vemayya :—There is no interest on the part of the Government. I would also not like to sit here.

Mr. Deputy Speaker : —Quorum is there.

An hon. Member :—Quorum is there.

Mr. Deputy Speaker :—We have quorum. I would ask the Chief Minister to give his observations on the first reading, if he has got to say any thing, or we shall go clause by clause.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఫస్ట్ రీడింగుకు రిప్లయి చెప్పడం అయి పోయింది.

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1968 be read a first time."

The motion was adopted.

Sri K. Brahmananda Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1968, be read a second time."

శ్రీ బి. రత్నసభాపతి :—మూడు గంటలకు శాసనసభ సమావేశం కావాలని అన్నారు, అప్పుడు బెల్ కొట్టారు. ఎవరూ రాలేదు.

(Mr. Speaker in the Chair)

ఇపుడు శాసనసభ meet అవుతున్నదా ? రెండు సార్లు బెల్ కొట్టినా కోరం లేదు. మనం adjourn కావడానికి meet అవుతున్నామా ?

Mr. Speaker :—At that time, there was no quorum. When there was no quorum in the House, naturally the House had to be adjourned to some other date and I think when the Deputy Speaker was in the Chair Mr. Vemayya seems to have raised a point of order and that too at a time when there was no quorum. So, when there was no quorum, there is no question of raising a Point of Order or the Deputy Speaker giving a ruling. That is the most important thing. Leave aside that, we are not concerned with that aspect. Now, the question is there quorum. Now, when there is quorum, naturally the House has got a right either to proceed with the business or to adjourn to some other date. For that, I will have to take the sense of the House. But whatever that may be when we wanted to take up the business of the House there was no quorum and later on some 28 or 29 members turned up and the Deputy Speaker took up the business. I would leave the matter to the House. Instead of taking up the business today, we can as well take it up on some other day which is convenient to both the members of the Congress Party as well as other Parties. Perhaps, the Treasury Benches could have gone ahead with the business with 29 members and at that time, perhaps, only 29 members of the Congress Party were sitting and others were not there. Of course, at that time, they could have certainly got the Bill passed in about 20 minutes and then legally it would have been valid also. Nobody could have questioned the validity of the Bill passed. But then I don't think it is proper when the strength of the House is 289 to get the Bill passed with only 29 or 30 members being present in the House. It would not be proper. That is all what I feel. I leave it to the House:

Sri C. V. K. Rao :—When we came at 3 p. m. there was no quorum and thinking that there was no quorum, we got out.

Mr. Speaker :—I was in my Chambers. The bell was ringing. I asked the Assistant Secretary to inform me as soon as there is quorum. He told me that there is no quorum and that as soon as quorum is formed he will inform me.

Sri C. V. K. Rao :—After half an hour of the scheduled time of meeting, they wanted to continue the business and then we came in. That is what actually happened. Therefore, let it be adjourned in all fairness. Let it start afresh. Another date may be fixed.

Mr. Speaker :—It is dangerous to give powers to the Speaker to adjourn the House. Because the Speaker has got ample powers to adjourn the House, they are adjourning the House at several places. The House should have the power. I do not want to adjourn the House. If you give me that power now, I might use it on some other occasion indiscriminately.

Sri C. V. K. Rao :—It so happened in Punjab.

Mr. Speaker :—I am not referring to Punjab. I am referring in general.

Sri C. V. K. Rao :—We feel the House should be adjourned to some other date.

Mr. Speaker :—No further discussion on this matter.

శ్రీ ఎ. మాధవరావు :—ముఖ్యమంత్రిగారు కోరం లేదు కాబట్టి 22 వ తారీఖునకు వాయిదా వేయడానికి ఒప్పుకున్నారు ఇప్పుడు కోరం వచ్చింది కాబట్టి చెప్పిన మాటకు వెనుకకు పోవడం వారి ఉద్దేశమేమో !

Mr. Speaker :— All the trouble arose because Mr. Vemayya raised a point of order. If he had not raised the point of order, the House would have been adjourned for want of quorum But what happened was by the time his point of order was discussed members turned up and there was quorum.

శ్రీ కె. గోవిందరావు :—ఇప్పటికి అమెండుమెంట్సు వస్తున్నాయి. ఎప్పటికి finality అవుతుందో తెలియదు.

Mr. Speaker :—I don't want either party to take advantage of small things. After all, the bell was ringing on and off. It is left to the convenience of members. There is enough quorum.

శ్రీ కె గోవిందరావు :—ప్రొసీజర్ సమస్య వస్తుంది. ఒక Point of Order raise చేసినపుడు అది legal అవునా, కాదా అనేది వేరే విషయం. Point of Order raise చేసినంతమాత్రంచేత కోరం లేని House లో కోరం ఉందని బిల్లు తీసుకోడం సరియైనది అవుతుందా ?

Mr. Speaker :—I will find out from the Leader of the House.

Sri K. Govind Rao :—What happened was somewhat different.

Mr. Speaker :—There was no quorum. So, the Deputy Speaker wanted to adjourn the House and then by the time the matter was being discussed sufficient number of members turned up and there was enough quorum. Then, the Deputy Speaker decided to go ahead with the business and asked the Chief Minister. That is what happened.

శ్రీ ఎ. మాధవరావు :—3.15 గంటల వరకు లేని కోరం అప్పుడే ఎట్లా వచ్చింది ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కోరం సంగతి అట్లా ఉండగా తమరు చెప్పినది సబబుగా వుంది. ఇప్పుడు అందరి ఆలోచన భద్రాచలం రాములవారి మీద వున్నది. జనం అక్కడికే వెళ్లారు, ప్రభుత్వంకూడా యింకా కొన్ని అభిప్రాయాలు form చేసుకుంటున్నట్లు వున్నది. ఇంకా అమెండుమెంటుకు అమెండుమెంట్లు వస్తున్నాయి. 5, 6 రోజులు time యిచ్చి threadbare గా discuss చేయవచ్చును, ఈవేళ కాకపోతే రేపైనా జరిగేదే; అనుమానం లేదు.

మిస్టర్ స్పీకర్ :—నేనుకూడా అదే suggestion చేస్తున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి :—మూడుగంటలకు కోరం లేకపోయిన తరువాత adjourn అవుతుంది అని అనుకున్నాము. చాలామంది వెళ్ళిపోయారుకూడా. లచ్చన్నగారికికూడా తెలియచేసాము. If the House is adjourned to 22nd it will enable all of us to participate fully.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—Time suit కాదు, కొంచెం కష్టం. No hon'ble Member should obstruct the business of the House. మొదటనే 10 మంది ఉంటే adjourn చేసేవారం, వచ్చినవారు బైటకు పోయారు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు భద్రాద్రి రఘురామునివద్దకు పోవాలనే మూడు గంటలకు పెట్టుకున్నాము. నాలుగు గంటలకు పెడితే ఇబ్బంది వచ్చేదే కాదు. ఒక jaggery కి సంబంధించి కొన్ని అభిప్రాయాలు అనుకున్నాం కాబట్టి అంత వరకు శాసనం కట్టుదిట్టం చేయడానికి చేస్తున్నాము తప్ప మరేమీ కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, అమెండు చేశాము అన్నారు. మనం అనుకున్న ఉద్దేశ్యము యెంతవరకు నెరవేరింది సవరణ యొక్క యింప్లికేషన్సు అర్థం చేసుకోవాలి కదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—చేసుకోవచ్చు. సెకెండు రీడింగు కూడా మూవు చేశాను. 21 వ తారీఖున కౌన్సిలుంది. అందుకని యిబ్బంది లేకపోతే దయచేసి యిప్పుడే....

శ్రీ ఎ. మాధవరావు :—ఇందాక అవన్నీ చూసి 22 వ తారీఖునని చెప్పారు. ఏ యిబ్బంది లేదని ఒప్పుకున్నారు. తరువాత యిప్పుడు కోరము వచ్చిందని అన్‌డ్యూ ఎడ్వాంటేజి తీసుకుంటున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—నేను అన్‌డ్యూ ఎడ్వాంటేజి తీసుకోను. పాయింటు యేమిటంటే దాదాపు 70 మంది ఉన్నారు. ఇంకొక పది నిముషాలు ఉంటే వంద అవుతారు.

శ్రీ ఎ. మాధవరావు :—ఇప్పుడు నేను రత్నసభాపతిగారు చెప్పేది యేమిటంటే యీ బిల్లులో కొన్ని క్లాజులు ఉన్నాయి. సమగ్రంగా మేము అర్థం చేసుకోవాలంటే టైము కావాలి. 18 వ తారీఖున తీసుకొనడానికి ఆక్షేపణ లేదు. 18 నుంచి 22 అయితే యిబ్బందిలేకుండా ఉంటుంది. అందుకేత కోరం వచ్చిందని కాకుండా 22 వ తారీఖున తీసుకొనడానికి అంగీకరించాలి.

శ్రీ ఎస్. వేమయ్య :—అధ్యక్షా. విత్ ద్యూ రెస్పెక్ట్ ఒక విషయం చెప్పదలచాను. కోరం లేదు, హౌసు ప్రొసీడు కాకూడదనేది ప్రధానంగా నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ చెప్పలేదు. ఆ విధముగా స్ఫురించింది గోపాలకృష్ణయ్యగారు చెప్పడంలో. దానిని క్లియరుచేశాను. దానిగురించి డిస్ప్యూటు లేదు. కోరం బెల్లు కొట్టినారు. కొంతసేపు ఆగిపోయింది. తరువాత 16 నిముషాలు కొట్టింది. కొట్టిన తరువాత నా యింప్రెషను యేమిటంటే స్పీకరు వచ్చేసి అడ్జర్ను చేసి పోతారనే ఉద్దేశ్యముతో కూర్చుని ఉన్నాను. కొంత యింటర్వల్ వచ్చింది. ముఖ్యమంత్రిగారు లేచారు. కాబట్టి అడ్జర్ను చేస్తున్నారనుకున్నాం. తరువాత యేమయినదంటే యింటర్వల్ వదిలిపెట్టారు. స్పీకరుగారు వచ్చేసి అడ్జర్న్ చేసి పోతారనే ఉద్దేశ్యముతో కూర్చున్నాను. బెల్లు ఆగిపోయిన తరువాత కొంత యింటర్వెల్ తరువాత బెల్లు మొదలుపెట్టింది. నేను లేని రోజులలో అయితే అసెంబ్లీలో జరిగిందేమో. 1952 వ సంవత్సరంనుంచి సభ్యుడుగా ఉన్నాను. ఇటువంటి పరిస్థితి నేను చూడలేదు. ఈ విధముగా జరగడం యిది బాగుండదేమో. ఈ విధముగా ఒకసారి మ్రోగడం మళ్లా వచ్చి అడ్జర్ను చేసి ఉండవలసినదియేమో కన్సిడరు చేయాలని ఆ విధముగా చెప్పాను. కోరంలేదని పాయింటాఫ్ ఆర్డరు ఆ విధముగా తీసుకురాలేదు. ఇది ఒక ప్రిసిడెంటు అవుతుంది. ఒక పది నిముషాలు ఉంటే వచ్చేస్తారంటే యెప్పుడైతే కోరంకాకపోయిందో ముప్పావుగంట అయినా యిట్లా కూర్చుని బిజినెసు చేసుకోవడం అవుతుందనే ఉద్దేశ్యముతో రెయిజు చేశాను. ఇప్పుడు తమరుకూడా అడ్జర్ను చేయడం It is left to you, Sir. ఆ యింప్రెషన్ పోవడానికి....

Mr. Speaker :—So far as that is concerned, the discretion is given to the Speaker. Under Article 189 of the Constitution, "if, at any time during a meeting of the Legislative Assembly or the Legislative Council of a State there is no quorum, it shall be the duty of the Speaker or Chairman or person acting as such, either to adjourn the House or to suspend the meeting until there is a quorum". So, if the Speaker wants he can straightaway adjourn the House to some other date or if he wants to wait for some time, he can suspend the meeting and wait for some time.

శ్రీ ఎస్. వేమయ్య :—సర్, టైము అంటే యెట్లా? రెండు గంటలయినా, గంటయినా?

Mr. Speaker :—You must leave it to the discretion of the Speaker. He might wait for about 20 minutes or half an hour as the case may be. Nowhere it is stated that he must wait for ten minutes or 5 minutes and then adjourn the House or something like that. It is left to the discretion of the Speaker: straightaway. if there is no quorum, he can adjourn the House; If he has no mind to adojurn the House, he can wait for some time, i.e, suspend the meeting for some time, and when there is quorum again, he can go ahead with the business of the House.

Sri C. V.K. Rao :—There was no Presiding Officer at that time. When the Presiding officer came there was no quorum. That was also a fact. We were seeing ourselves whether there was quorum or not. We were somewhere here about and without quorum we were afraid that the business was going on. It was already half an hour past. Our mind also is very much agitated. In a calm atmosphere, on another day, we can sit and take up this legislation. That is my request.

Mr. Speaker :—Don't stand on technicalities and formalities. If, at that rate, I come exactly at 8-30 in the morning and I find there is no quorum, I can straightaway adjourn the House and go away, because when I come here at 8-30 in the morning there will be no quorum, Naturally we ring the bell for 3 or 4 minutes ; by that time sufficient number of members come into the House : there is enough quorum and we carry on. That is what is happening every day. You cannot say, at 3 0' Clock, there was nobody sitting in the Chair and so there was no quorum ; Naturally nobody could come and so adjourn the House. Don't stand on technicalities or formalities. We were waiting for sufficient number of people to turn up, so that either myself or the Deputy Speaker can come and go ahead w'th the Business of the House. Now you cannot say that th're is no quorum and all that. For one thing, because your object is not achieved, you might be very much agitated naturally.

Sri C. V. K. Rao :—We want this Bill.

Sri K. Govinda Rao (Anakapalli) :—It is not about technicalities.

Mr. Speaker :- On your behalf, I am asking the Chief Minister. It is better to see we take it up on some other date which is convenient for all the members of both the parties; I am telling because to be frank we had almost come to a decision that we meet again on 22nd and there is no reason why we should go back on that decision. I am asking the Chief Minister. It is left to his discretion. If he insists we will go ahead with the Business. We need not stand on formalities. I leave it to the Chief Minister.

Sri K. Brahmananda Reddy :—No, Sir.

Sri C. V. K. Rao :—Please be a gentleman.

Sri K. Brahmananda Reddy :—My submission is this : Every time a plea was made, you remember, Sir, and I was considerate. First it came on 12th ; again some objection was raised though the objection had not much point. Anyway, we said 14th. Now, the point is : it is true, if there is no quorum. when it should be adjourned was the question. I said if there is no quorum naturally I cannot do anything. Neither can the Speaker do anything.

Mr. Speaker :—As a matter of fact. when the Deputy Speaker entered the House there was no quorum.

Sri K. Brahmananda Reddy :—By the time he came there was quorum.

Mr. Speaker :—I was not present in the House.

Sri K. Brahmananda Reddy :—By the time he came there was quorum.

Sri K. Govinda Rao :—No, Sir.

Sri K. Brahmananda Reddy :—There was quorum. On account of Sri S. Vemayya insisting to make out a point, some more also joined.

శ్రీ ఎస్. వేమయ్య :—అప్పటికి లేరు. తరువాత వచ్చారు.

Sri K. Brahmananda Reddy :—When the Deputy Speaker came, naturally he wanted them to count. Before he could announce there was no quorum, he must count and find out whether there is quorum or not. When it was being counted, there was quorum. As soon as the Deputy Speaker came, naturally he has to ask to count the members to find out whether there is quorum. He was counting. There was quorum. Therefore, my submission is–it is not that–I am not disposed–you know it, Sir, or inclined to unnecessarily create any displeasure either to the Speaker or to the House. The point is : this is adjourned twice. There is the Legislative Council also. Otherwise, I would not have minded.

Mr. Speaker :—They were saying they were very much in a disturbed state of mind.

Sri K. Brahmananda Reddy :—When can they have peace of mind ?

శ్రీ ఎ. మాధవరావు:—22 వ తేదీ అయితే peace of mind వుంటుంది అధ్యక్షా.

Sri K. Brahmananda Reddy:—You also consider. Hon. Members should not be put to the trouble of attending the House every evening. Already, they came twice : on 12th once and again on 14th. Then there is the Assembly office, your good-self-whose convenience also we have taken into account. Therefore, Sir. ....

Mr. Speaker:—If they come to the Assembly, they come only to do some business, not to have rest. So they must be prepared to come on any day on which the Assembly sits.

Sri K. Brahmananda Reddy:—We should not trouble hon. Members.

శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి:-అధ్యక్షా, డిప్యూటీ స్పీకరుగారు వచ్చేసరికి House లో కోరమ్ వుంది. ఆ మెంబర్సు కోరమ్ రాకూడదని బయటకు వెళ్ళిపోవడము ప్రారంభించారు. అయినప్పటికి కోరమ్ వున్నది. ఏమైనప్పటికి ఇటు మెజారిటీ వున్నది కదా. అనవసరముగా ఆలస్యమవుతున్నది. ఎప్పుడో అయిపోయేది. ఆలస్యమవుతున్నది.

మిస్టర్ స్పీకర్ :—సభ్యులందరు time కి వచ్చివుంటే ఈ trouble arise అయివుండేదికాదు. If all of you had come in time, this trouble would not have come at all.

| 8. | 9. | 10. | 11. | 12. | 13. | 14. | 15. | 16. |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | — | — | 1 | — | — | — | — | |
| 8 | — | — | 2 | — | — | — | — | |
| 8 | — | — | 3 | — | — | — | — | |
| 9 | 1 | — | 2 | — | — | 6 | — | |
| — | — | — | — | — | — | — | — | |
| 4 | — | — | — | — | — | — | — | |
| 6 | — | — | — | — | 8 | 17 | | |
| 8 | — | — | — | 2 | 29 | 6 | — | |
| 2 | 1 | — | — | — | — | — | — | |
| 1 | 1 | — | — | — | — | — | — | |
| — | — | — | — | — | — | — | — | |
| 94 | 12 | 1 | 20 | 2 | 43 | 237 | — | |

శ్రీ కె. గోవిందరావు :— Technicalities గురించి కాదు మేము నిజానికి సరిగా discuss చేసే mood లో లేము. Disturbed state of mind గురించి కాదు రోజురోజుకు అమెండుమెంట్సు వస్తున్నవి. ఇవాళ 11 గంటలకు ఒక అమెండు మెంటు ఇస్తాం అన్నారు ఇప్పుడు ఇక్కడకు వచ్చిన తరువాత ఒక అమెండు మెంటు వచ్చింది. Wanton గా postponement కి అడుగుతున్నామనే అభిప్రాయము ఎవ్వరికి వుండకూడదు. Salient points పైన objection raise చేస్తున్నాము. ఇక్కడకాకపోతే కోర్టులో తేలుతుందనుకోండి మేము సరిగా అర్థము చేసుకొని సూచన లివ్వడానికి time ఇవ్వడము న్యాయము. తమరు తీసుకొన్న వైఖరి బాగున్నది. Adjourn చేస్తే study చేసుకోడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను

శ్రీ సి. వి. కె. రావు:—ఈరోజున తప్ప మరొక రోజున discuss చేయడానికి సిద్ధముగా వున్నాము అధ్యక్షా.

Mr. Speaker:—On one condition on the next occasion that you should not raise this objection that your minds were disturbed and all that.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మీ యిష్టముండి.

Mr. Speaker:—We will take up this on 22nd evening at 4 p. m. The House then adjourned till Half-Past-Eight of the clock on Saturday the 16th March 1968.